www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



12
శ్రీకాకుళం
సోమవారం 28 ఆగస్టు 2017



బీమా మరింత ధీమా

పేద కుటుంబాల్లో అనుకోని ఆపద వస్తే వారికి ఆసరాగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా పథకంలో మరికొంత మందికి అవకాశం దక్క నుంది. ఇప్పటికే పథకంలో చేరినవారికి ఆపద వస్తే ప్రభుత్వం బీమా చెల్లి స్తోంది. అర్హత కలిగినా నమోదుకు నోచుకోనివారికి మరో అవకాశం ఇవ్వనుంది. ఈ మేరకు డీఆర్డీఏ యంత్రాంగం సర్వే చేస్తోంది. కొత్తగా నమోదైన అర్హులకు గాంధీ జయంతి నుంచి లబ్ధి చేకూర్చేలా సన్నాహాలు చేస్తోంది. జిల్లాలో ప్రస్తుతం 12.45 లక్షల మంది చంద్రన్న బీమాలో ఉండగా, ప్రభుత్వ నిర్ణయంతో మరో 45వేల మందికి లబ్ధి చేకూరనుంది.

- చంద్రన్న బీమాలో చేర్పులకు శ్రీకారం
- కొత్తవారి నమోదుకు ప్రభుత్వ అవకాశం
- సర్వేకు సిద్ధమవుతున్న డీఆర్‌డీఏ యంత్రాంగం
- గాంధీ జయంతి నుంచి లబ్ధికి సన్నాహాలు

(శ్రీకాకుళం సిటీ)

ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్నవారు, చేతికి అందివచ్చిన వారికి ఏ రూపంలోనైనా ఆపద కలిగితే ఆ కుటుంబం పరిస్థితి దయనీయం. దీనిని దృష్టిలో పెట్టుకునే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. 'చంద్రన్న బీమా' పథకాన్ని ప్రవేశపెట్టారు. బీమా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని నిర్దిష్టమైన సాయం అందేలా ఏర్పాటు చేశారు. గతేడాది అక్టోబర్ నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది. ఈ పథకం గురించి విస్తృత ప్రచారం చేయడంతో పాటు, అధికారులు ఇంటింటికి తిరిగి అర్హులను నమోదు చేశారు. వాస్తవంగా ఒక్కో వ్యక్తికి రూ.148ప్రీమియం కట్టాల్సి ఉండగా, కేవలం రూ.15 నామమాత్రపు రుసుం పేదల నుంచి తీసుకుని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించింది. అప్పటి నుంచి మరణించిన వారి కుటుంబాలకు, ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు తగిన సాయం అందుతోంది. దీని తర్వాత మరి కొంతమందికి అర్హతలున్నా నమోదుకు నోచుకోలేదు. సంబంధిత శాఖ నమోదు నిలిపివేయడమే దీనికి కారణం. ఈ నేపథ్యంలో ప్రతి అర్హుడికి అవకాశం కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మరోసారి 'చంద్రన్న బీమా'లో చేర్పులు చేయాలని నిర్ణయించింది. ఇలాంటి వారిని గుర్తించి ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచిస్తూ వెలుగు(జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ)కు బాధ్యతలు అప్పగించింది. ప్రక్రియను - మిగతా 8లో



అంతా.. అడ్డగోలు!

- వైద్య ఆరోగ్య శాఖకు డిప్యూటేషన్ల రోగం
- సిఫారసుతో కోరుకున్న చోట విధులు
- ప్రిన్సిపల్ కార్యదర్శి ఆదేశాలూ బేఖాతర్

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

వారికి ఉన్నతాధికారుల ఆదేశాలతో సంబంధం లేదు. నిబంధనలు అడ్డురావు. ప్రజాప్రతినిధుల నుంచి సిఫారసు లేఖ, - మిగతా 8లో





పోలీసు (ఫైల్)

మత్స్యకారుడి అదృశ్యం

బుడగట్లపాలెంలో విషాదం

అంత్యక్రియలకు వెళ్లి... అనంతలోకాలకు..



దానయ్య మృతదేహం

భర్తను బెదిరిద్దామని..

- పురుగుల మందు తాగి వివాహిత మృతి 2లో



అన్నదాతను వరించని వయోడెక్కు

పేరుకే వంశ'ధార'!

- కాలువ పక్కభూములకు అందని సాగునీరు
- బీడుగా మారుతున్న ఎత్తిపోతల ఆయుకట్టు
- ఉపయోగపడని వయోడెక్కు

- మధ్యపేజీల్లో..

మినీలోకం



తప్పని.. తిప్పలు

- ఖజానాలో అవకతవకలు
- ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదుకాని 'కరువు' రైతుల జాబితా
- రెండు మండలాలకు అందని పరిహారం
- ఆందోళనలో అన్నదాతలు

(కలెక్టరేట్)

కేవలం ప్రభుత్వ శాఖలకు మాత్రమే సేవలందిస్తామన్నట్టుంది సబ్‌ట్రెజరీ అధికారుల తీరు. ఆర్థికపరమైన లావాదేవీలన్నీ సబ్ ట్రెజరీ ద్వారా జరుగుతుంటాయి. చేయి తడపనిదే పని జరగదన్న అపవాదును ఆ శాఖ మూటకట్టుకుంది. తాజాగా 'కరువు' సాయం అందించడంలో తీవ్ర జాప్యం చేస్తుండడం... కొంతమంది సిబ్బంది రైతుల నుంచి మామ్మూళ్లు కావాలని డిమాండ్ చేస్తుండడం దుమారం - మిగతా 8లో



గుజరాత్‌లో...
బుడగట్లపాలెం మత్స్యకారుడి అదృశ్యం

బుడగట్లపాలెం(ఎచ్చెర్ల): జీవనోపాధి కోసం సుదూర ప్రాంతానికి చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడిని దురదృష్టం వెంటాడింది. ఈ ప్రాంతానికి చెందిన మత్స్యకారులు గుజరాత్ రాష్ట్రం వీరావల్ చేపల వేటకు వెళ్తుంటారు. ఇదే క్రమంలో పది రోజుల క్రితం చేపల వేటకు వెళ్లిన ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు కుందు పోలీసు (27) అరేబియా సముద్రంలో అదృశ్యమయ్యాడు. శుక్రవారం సాయంత్రం వీరావల్‌లో చేపల వేటకు వెళ్లిన పోలీసు కన్పించకుండా పోయాడని శనివారం రాత్రి స్వగ్రామమైన బుడగట్లపాలెంకు సమాచారం అందింది. దీంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.


రోధిస్తున్న కుటుంబసభ్యులు

శుక్రవారం మధ్యాహ్నం మాట్లాడారు..

కుందు పోలీసు మూడేళ్లుగా గుజరాత్ వెళ్లివస్తున్నాడు. ఆరేడు మాసాలు అక్కడే ఉండి చేపల వేట సాగించి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఈ క్రమంలో పదిరోజుల కిందట పది రోజుల క్రితం అందరితో పాటు చేపల వేటకు గుజరాత్ వెళ్లాడు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నేను బాగానే ఉన్నాను, అందరూ బాగున్నారా, నా భోజనం అయిపోయిందా.. అంటూ పోలీసు తన భార్య భారతితో చివరి సారిగా ఫోన్‌లో మాట్లాడాడు. ఆ తర్వాత ఫోన్ లేదు. పోలీసుకు రెండేళ్ల బాబు, ఆరు నెలల పాప ఉంది.


కుందు పోలీసు (ఫైల్)

బుడగట్లపాలెంలో విషాదం..

అందరితోనూ కలుపుగోలుగా ఉండే పోలీసు అదృశమైనట్టు తెలియగానే స్వగ్రామమైన బుడగట్టపాలెంలో ప్రజలు విషాదం మునిగింది. భర్త జాడ తెలియక భార్య భారతి గుండెలవిశేలా రోధిస్తోంది. వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాడుకున్న ఒక్కగానొక్క కొడుకు అదృశ్యమవడంతో తల్లిదండ్రులు గురమ్మ, మైసోడు కన్నీరుమున్నీరవుతున్నారు.

'ఎర్రన్న' విగ్రహం ధ్వంసానికి యత్నం

● అదుపులో మతిస్థిమితంలేని వ్యక్తి

టెక్కలి: జగతిమెట్ట సమీపంలోని దివంగత నేత కింజరాపు ఎర్ర న్నాయుడు విగ్రహాన్ని మతిస్థిమితం లేని వ్యక్తి ధ్వంసం చేసేందుకు చేసిన ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. అప్పటికే ఆ వ్యక్తి ఓ రాయితో విగ్రహాన్ని కొడుతుండటంతో స్థానికులు కొందరు గుర్తించి ఆయను పట్టుకున్నారు. విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు మామిడి రాము, కోరాడ రాంప్రసాద్‌తో పాటు పలువురు దృష్టికి తీసుకువెళ్లారు.


విగ్రహంపై కూర్చున్న మతిస్థిమితం లేని వ్యక్తి రమేష్ (ఇన్‌సెట్‌లో రమేష్)

వారంతా వచ్చి మతిస్థిమితం లేని వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ వ్యక్తి సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం పంచాయతీ సీరపువానిపేటకు చెందిన బుడ్డెపు రమేష్‌గా పోలీసులు గుర్తించి విచారిస్తున్నట్లు ఎస్‌ఐ జి.రాజేష్ తెలిపారు. అతిగా మద్యం తాగే అలవాటున్న రమేష్.. ఒక్కొక్కప్పుడు ఈ తరహాలో వ్యవహరిస్తుంటాడని తెలిపారు.

విగ్రహానికి పాలాభిషేకం చేసిన నేతలు

ఎర్రన్నాయుడు విగ్రహానికి నష్టం కలిగించడంతో టీడీపీ నేతలు ఆదివారం సాయంత్రం విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఆయన సేవలను కొనియాడు. ఈ కార్యక్రమంలో బగాది శేషగిరి, చాపర గణపతిరావు, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, బర్ల తవిటయ్య, కాళీ బెహరా, పేర మురళి, దల్లి ప్రసాద్‌రెడ్డి, గండేటి భీమారావు, జీరు వెంకటరెడ్డి ఉన్నారు.

అనారోగ్యంతో యువకుడి మృతి

● తనయుడికి తలకొరివి పెట్టిన తల్లి


కుమారుడి మృతదేహానికి తలకొరివి పెడుతున్న తల్లి

మెళియాపుట్టి : పేగుబంధాన్ని తెంచుకొని పుట్టిన పుత్రుడు పున్నామి నరకం నుంచి తప్పిస్తాడని అనుకున్న తల్లికి నిరాశే మిగిలింది. తనను వృద్ధాప్యంలో ఆదుకుంటాడని భావించిన ఆ మాతృమూర్తికి గర్భశోకాన్ని మిగిల్చాడు. మూడుపదుల వయస్సు నిండకుండానే అనంతలోకాలకు వెళ్లిన కొడుకుకు.. అన్నీతానై తలకొరివి పెట్టిన సంఘటన మెళియాపుట్టి రాజావీధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మెళియాపుట్టికి చెందిన మాడుగుళ్ల విశ్వనాథం ఆనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సింహాద్రి, సావిత్రల ఒక్కగాన ఒక్కకొడుకు విశ్వనాథం. సింహాద్రి 20ఏళ్ల కిందటే భార్య, కొడుకును వదిలి ఎక్కడికో వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అన్నీతానై కొడుకును పెంచుతూ వచ్చింది. గత పదేళ్లుగా విశ్వనాథం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కొడుకును కాపాడుకునేందుకు అందిన కాడికి అప్పులు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకుండాపోయిదని మృతదేహం వద్ద తల్లి సావిత్రి గుండెలు పగిలేలా రోధించింది. అది చూసిన గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు.

పార్వతి మృతి కేసును పారదర్శకంగా దర్యాప్తు చేపట్టండి

● గిరిజన సంఘాల డిమాండ్


పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

పాతపట్నం: మండల పెద్దలోగిడి గ్రామానికి చెందిన అగదాల పార్వతి అనే గిరిజన విద్యార్థిని అనుమానస్పద మృతి కేసులో పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించాలని ఆదివాసీ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వాబయోగి డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పార్వతి మృతి కేసులో అనుమానిస్తున్న నలుగుర్ని అదుపులోకి తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. ప్రధాననిందితుడైన గంగువాడకు చెందిన శేఖర్ అలియాస్ బుజ్జితో పాటు అతనికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం నిందితులను పట్టుకొనేందుకు సత్వరచర్యలు చేపట్టాలని కోరుతూ ఎస్‌ఐ ఎం.హరికృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి తల్లిదండ్రులు చిన్నమ్మి, తాతయ్యలతో పాటు గిరిజనసంఘ నాయకులు పార్వతీశం వాసు, పి.అప్పలస్వామిలతో పాటు సుమారు 150మంది గిరిజనులు పాల్గొన్నారు.

భర్తను బెదిరిద్దామని....

● పురుగుల మందు తాగి వివాహిత మృతి

నడిమివలస(జి.సిగడాం): మండలం నడిమివలస గ్రామానికి చెందిన మీసాల కల్యాణి (28) పురుగు మందు తాగి ఆదివారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. రేగిడి ఆమదాలవలస మండలం సోమరాజుపేట గ్రామానికి చెందిన కల్యాణికి, తన మేనమేమ గోవిందతో ఏడేళ్ల కిందట వివాహం జరిగింది. గోవిందరావు నిత్యం మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో విసుగు చెందిన కల్యాణి భర్తను బెదిరించాలనే ఉద్దేశ్యంతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పురుగు మందు వికటించడంతో అపస్మారక స్థితికి చేరిన కల్యాణిని రాజాం జీఎంఆర్‌కేర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. వీరికి ఆరేళ్ల డిల్లేశ్వరీ, 4 ఏళ్ల చైతన్యలు ఉన్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కల్యాణి మృతదేహం

డెంగ్యూ వ్యాధితో ఒకరి మృతి

కంచిలి/సోంపేట: మండలం తలతంపర గ్రామానికి చెందిన హిందీ పండిట్ మర్రిపాటి జగ్గారావు (47) డెంగ్యూ వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. ఈయన సోంపేట మోడల్‌స్కూల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులతో పాటు స్థానిక ఉపాధ్యాయులు జగ్గారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతిడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

పైడిభీమవరం (రణస్థలం) : మండలం పైడిభీమవరంలోని అరబిందో పరిశ్రమ వద్ద జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నారువా గ్రామానికి చెందిన దుంప హరిరెడ్డి (21) మృతి చెందాడు. ఆ పరిశ్రమ సమీపంలోని ఏటీఎం నుంచి హరిరెడ్డి డబ్బులు డ్రా చేసుకొని ద్విచక్రవాహనంపై రోడ్డు ఎక్కుతుండగా బస్సు ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతిడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జేఆర్‌పురం ఎస్‌ఐ వి. సత్యంనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


హరిరెడ్డి మృతదేహం

అంత్యక్రియలకు వెళ్లి... అనంతలోకాలకు..

చెరువులో జారిపడి దానయ్య మృతి

ఇచ్ఛాపురం : మండలం బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన బోరుభద్ర దానయ్య(49) ప్రమాదవశాత్తు చెరువులో పడి ఆదివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన దానయ్య గ్రామంలోని మహిళ మృతి చెందటంతో అంత్యక్రియలకు వెళ్లి అనంతరం చెరువులో స్నానం చేస్తుండగా ప్రమాదశాత్తు కాలు జారి మునిగిపోయాడు. స్థానికులు గమనించి దానయ్యను బయటకు తీసి ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించటంతో వైజాగ్ తరలిస్తుండగా మధ్యలోనే మృతి చెందాడు. ఇచ్ఛాపురం ఆసుపత్రికి పోస్ట్‌మార్టానికి తరలించారు. మృతిని పెద్దకుమారుడు భీమారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్సై చిన్నమనాయుడు తెలిపారు. మృతినికి భార్య వరలక్ష్మి, ముగ్గు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు కుమార్ డిగ్రీ చదువుతుండగా, రెండో కుమారుడు నవీన్ 9వతరగతి, మూడో కుమారుడు రెండో తరగతి చదువుతున్నాడు.


చికిత్స పొందుతూ మృతి చెందిన దానయ్య

పాడి పశువులతో ఆర్థిక భరోసా

బాలిగాం(హరిపురం): పాడి పశువులను అభివృద్ధి చేసి యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని బేతాళపురం పశువైద్యాధికారి డి.శ్రీకాంత్ తెలిపారు. మందస మండలంలోని బాలిగాంలో హరిపురం వైద్యాధికారి కిల్లి ఉమాభారతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శిబిరంలో 322 పశువులకు గాలికుంట టీకాలు వేశారు. దీంతోపాటు మరో 42పశువులకు ఇతర చికిత్సలు జరిపారు. పాడి పశువులకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాడి రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రాయితీలు, సబ్సిడీపై అందిస్తున్న వివిద పనిముట్లు, మేత, మందుల వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గున్న భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ గున్న శ్రీనివాసరావు, బొంగివెంకయ్య, భావన దుర్యోధన కళ్యాణ్, మహేష్ పాల్గొన్నారు.



బురదమయమైన గోవిందపురం సంత

సంతలో సమస్యల పాగా

గోవిందపురంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు

గోవిందపురం(పూండి): వజ్రపుకొత్తూరు మండలంలోని గోవిందపురం వారపుసంతలో సమస్యలు తిష్ఠ వేశాయి.ఆదాయం దండిగా వస్తున్నా, కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. ఇక్కడ గ్రామీణ ప్రాంత ప్రజలకు వారపు సంత మినీ సూపర్‌బజార్‌గా ఉపయోగపడుతోంది. పర్లాకిమిడి, కాశీనగర్ తదితర ప్రాంతాల నుంచి కాయగూరలు, సరుకులు తీసుకువచ్చి గురువారపు సంతలో విక్రయిస్తున్నారు. వజ్రపుకొత్తూరు, నందిగాం, సంతబొమ్మాళి, మెళియాపుట్టి మండలాల నుంచి వినియోగదారులు సంతకు వచ్చి వారానికి సరిపడా సామగ్రిని తీసుకొని వెళ్తుంటారు. గురువారం సంతకు ముందు రోజు బుధవారం సాయంత్రానికి పూండి సామగ్రితో చేరుకొని మరుసటిరోజు అమ్ముకునేందుకు రాత్రి బస చేస్తారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు,విశ్రాంతిషెడ్లు లేకపోవడంతో వ్యాపారులు ఆరుబయటే కాలకృత్యాలుతీర్చుకోవాల్సివస్తోంది. పూండి రైల్వేస్టేషన్‌కు సమీపంలో నిర్వహించే ఈ సంతలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందిపడుతుంటారు చిన్న వర్షం కురిసినా సంత ప్రాంగణం బురదమ యమవుతోంది.

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

పలాస: స్థానిక లయన్స్‌క్లబ్ సమావేశమందిరంలో ఆదివారం మదర్‌థెరిస్సా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ సభ్యుడు పీవీ సతీష్‌కుమార్ వితరణ ఇచ్చిన దుప్పట్లను వృద్ధులకు పంపిణీచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం, కార్యదర్శి ఎన్.అప్పారావు, కోశాధికారి ఆర్.ఆనందరావు, పి.సూర్యనారాయణ, సదాశివరావు, కె.బాలకృష్ణ, ఎన్.గణపతిరావు, కె.హరినాధబాబు పాల్గొన్నారు.

గజరాజుల బీభత్సం

మందస ఏజెన్సీప్రాంతంలో గజరాజులు బీభత్సం సృష్టిస్తున్నాయి.ఈ ప్రాంతంలో ఎతైన మహేంద్రగిరులు.... పచ్చని పంటలు.. ఏపుగా పెరిగిన వృక్షాలతో అలరిస్తున్న సుందర దృశ్యాలు.. చూసేందుకు వచ్చే పర్యాటకులు ఏనుగుల సంచరిస్తుండడంతో భయాందోళన చెందుతున్నారు.

- పంటలు నాశనం చేస్తున్న వైనం
- భయాందోళన చెందుతున్న ప్రజానీకం
- ఇదీ పలాస నియోజకవర్గంలో దుస్థితి



రుక్కీ ఫారెస్ట్‌లో తిష్ఠవేసిన ఏనుగులు(ఫైల్)

హరిపురం: మందస మండలంలోకి నాలుగునెలలుగా వచ్చిన ఏడు ఏనుగుల గుంపు పదిరోజులుగా మందస-బుడంబో మధ్యలోని రుక్కీ ఫారెస్ట్‌లో తిష్ఠవేశాయి. పగలు సమయంలో అటవీప్రాంతంలోని పెద్ద చెట్లు, తోట ల్లో మకాంవేసి రాత్రి సమయంలో నీరు, ఆహారాన్ని సేకరించుకొని ముందుకు నడుస్తున్నాయి. రుక్కీ కొండలు బుడంబో నుంచి మందస పట్టణానికి ఆనుకొని ఉండడంతో మందస ఏజెన్సీతోపాటు పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.దట్టమైన రుక్కీ అటవీప్రాంతంతో టేకు, మామిడి, జీడి వనాలు విస్తరించి ఉన్నాయి. మందసకు ఆనించి సాభకోటదరి మహేంద్రగిరులు వరకు ఉండడంతో ఏ సమయంలోనైనా ఇటువైపు వస్తాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నాలుగురోజులుగా ఈ పరిసర ప్రాంతంలోనే ఏనుగుల సంచరించండంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు.పదిరోజులు కిందట పలాస, మెళియాపుట్టి మండలాల్లో సంచరించిన ఏనుగులు ప్రస్తుతం రుక్కీఫారెస్ట్‌లో తిష్ఠవేశాయి.

తుంబా ఫారెస్ట్ నుంచి

ఏనుగులు నాలుగునెలల కిందట మే నెలలో ఒడిశాలోని తుంబా ఫారెస్ట్ నుంచి గౌడగురండి మీదుగా ఈ ప్రాంతానికి చేరుకున్నాయి. చిన్నకోష్ఠ, భోగాపురం, చీపి, బుడంబో, డబార్సింగి మీదుగా.. ఒడిశా భూభాగంలోకి వెళ్లాయి. అక్కడినుం చి నెలరోజులకే తిరిగి మెళియాపుట్టి మండలంలో సంచరించి పలాస మం డలంలోని పలు గ్రామాలమీదుగా..రుక్కీ ఫారెస్ట్‌కు చేరుకున్నాయి. ఈ ప్రాంతం నీరు, ఆహారం సమృద్ధిగా దొరుకుతుండడంతో ఇక్కడే తిష్ఠవస్తే తమ జీవనం దుర్భరంగా మారుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. అటవీశాఖ అధికారులు ఏనుగులను ఈప్రాంతం నుంచి తరలించే ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

అపారనష్టం..

ఏనుగుల సంచారంతో బొందికారి, బుడంబో, సవరబాణాపురం, చిన్నబరంపురం, హంసరాళి తదితర గ్రామాల పరిధిలో పంటలకు నష్టం వాటిల్లింది. ఆ ప్రాంతాల్లో పండిస్తున్న రాగులపంట తిని, వరినారు నాట్లువేసినపొలాలు బీభత్సం సృష్టించాయి. దీంతోపాటు పన స, మామిడి, జీడి, అరటి తోటలు నాశనం చేశాయి. దీంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

కవ్వింపు చర్యలు వద్దు..



నాలుగు నెలలుగా ఏనుగుల జాడను కనుగుంటున్నాం. ఇప్పటివరకు పంటలు తినివేసి నష్టాన్ని కలిగిస్తున్నాయి. సంచరిస్తున్న ప్రాంతాల్లో పలుగ్రామాలు,గిరిజన గూడేలూ ఉన్నా వాటిజోలికి వెళ్లడంలేదు. ఏనుగులకు గిరిపుత్రులు ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దు. వచ్చిన దారిలో వెనక్కు వస్తున్నాయి. కొద్ది రోజుల్లో ఒడిశా ప్రాంతంలోకి వెళ్లిపోవచ్చు. ప్రజలు ఆందోళన చెందంచాల్సిన అవసరం లేదు.

-పీవీ శాస్త్రి, డీఆర్వో, మందస

ఏనుగులతో సర్వనాశం..



ఎప్పుడూలేని విధంగా ఈ ప్రాంతంలో ఏనుగులు సంచరించి పంటలు సర్వనాశనం చేస్తున్నాయి. ఇవి తిన్న దానికంటే కుమ్మివేయడంతో ఎక్కువ నష్టం జరుగుతోంది. నారులేక అధిక భూభాగం నాట్లువేయకుండా బీడుగా వదిలేసిన దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించాలి.

-తమిరి భాస్కరరావు, సర్పంచ్, హంసరాళి

పొలాలకు వెళ్లాలంటే భయం..



మందస ఏజెన్సీలో తోటల దరి పొలాలకు వెళ్లాలంటే భయమేస్తోంది. పెద్దపెద్ద అరుపులతో మనుషులకు చూస్తే ఉరిమి మీదకొస్తున్నాయి. దీంతో పొలాలకు వెళ్లడం మానేశాం. నాట్లువేసి పొలాలు ఎలాగున్నాయో చూడాలంటే ఏనుగుల జాడ చూసి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తోటల్లో చెట్లు నాశనం అవుతున్నాయి.

- సవర చంద్రమ్మ, సర్పంచ్, కొండలోగాం

వచ్చే మార్గంలోనే పంపించాలి



అటవీశాఖఅధికారుల్లో కనీసం స్పందన లేదు. ఒడిశా నుంచి ఈ ప్రాంతానికి వచ్చే మార్గంలోనే తిరిగి పంపించే ఏర్పాట్లుచేయాలి. దీనికోసం చర్యలు చేపట్టాల్సిఉన్నా.. వారిలో ఆ దిశగా ప్రయత్నాలు కనిపించడంలేదు. ప్రాణనష్టం జరిగే వరకు స్పందించే సూచనలు లేనట్లుగా ఉంది. ఏనుగుల నుంచి రక్షణ కల్పించాలి.

-సవర లఖియా, కొండలోగాం



పాఠశాలకు ఆనుకొని ఉన్న రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లులేని దృశ్యం

స్పీడ్‌బ్రేకర్లు లేక భయం..భయం

ధర్మపురం(వజ్రపుకొత్తూరు): మండలంలోని ధర్మపురం, గరుడభద్ర పాఠశాలలకు ఆనుకొని ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుపై స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయేమోనని విద్యార్థులు తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.పాఠశాలల్లో రోడ్డుకు అతి దగ్గరలో ఉండడంతో విద్యార్థులు భోజన విరామ సమయంలో బయటకు వెళ్తుంటారు. ఈ రెండు పాఠశాలల మధ్య నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు ఉండడంతో వాహనాలు రద్దీ అధికంగా ఉంటోంది. తక్షణమే పాఠశాలల వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్లపై స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు. గతంలో పలుసార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని వాపోతున్నారు.

వాహనాల రాకపోకలతో ...



ధర్మపురం పాఠశాల రోడ్డుకు ఇరువైపులా తరగతి గదులు ఉండడంతో అతి వేగంతో వెళ్లే వాహనాల వల్ల విద్యార్థులు గాయపడతారన్న భయం నెలకొంది. పాఠశాలకు రెండువైపులా స్పీడ్‌బ్రేకర్లు నిర్మిస్తే వాహనాల వేగం తగ్గించే అవకాశం ఉంది.

-జయరామ్, ఉపాధ్యాయుడు, ధర్మపురం

క్రమశిక్షణతోనే విజయం సాధ్యం

డీఎస్పీ వివేకానంద



మాట్లాడుతున్న డీఎస్పీ వివేకానంద

హరిపురం: ప్రతి విద్యార్థికి క్రమశిక్షణేతోనే విజయం సాధ్యమని కాశీబుగ్గ డీఎస్పీ వివేకానంద తెలిపారు. మందస మండలంలోని హరిపురం శాతవాహన జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ డైరెక్టర్ వై.కిషోర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంగా చదవాలన్నారు. పలాస కళాశాల జూవాలజీ అధ్యాపకుడు, ఎన్ఎస్ఎస్ పీవో సీహెచ్ శరత్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ దశనుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దానిని అందుకొనులా కృషిచేయాలని సూచించారు. అనంతరం కళాశాల సిబ్బంది డీఎస్పీ వివేకనందా, సీఐ సన్యాసినాయుడు, శరత్ బాబులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నరసింహమూర్తి, కొండల శ్రీధర్, బాలాజీ, శివ, ప్రిన్సిపాళ్లు నాగభూషణం, ప్రకాశరావు, దుదిష్టినాయుడు పాల్గొన్నారు.

29న నేత్రవైద్య శిబిరం

మందస: కిల్లోయిలో ఈనెల 29న జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి సౌజన్యంతో నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్యాంప్ కోఆర్డినేటర్లు ఉమామహేశ్వరరావు, కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా లక్ష గరిక పూజ

మందస: మందస బొట్టేశ్వర వీధిలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక లక్షగరిక గణేష్ ఆధారణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ సీతారామశర్మ 150 మంది మహిళలతో పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా సభ్యుడు బెస్త కామేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు గిన్ని తిరుపతిరెడ్డి, కమిటీ సభ్యులు యశ్వంత్, జగన్నాథబెహరా, భావన్నారాయణరెడ్డి, చైతన్య, గౌడుగుర, ఎస్.మోహనరావు, బాడ రామారావు, హరి, కూర్మారావు, దామోదర్, బృందావన్‌సాహు పాల్గొన్నారు.



మందసలో లక్ష గరిక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

గ్యాస్ స్టౌల పంపిణీ

కిష్టుపురం(పలాస): మండలంలోని కిష్టుపురంలో ఆదివారం మహిళలకు గ్యాస్‌స్టౌలను ఎంపీటీసీ సభ్యురాలు బూర్లె మాధవి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంట్లో గ్యాస్ స్టౌలు ఉండాలన్నారు.



గ్యాస్ స్టౌ అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు



పార్సిల్ విభాగం ప్రారంభిస్తున్న శివకుమార్

ఆర్టీసీకి పార్సిల్ సేవల నిర్వహణ

డిపో కార్యాలయంలో సేవలు ప్రారంభం

శివాజినగర్(పలాస):ఆర్టీసీ,ఏఎన్ఎల్ పార్సిల్ సర్వీసుతో ఉన్న ఒప్పందం ముగిసిందని, ఇక నుంచి పార్సిల్ సేవలన్నీ సంస్థే నిర్వహిస్తుందని ఆర్టీసీ పలాస డిపో మేనేజర్ పి.శివకుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక శివాజీనగర్ కాంప్లెక్స్ ఆవరణలో ఆర్టీసీ పార్సిల్ కార్యాలయాన్ని డీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మిగిలిన పార్సిల్ సర్వీసులు కన్నా ఆర్టీసీ పార్సిల్ తక్కువ ధరకే సరకులు రవాణా చేయనున్నట్లు తెలిపారు.వ్యాపారులకు పూర్తి భద్రతతో పాటు సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చనున్నట్లు చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి పార్సిల్ సర్వీసుతో భర్తీ చేయడానికి తాము తీవ్ర కృషి చేస్తామన్నారు. కార్యక్రమలో ఏడీఎం వి.రమేష్ పాల్గొన్నారు.

లక్ష్యంకోసం కృషిచేయండి



మాట్లాడుతున్న లక్ష్మణరావు

హరిపురం:ఇంటర్, డిగ్రీస్థాయినుంచే విద్యార్థులంతా లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకొని సాధన కోసం క్రమశిక్షణతో కృషి చేయాలని శ్రీకుమార్ విద్యాసంస్థల డైరెక్టర్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మందస మండలంలోని హరిపురంలోని శ్రీకుమార్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, ప్రైవేటు విద్యాసంస్థల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంట శంకరరావు, ఎన్ఎస్ఎస్ పీవో సీహెచ్ శరత్‌బాబు తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.ప్రవీణ్, టి.పాపారావు, కొర్ర ప్రకాశరావు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పారిశుధ్యపనులు

మున్సిపల్ ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు



పారిశుధ్యపనులు పరిశీలిస్తున్న ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు

పలాస:యుద్ధప్రాతిపదికనపారిశుధ్యపనులు నిర్వహిస్తున్నామని, ఇటువంటి సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు తెలిపారు.ఆదివారం ఆయన మున్సిపాల్టీలోని 17, 23 వార్డుల్లో పారిశుధ్యపనులు పరిశీలించారు. కాగా రెండో వార్డు పెంటిభద్రలో రూ.రెండు లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సవర రాంబాబు, ఎస్.మోహనరావు, బల్ల శ్రీను పాల్గొన్నారు.

సమాచారం

పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందరశివాజీ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. 10.30 నుంచి 1.30 గంటల వరకు పలాస టీడీపీ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

ఏటీఎంల్లో కొరవడిన భద్రత

ఆందోళన చెందుతున్న ఖాతాదారులు

కాశీబుగ్గ:పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఏటీఎంల వద్ద భద్రత కొరవడింది. సెక్యూరిటీ గార్డులు లేకపోవడంతో దొంగల నుంచి రక్షణ లేకుండా పోయిందని ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. జంటపట్టణాల్లో జాతీయ, ప్రైవేటు బ్యాంకులకు చెందిన 18 ఏటీఎంలు ఖాతాదారుల సౌలభ్యంకోసం ఏర్పాటుచేశారు. జాతీయ బ్యాంకులకు సంబంధించి మూడు చోట్ల, ప్రైవేటు బ్యాంకలకు సంబంధించి ఏడుచోట్ల సెక్యూరిటీ గార్డులను నియమించినా, వారు ఏటీఎంల వద్ద పూర్తి స్థాయిలో కనిపించని దుస్థితి నెలకొందని ఖాతాదారులు వాపోతున్నారు. ఏటీఎం ప్రారంభించే సమయంలో సెక్యూరిటీ గార్డులు దగ్గరుండి ఒక్కో ఖాతాదారుడ్ని మాత్రమే లోపలకు పంపించేవారు.ఆ తర్వాత పూర్తి స్థాయిలో సెక్యూరిటీ సిబ్బందిని నియమించకపోవడంతో ఏటీఎంల్లోకి ఇష్టారాజ్యంగా ఎవరు వెళ్లి వస్తున్నారో తెలియని దుస్థితి నెలకొంది.

రక్షణ లేక...

ముందున్న వ్యక్తి నగదు తీసుకోవడానికి వినియోగించే సీక్రెట్ పిన్ నెంబరును వెనుక ఉన్న వ్యక్తి చూస్తుండడంతో ఏటీఎంల కార్డుల్లో నగదుకు రక్షణ లేకపోతోంది. గత నెల కాశీబుగ్గ మూడు రోడ్లకూడలి వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో లక్ష్మీపురానికి చెందిన రిటైర్డు రైల్వే ఉద్యోగి బమ్మిడి శివయ్యకు చెందిన ఏటీఎం కార్డును మాయచేసి ఓ వ్యక్తి ఏకంగా ఖాతా నుంచి రూ.5లక్షల 88వేలు తస్కరించిన విషయం విదితమే. ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డు ఒక్కొక్కరికి లోనికి పంపించే ఏర్పాటుచేసి ఉంటేశివయ్యకు ఆ పరిస్థితి ఎదురయ్యేదికాదని పలువురు చెబుతున్నారు. తరచూ దొంగతనాలు జరుగుతున్నా బ్యాంకు యాజమాన్యాలు మాత్రం ఏటీఎంల వద్ద రక్షణ చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.



సెక్యూరిటీ గార్డు లేని జంటపట్టణాల్లో ఓ ఏటీఎం

ఒక్కరికే పంపే ఏర్పాటు చేయాలి



ఏటీఎం లోపలకు ఒకేసారి పది మంది వెళ్లడం వల్ల దొంగలను గుర్తించే పరిస్థితి ఉండదు. దానిని ఆసరాగా తీసుకొని దొంగలు మోసాలకు పాల్పడుతున్నారు. వెనుక నుంచి సీక్రెట్ పిన్ నెంబర్ చూసే పరిస్థితులు ఉంటాయి. బ్యాంకు యాజమాన్యాలు ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులను నియమించి ఒక్కొక్కరికి లోపలకు పంపించే ఏర్పాటుచేస్తే దొంగతనాలు జరిగే పరిస్థితి ఉండదు.

-కె.ఉమామహేశ్వరరావు, లక్ష్మీపురం

సెక్యూరిటీ ఏర్పాటుచేయాలి



పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో అన్ని ఏటీఎంల వద్ద నిరంతరం సెక్యూరిటీ ఉండే విధంగా గార్డులను ఏర్పాటు చేయాలి. సరైన రక్షణ లేకపోవడం వల్లే ఏటీఎంల వద్ద తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. బ్యాంకు యాజమాన్యాలు ఏటీఎంల వద్ద రక్షణ కల్పించకపోవడంతో తరచూ ఖాతాదారులు మోసపోతున్నారు.

-అంబటి ఆనందరావు, కాశీబుగ్గ

అమ్మో..జాతీయ రహదారి కూడళ్లు

●తరచూ ప్రమాదాలు ●ఏర్పాటుకు నోచుకోని హెచ్చరిక బోర్డులు ● ఇదీ పలాస నియోజకవర్గంలో దుస్థితి

హరిపురం:జాతీయరహదారి-16పై కూడళ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎన్‌హెచ్‌కు ఆనుకొని గ్రామాలు, అంతర్గత రోడ్లు వద్ద కూడళ్లు ఏర్పాటు చేసినా హెచ్చరికబోర్డులు లేక తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

పలాస నియోజకవర్గం పరిధిలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో సుమారు 40 కిలోమీటర్లు మేర కొత్తపల్లి నుంచి బెండిగేటు వరకు జాతీయరహదారి-16 విస్తరించి ఉంది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే కూడళ్లలో రోజు ఏదో ఓ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ప్రమాదాల నివారణకు, జాతీయరహదారి నిర్వహణకు ఏటా కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నా శాశ్వత చర్యలు కరువవుతున్నాయి.

వేగనియంత్రికలు లేక..

ప్రమాద కూడళ్ల వద్ద జాతీయరహదారికి వచ్చేరోడ్లు, వంతెనలవద్ద ప్రత్యామ్నాయ రోడ్లలో వేగనియంత్రికలు ఏర్పాటుచేయాల్సి ఉన్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇటీవల కొత్తపల్లి కూడలి వద్ద ఓ యువకుడు మృతి చెందడంతో ఎస్ఐ రవికిరణ్ స్వయంగా వేగనియంత్రికలు ఏర్పాటుచేశారు. తక్షణము ప్రమాదసూచికలు,విద్యుత్‌దీపాలు ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలన పలువురు కోరుతున్నారు.




తరచూ ప్రమాదాలు జరిగే కొర్రాయిగేటు కూడలి

ఇవీ కూడళ్లు

జాతీయరహదారిలో కొత్తపల్లి, హరిపురం, బిన్నల, కొర్రయిగేటు, రంగోయిగేటు, మఖరజోల, సుమ్మాదేవి, కొండలోగాంరోడ్డు, నీలావతి, బొడ్డపాడు, కోసంగిపురం, కేదారిపురంరోడ్డు, లక్ష్మీపురం, బెండిగేటుతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో రోడ్డు కూడళ్లు ఉన్నాయి.

నిత్యం ప్రమాదాలే..



మూడు మండలాల పరిధిలో పది పైగా ప్రమాదకర కూడళ్లు ఉన్నాయి. నిత్యం ఏదో కూడలి ప్రాంతంలో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. ఎక్కువగా ఆటోలు, ద్విచక్రవాహనాలు ప్రమాదానికి గురై ప్రాణాలు పోతున్నవారి సంఖ్యే అధికంగా ఉంది. ప్రదాల నుంచి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

వారణాశి అన్నాజీరావు, హరిపురం


హెచ్చరిక బోర్డులులేవు..



జాతీయ రహదారిపై ప్రతి రెండు కిలో మీటర్లకు ఒక డైవర్షన్, ఒక కూడలి ఉంది. ఆయా ప్రాంతాల్లో కనీసం స్థాయిలో హెచ్చరిక బోర్డులు లేవు. డైవర్షన్ రోడ్లలో కూడా స్పీడుబ్రేకర్లు లేక చోదకులు ఇబ్బందిపడుతున్నారు. ఇంటినుంచి వెళ్లాక తిరిగొచ్చేవరకు గ్యారంటీలేదు.

-జె.అమ్మినాయుడు, బిడిమి


అధికారుల్లో స్పందనలేదు



ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారుల్లో స్పందన లేదు. పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం పోయిన వాహనాలు పెట్టి, ఇతరత్రా బోర్డులు ప్రధాన కూడళ్లలో పెట్టిస్తున్నారు. ఇటువంటి ఏర్పాట్లు అన్ని కూడళ్లలో చేయాలి.

- సవర కుమారిలఖ్యా, జడ్పీటీసీ, మందస

స్పీడ్‌బ్రేకర్లు వేయించాం



జాతీయ రహదారి కూడళ్లు ప్రమాదాలకు వేదికలు నిలుస్తున్నాయి. ఇటువంటి ప్రాంతాల్లో వాహనచోదకులు అప్రమత్తంగా ఉండాలి. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా డైవర్షన్ రోడ్లలో స్పీడ్‌బ్రేకర్లు వేయించాం.

వై.రవికిరణ్, ఎస్ఐ, మందస

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--అర్జున్‌రెడ్డి

రవిశంకర్--ఫిదా

భాస్కరరామ-జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి

అన్నపూర్ణ-వివేకం

మందస

మహేంద్ర-నేనే రాజు నేనే మంత్రి



మాట్లాడుతున్న నాగార్జున, సమావేశంలో పాల్గొన్న ఆర్టీఐ వేదిక నాయకులు

ఆర్టీఐ అమలుతో సుపరిపాలన

చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగార్జున

శ్రీకాకుళం సిటీ: సమాచారహక్కుచట్టం (ఆర్టీఐ) అమలుతో సుపరిపాలన సాధ్యమని ఆ చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం నాగార్జున తెలిపారు. శ్రీకాకుళంలోని విద్యాధరి బీఈడీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఐక్యవేదిక జిల్లా సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ప్రజలే యజమానులన్న విషయం ప్రజలు గుర్తించనంతవరకు చట్టాలు సత్ఫలితాలను ఇవ్వలేవన్నారు. సమాజంలో మార్పు ఒకేసారి తీసుకురాలేమని, ప్రజాచైతన్యం, పరస్పర సహకారంతోనే మార్పుసాధ్యమన్నారు. ఐక్యవేదిక ఉత్తరాంధ్ర సమన్వయకర్త పుట్టా గంగయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు ఫలవంతం కావాలంటే గ్రామస్థాయిలో సచివాలయ కేంద్రంగా గ్రామసభలు విజయవంతం కావాలన్నారు. ఐక్యవేదిక జిల్లాఅధ్యక్షుడు సీపాన గోవిందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రకార్యదర్శి బాడాన దేవభూషణరావు ఐక్యవేదిక మండలకమిటీలు ప్రకటించారు. జిల్లా ప్రధానకార్యదర్శి జె.శ్రీనివాసరావు సభకు నివేదిక సమర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సోపింటి జగదీష్, మీడియా ఇన్‌చార్జి మందపల్లి రామకృష్ణారావు కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక పదాధికారులు పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక

సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా సర్వసభ్యసమావేశంలో భాగంగా జిల్లా శాఖ నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీపాన గోవిందరావు, ప్రధానకార్యదర్శిగా జె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఎం.రవికుమార్, శ్రీహరి, బి.మోహనరావు, కార్యదర్శులుగా పి.చంద్రపతిరావు, జె.గోవిందరావు, కార్యాలయ కార్యదర్శులుగా ఎం.సుబ్బారావు, యూవీ రమణ, కోశాధికారిగా బి.సురేష్, డివిజన్ సమన్వయకర్తలుగా అమీరుల్లా బేగం (శ్రీకాకుళం), పి.వెంకటరావు (పాలకొండ), జిల్లా మీడియా ఇన్‌చార్జిలుగా మందపల్లి రామకృష్ణారావు, ఢిల్లీచైతన్య ఎన్నికయ్యారు.





మాట్లాడుతున్న మల్లేశ్వరరావు, డాక్టర్ సత్యనారాయణను సన్మానిస్తున్న రామ్మోహన్‌నాయుడు, శివాజీ, విశ్వనాథం తదితరులు

వైద్యులు ప్రజా రక్షకులుగా ఉండాలి

ఎంపీ రామ్మోహన్‌నాయుడు

పలాస: వైద్యులు ప్రజలకు సంరక్షకులుగా ఉండాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం కాశీబుగ్గ ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాల ఆవరణలో శ్రీ రాజేశ్వరి నర్సింగ్ హోం రజతోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సేవే పరమావధిగా ఈ ప్రాంతం ప్రజలకు వైద్యుడు ఎం.మల్లేశ్వరరావు పనిచేశారని, ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. 25 సంవత్సరాల పాటు రోగులకు అత్యుత్తమ సేవలు అందించడం అరుదైన విషయమన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ మాట్లాడుతూ రోగులపై అంకితభావంతో పనిచేసిన వైద్యుడిగా మల్లేశ్వరరావు గుర్తింపుపొందారన్నారు. మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం మాట్లాడుతూ అన్నింటికన్నా వైద్యవృత్తి కష్టమైందని, నిత్యం రోగుల పట్ల సేవాభావంతో పనిచేయడం వల్లే ఇంతస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. శ్రీరాజేశ్వరి నర్సింగ్‌హోం వైద్యుడు ఎం.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నోఒడిదుడుకులు ఎదుర్కొని 25 ఏళ్ల కిందట వైద్యవృత్తిని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన ప్రముఖ వైద్యులు వి.సత్యనారాయణ(న్యూరాలజిస్ట్), కేవీ రమణారావు(ఫిజీషియన్), ఇ.పెద్దవీర్రాజు(గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్), కె.వెంకటేశ్వర్లు(న్యూరాలజిస్ట్), ఎస్.అబ్బాయి, జీఎస్.మూర్తి (కార్డియాలజిస్ట్)తో పాటు రిటైర్డ్ లెక్చరర్ టి.గోపాలరావు, మల్లేశ్వరరావు దంపతులను వైద్యులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ లైబ్రేరియన్ చిరంజీవులు వ్యాఖ్యతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో గ్లో సంస్థ కార్యదర్శి యార్లగడ్డ వెంకన్నచౌదరి, ఎం.నరేంద్ర, ఎస్పీవీ అధి నేత తమలంపూడి శ్రీనివాసరెడ్డి,టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావు యాదవ్, సీహెచ్‌సీ ఛైర్మన్ గాలి కృష్ణారావు, వైస్‌ఛైర్మన్ గురిటి సూర్యనారాయణ, జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి శాసనపురి మురళీకృష్ణ, జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు టంకాల రవిశంకర్‌గుప్తా, పీవీ సతీష్‌కుమార్, తలగాన వాసుదేవ్, తలగాన గోపి, జామి వెంకటరావు, పిరియా రమణమూర్తి, పేడాడ యుగంధర్, తంగుడు బాలరాజు, వరిశ భాస్కరరావు, టీడీపీ పట్టణ కార్యదర్శి బడ్డ నాగరాజు, ఎన్.నారాయణరావు, అంబటి కృష్ణమూర్తి, మల్లా రామేశ్వరరావు, పి.రాజశేఖర్, కెప్టెన్ మధు, రెయ్యి నాగార్జున, వైద్యులు నటరాజ్, మంజుల, డాక్టర్ సీదిరి అప్పలరాజు, కణితి కేశవరావు, దువ్వాడ శ్రీకాంత్, కరజాడ కాంతారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు, రౌతు శంకరరావుతో పాటు టెక్కలి డివిజన్‌కు చెందిన అధికసంఖ్యలో డాక్టర్ మల్లేశ్వరరావు అభిమానులు పాల్గొన్నారు.

పూరీ ఆలయంలో భద్రత కట్టుదిట్టం

ఒడిశా

పర్లాకిమిడి: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరీలోగల జగన్నాథునిఆలయానికి ఉగ్రవాద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో భద్రత కట్టుదిట్టంచేశారు. కేంద్రహోంశాఖ, ఇంటిలిజెన్స్‌వర్గాల హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర పోలీసులు భద్రతా వ్యవస్థలో మార్పులుచేశారు. ఈనేపథ్యంలో ముగ్గురు సభ్యులతో నేషనల్ సెక్యూరిటీ బృందం జగన్నాథుని ఆలయాన్ని సందర్శించింది. హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చిన ఈ బృందం శని, ఆదివారాల్లో పరిశీలించింది. ఆలయానికిమూడువైపుల నుంచి ప్రదర్శన ద్వారాలు ఉన్నాయని,దీంతో ప్రమాదం పొంచిఉందని గుర్తించారు. ఈమేరకు భద్రతా దళాలను కట్టుదిట్టం చేసేలా నివేదిక అందించారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

పర్లాకిమిడి: గజపతి జిల్లాలోని ఆర్.ఉదయగిరి సమితి పరిధిలో ఉన్న చన్నసాయి గ్రామంలో ఓ మహిళ అనుమానాస్పదంగా మృతిచెందింది. గ్రామానికి చెందిన విలాసిని నాయక ఆదివారం ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే కట్నంకోసం తన భర్త జుగిస్టర్ నాయక్ హత్య చేశాడని అనుమానం వ్యక్తం చేస్తూ ఆమె సోదరుడు ప్రభాకర్ రౌతో పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించారు.

సందడిగా వినాయక నవరాత్రులు

పర్లాకిమిడి: గజపతి జిల్లా కాశీనగర్ సమితి పరిధిలోగల కాశీనగర్ పెద్ద, చిన్న మద్దివీధుల్లో సందడిగా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాలు చూసేందుకు పర్లాకిమిడి, గుణుపూర్ తదితర ప్రాంతాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని భామిని, హిరమండలం, కొత్తూరు సీతంపేట మండలాల్లోని పలు గ్రామాల నుంచి చెందిన వేలాది మంది తరలివస్తున్నారు. పెద్ద, చిన్నమద్దిల వీధుల్లో ఉత్సవ విగ్రహాలను హైదరాబాద్ నుంచి వచ్చిన కళాకారులు తయారుచేశారు. 21 రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా చిన్న రంగుల రాట్నా లు, సర్కస్‌లు నిలుస్తున్నాయి. గతఏడాది గణపతి లడ్డూ వేలంగా రూ.2.25లక్షలకు దక్కించుకోగా, ఈఏడాది ఒక్కొక్క లడ్డూ రూ.మూడు లక్షల వరకూ పలికే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

పర్లాకిమిడిలో ఆధ్యాత్మిక శోభ

పర్లాకిమిడి పట్టణంలోగల ఆరోగ్యవీధిలో ఆధ్యాత్మకశోభ నెలకొంది. గజపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఎనిమిదోవార్డు ఏర్పాటుచేసిన గణేశ్ విగ్రహాన్ని చూసేందుకు చుట్టుపక్కల నుంచి భక్తులు తరలివస్తున్నారు. కాగానిర్వాహకులు ఆదివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

వంతెన నిర్మాణం పూర్తయ్యేదెన్నడో?

పర్లాకిమిడి: గజపతి జిల్లా గుమ్మసమితి పద్మాపురం జోగిపాడు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఏడాది కిందట ప్రారంభమైన ఈ వంతెన పనులు ఇంతవరకూ పూర్తి కాకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈఏడాది ఫిబ్రవరినాటికే పూర్తి కావాల్సిఉండగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారులు పట్టించుకోవడం వెరసి పనులువేగంగా కావడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు తాత్కాలికంగా ఏర్పాటుచేసన అప్రోచ్ రోడ్డుకు కోతకు గురవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు వంతెననిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

డీడీపై ఐటీడీఏ పీవో కన్నెర్ర ?

ఏపీవో కసవయ్యకు ఇన్‌చార్జి బాధ్యతలు

సీతంపేట రూరల్: గిరిజన సంక్షేమ శాఖ డీడీపై ఐటీడీఏ పీవో ఎల్. శివశంకర్ కన్నెర్రజేశారు. ఈ మేరకు ఆశాఖ డీడీ ఎం. రోజారాణి స్థానికంగా ఉండకుండా మైదాన ప్రాంతం నుంచి రాకపోకలు సాగించడం, గిరిజన సంక్షేమశాఖలో ఇటీవల ఆంధ్రజ్యోతిలో అక్ర మాలకు ఆశ్రమం అన్న శీర్షిక ప్రచురితమైన కథనంపై పీవో స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రోజారాణి స్థానంలో ఇన్‌చార్జి బాధ్యతలను ఐటీడీఏ ఏపీవో కసవయ్యకు అప్పగించినట్టు తెలుస్తోంది. మరోపక్క గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమపాఠశాలలు, వసతి గృహాలు, పోస్టుమెట్రిక్ వసతిగృహాల్లో పెద్ద ఎత్తున బోగస్ హాజరు, మెనూ సక్రమంగా అమలు చేయక పోవడం, వీటి నిర్వహణలో డీడీ రోజారాణి పర్యవేక్షణ పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆమెను ఆ పదవి నుంచి తప్పించినట్లు సమాచారం. రెండేళ్లుగా రెగ్యులర్ డీడీ లేకపోవడంతో పర్యవేక్షణ పూర్తిస్థాయిలో గిరిజన సంక్షేమశాఖ పాలన గాడితప్పింది.

డీడీ పోస్టుకు పోటీ...

రెగ్యులర్ డీడీగా ప్రస్తుతం పాడేరు డీడీగా పనిచేస్తున్న కమల, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనరేట్‌లో ఉన్న సీతారామయ్యలు ఈ పోస్టు కోసం పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మూడు నెలల కిందట ఈపోస్టుకు డీఆర్‌సీ కూడా నిర్వహించినా ఇంతవరకు రెగ్యులర్ డీడీని నియమించకపోవడం శోచనీయం.

తప్పించడం వాస్తవమే...


డీడీ రోజారాణిని పదవీ నుంచి తప్పించినమాట వాస్తవమేనని ఐటీడీఏ పీవో 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. త్వరలోనే డీడీ పోస్టును భర్తీ చేస్తామని చెప్పారు.

నేడు హెచ్‌ఎంలకు పదోన్నతుల కౌన్సెలింగ్

శ్రీకాకుళం సిటీ: జిల్లాపరిషత్ యాజమాన్యంలో అర్హతగల స్కూల్ అసిస్టెంట్లు, సమాన కేటగిరీ కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు జిల్లాలో ఖాళీగా ఉన్న హెచ్‌ఎంలకు పదోన్నతుల కౌన్సెలింగ్‌కు సోమవారం హాజరుకావాలని జిల్లావిద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 19 ప్రధానోపాధ్యాయుల పోస్టుల పదోన్నతులకు సంబంధించి జరిగే ఈ కౌన్సెలింగ్ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. డీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరిచిన జాబితాలో ఉన్న ఉపాధ్యాయులు తమ ధ్రువపత్రాలు, సర్వీస్‌పుస్తకాలతో హాజరుకావాలని డీఈవో సూచించారు.

మరుభూమినీ... వదలట్లే!

● ఆక్రమణల్లో శ్మశాన వాటికలు
● 90 శాతం పంచాయతీల్లో ఇదే పరిస్థితి
● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
● అవస్థలు పడుతున్న ప్రజలు


కబ్జాకు గురై కుచించుకుపోతున్న శ్మశాన వాటికలు

పాలకొండ టౌన్: ఎంత సంపాదించినా చనిపోయిన తరువాత తీసుకెళ్లేది ఏమీ ఉండదు. ఆరు అడుగుల నేల మాత్రమే అవసరం. అయితే దాన్ని కూడా కొందరు దర్జాగా కబ్జా చేసేస్తున్నారు. మరుభూమినీ ఆక్రమిస్తూ.. కాదేది కబ్జాకు అనర్హం అని నిరూపిస్తున్నారు. దాదాపు 90 శాతం పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు.

జిల్లాలో చాలాచోట్ల శ్మశానాలు ఆక్రమణదారుల చేతుల్లో చిక్కుకుని బక్కచిక్కుతున్నాయి. దీంతో మరుభూములకు వెళ్లే మార్గం కరువవుతోంది. మృతి చెందిన వారి దహన సంస్కారాలు చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్ని గ్రామాల ప్రజలు వాగులు, వంకలు దాటి వెళ్లి కర్మకాండలు చేస్తుండగా మరికొంతమంది ప్రధాన రహదారిలోను, చెరువుగట్లను దిక్కులేని పరిస్థితుల్లో మరుభూమిగా వాడుకుంటున్నారు.

20 ఏళ్ల కిందట కొన్ని ప్రాంతాల్లో శ్మశానవాటికల కోసం ఎకరం నుంచి మూడు ఎకరాల వరకు కేటాయించేవారు. అవి ప్రస్తుతం కొన్ని సెంట్లు భూమికే పరిమితం అయ్యాయి. గ్రామాల నుంచి శ్మశానవాటికకు వెళ్లేందుకు గతంలో ఉన్న రహదారులు నేడు పొలంగట్లుగా మారాయి. ఇంత తంతు జరుగుతున్నా అధికార యంత్రాంగం తమ పని కాదన్నట్లు వ్యవహరించడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కబ్జా వ్యవహారంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం చేకూరడం లేదని వారు వాపోతున్నారు. గ్రామ స్థాయిలో ఉన్న రాజకీయ నాయకులు సైతం తమ ఓటు బ్యాంకుకు ఏముప్పు వస్తుందో ననే ఆలోచనతో ఆక్రమణ దారులపై దృష్టి సారించడం లేదు. దీంతో శ్మశాన వాటికలు రోజురోజుకూ కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది.

పొలం గట్లే మార్గాలు

పలు గ్రామాల్లో శ్మశానవాటికకు వెళ్లాలంటే పొలంగట్లే గతి. పంటల సమయంలో సదరు రైతు నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు లేకపోలేదు. ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన శ్మశానవాటికలు సెంట్లకు పరిమితం కావడంతో చాలీచాలని ప్రదేశంలోనే కర్మకాండలు జరిపించాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఒక్కోసారి ప్రధాన రహదారుల పక్కన కర్మకాండలు చేసే సందర్భాల్లో అటుగా వెళ్లే ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో శ్మశానవాటికలను ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల రైతులే కబ్జాకు పాల్పడుతున్నారు.


కర్మకాండకు వెళ్లాలంటే పొలం గట్లే ప్రధాన రహదారి

● నిధులున్నా అభివృద్ధి శూన్యం

ప్రస్తుత ప్రభుత్వం జిల్లాలో ఉన్న శ్మశానవాటికల అభివృద్ధికి అధిక శాతం నిధులు కేటాయిస్తుంది. ఇందులో భాగంగానే మరుభూమికి వెళ్లేందుకు వీలుగా రహదారులనిర్మాణంతోపాటు మౌలిక వసతుల కల్పనకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేసింది. అయితే ఇప్పటికే జిల్లాలో 1101 పంచాయతీల్లో 90 శాతం మేర శ్మశానవాటికలు ఆక్రమణల చెరలో చిక్కుకోవడంతో నిధులున్నప్పటికి అభివృద్ధి పనులు సాధ్యం కావడం లేదు. మరికొన్ని చోట్ల మరుభూమికి అవసరమైన స్థలాలున్నప్పటికీ వాటి అభివృద్ధికి చొరవ తీసుకుంటున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరుభూములను రక్షించాలని జిల్లావాసులు కోరుతున్నారు.


సదస్సులో మాట్లాడుతున్న కవి అంశుమన్ కర్

గురజాడ మేధ అపూర్వం

సమాజం కోసం పనిచేసేవాడే కవి ● ఆయా పాత్రలో ఒదిగి రాయడం వల్లే జీవం
'కన్యాశుల్కం'పై వక్తల అభిప్రాయం ● రెండో రోజూ ఉత్సాహంగా వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం 'కన్యాశుల్కం' సమాజంలో ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాల సందర్భంగా ఏయూ ప్లాటినమ్ జూబ్లీ హాల్‌లో జరుగుతున్న కార్యక్రమానికి ఆదివారం పలువురు రచయితలు హాజరయ్యారు. నూటపాతికేళ్ల చరిత్ర కలిగిన కన్యాశుల్కం ఇప్పటికీ ప్రభావం చూపుతుందంటే.. ఆయన మేధ అసాధారణమైందని అతిథులు అభివర్ణించారు. రెండు రోజుల నుంచి ఉత్సవంలా సాగుతున్న ఈ కార్యక్రమాలకు దేశం నలుమూలల నుంచి రచయితలు, అభిమానులు, నాటకకర్తలు తరలివచ్చారు. కన్యాశుల్కం విశిష్టతను, ఇతర భాషల్లో ఆ అంశంపై చేసిన రచనలతో సామీప్యతను పలువురు వివరించారు. దీనిపై శోధించిన అంశాలను సభికులకు వివరించారు. ఇతర భాషల్లో సాగిన రచన కన్నా... గురజాడ ఏ విధంగా గొప్ప.. అన్న విషయాన్ని తమదైన శైలిలో వివరించారు... అందులోని కొత్త అర్థాలకు భాష్యం చెప్పారు. ఉదయం జరిగిన తొలి సదస్సుకు శేఖరమంత్రి ప్రభాకరరావు స్వాగత ఉపన్యాసం చేశారు. విజయచంద్ర అధ్యక్షత వహించారు. అనంతరం పలువురు కన్యాశుల్కంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గురజాడ అప్పారావు ప్రభావం తెలుగు సాహిత్యంలో ఎలా పెనవేసుకున్నది వివరించారు. ఆయన రచన చదివిన అంశుమన్ కర్ ఒక కవిత రాసి వినిపించారు.

సమాజం పట్ల ఆర్తితో రాశారు..



గురజాడ సమాజం పట్ల ఆర్తితో కన్యాశుల్కాన్ని రాశారు. ఆయన ప్రయోగించిన వివిధ భాషల పదజాలం కోసం మరో నిఘంటువే అవసరమని అందుకే అన్నారు. ఇందులోని ఏ దృశ్యాన్నైనా విడిగా ప్రదర్శించినా, చదివినా ఆనందించగలం. అలాంటి రచన ఇప్పటివరకు రాలేదు. లోకంలో వుండే పోకడలు, మనుషుల తీరు, సంఘర్షణలు అన్నీ ఇందులో ప్రతిఫలిస్తాయి. ఆయన నాటకం తొలిసారి ప్రదర్శితమైన విజయనగరంలోని బొంకులదిబ్బను అభివృద్ధి చేయాలి.

-డీవీ సూర్యారావు, రచయిత

సమాజం కోసం రాసేవాడే కవి

-ఆచార్య వెలమల సిమ్మన్న

గురజాడ అప్పారావు ఏ ప్రయోజనం కోసం కన్యాశుల్కాన్ని రాశారో.. అంతకంటే ఎక్కువ ప్రభావాన్నే చూపగలిగారు. ఇన్నేళ్లైనా దీనిని చదువుతున్నామంటే.. ఆయన సాహిత్యమెంత గొప్పదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన సాహిత్యానికి ఇన్నేళ్లు అని చేప్పలేం. తెలుగు జాతి ఉన్నంతకాలం కన్యాశుల్కం వుంటుందని నా అభిప్రాయం. కన్యాశుల్కాన్ని రసధ్వని కావ్యంగా అభివర్ణించవచ్చు. అన్నింటికన్నా ముఖ్యం సమాజం. ఆ సమాజం కోసం పాటుపడేవాడే కవి.

ఇప్పటికీ కన్యాశుల్కం ఉంది..

-అంబళ్ల జనార్ధన్, మహారాష్ట్ర

మరాఠీలో బాల్య వివాహాలపై గోవింద్ భళ్లాల్ రాశారు. కానీ కన్యాశుల్కంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు వివాహాలకు మద్దతుగా, సమాజంలోని రుగ్మతలపై.. ఇలా అనేక అంశాలను స్పృశిస్తూ రాసి విజయం సాధించారు. ఈ విషయంలో గురజాడ గెలిచాడనే చెప్పాలి. ఇప్పటికీ సమాజంలో కన్యాశుల్కం ఉంది. ఎంతో అధ్యయనం చేసి గురజాడ దీనిని రాశారని స్పష్టమవుతుంది. సమాజానికి చెప్పాల్సిన విషయాలను తన పాత్రల ద్వారా ఎంతో చక్కగా వివరించారు.

ఎన్నో అభ్యుదయ అంశాలున్న కథ

-మిరియాల గౌతమ్, యువ కవి

ఆర్థిక, మత సంబంధాలు సమాజానికి ఎంతో మూలం. సమాజంలో మార్పులపై, వ్యవస్థలోని లోపాలపై కన్యాశుల్కంలో ప్రస్తావించడం వల్ల అన్ని వర్గాలను ఆకట్టుకోగలిగింది. అంతకంటే ప్రత్యేకమైంది.. వాడుక భాషలో దానికి రచన చేయడం వల్ల ప్రాణం పోసినట్టయిందిజ ఎన్నో అభ్యుదయ అంశాలున్న ఇలాంటి కథ మరొకటి లేదని కచ్చితంగా చెప్పవచ్చు. అందుకే ఇన్నేళ్లైనా దాని ప్రభావం సమాజం మీద కనిపిస్తూనే ఉంది.

కొరవడుతున్న నాటక ప్రక్రియ



నేడు నాటక రచనల్లో ప్రక్రియ కొరవడుతోంది. నాటక ప్రక్రియను, టెక్నిక్స్‌ను అధ్యయనం చేసి గురజాడ రెండోసారి కన్యాశుల్కం రాయడం వల్ల ప్రత్యేకత నిలుపుకుంది. ఇప్పుడంతా ఫైజ్‌ల ఆధారంగా నాటక రచన సాగుతోంది. గురజాడ ఆనాడే ఆధునిక మహిళను అంచనా వేయగలిగారు గానీ... నిడివి పరంగా మోడరన్ థియేటర్‌ను అంచనా వేయలేకపోయారని నా అభిప్రాయం. కన్యాశుల్కంతో ఎంతో పరిశోధించిన ఆయన.. అంత నిడివి ఆధునిక కాలానికి సరికాదని ఊహించలేకపోయారు.

-సుబ్రహ్మణ్యం, ఢిల్లీ, ఆంధ్ర అసోసియేషన్

ఆ పాత్ర తనదైనట్టుగా భావించి..



గురజాడ కన్యాశుల్కంలో రాసిన అన్ని పాత్రల్లో ఆయన ఒదిగిపోవడం వల్లే ఆ నాటకానికి ఇంత గొప్పతనం చేకూరింది. కథలోని పాత్ర తనదే అయినట్టు రచయిత భావించడం వల్ల ఇన్నేళ్లు సజీవంగా ఉంది. ఇలాంటి రచనలు 125 ఏళ్లు కాదు.. మరో 1,250 ఏళ్లు గడిచినా.. చెక్కుచెదరవు. ఆయన రెండో ఎడిషన్‌లో మధురవాణిని హీరోగా చేసి సమాజహితానికి ప్రయోగించారు. వేశ్య వృత్తిలో ఉన్న మహిళను ఆదుకోవాలంటే ఏం చేయాలి? గురజాడ ఆధునిక మహిళ పాత్ర ఏంటి? అన్నవి ఆసక్తికర అంశాలు.

-జగద్ధాత్రి, రచయిత్రి


బెంగాలీ రచనతో సామీప్యత



బెంగాలీ సాహిత్యంతో గురజాడ సాహిత్యాన్ని కలిపి చూస్తే.. గురజాడ రచన మహా అద్భుతమని చెప్పక తప్పదు. కన్యాశుల్కంపై బెంగాలీలో దీనబంధు మిత్రో రాసిన దానికన్నా.. గురజాడ కన్యాశుల్కం అన్ని పాత్రలకు న్యా యం చేశారనిపించింది. ఆ ఇద్దరి రచనల మధ్య సామీప్యత ఉన్నా... గురజాడ రచనలో సామాజిక అంశాల ప్రస్తావన ఎక్కువగా ఉంది. కన్యాశుల్కం చదివాక గురజాడ మీద ఓ కవిత కూడా రాయాలనిపించింది. ఆయన అద్భుతమైన కవి.

-అంశుమన్ కర్, కవి

పేరుకే.. వంశధార!


వంశధార కుడి కాలువ

● కాలువ పక్క భూములకు అందని సాగునీరు
● బీడుగా మారుతున్న ఎత్తిపోతల ఆయుకట్టు
● ఉపయోగపడని వయోడెక్టు
● తప్పుడు లెక్కలు చూపుతున్న అధికారులు
● అన్నదాతలకు ఏటా తప్పని ఇబ్బందులు
● ఇదీ వంశధార కుడికాలువ పరిస్థితి

(కలెక్టరేట్, శ్రీకాకుళం రూరల్)

వంశధార కాలువతో తమ ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని ఆశించిన అన్నదాతలకు చివరకు నీరు నిరాశే మిగులుతోంది. వేలాది ఏకరాలకు సాగునీరందుతోందని ఆనంద పడ్డ వారికి చివరకు కంటతడి తప్పటంలేదు. అనేక ప్రాంతాల వారు బోరు బావులపైనే ఆధారపడాల్సి వస్తోంది. పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తున్నామని అధికారులు చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. కాలువ పక్కనే వేల ఏకరాల పంట భూములు ఉన్నా... నీరందే పరిస్థితి లేదు. ఇంత పెద్ద సాగునీటి ప్రాజెక్టు ఉన్నా.. నేటికీ వర్షాభావ పరిస్థితులపైనే కొంత ఆయుకట్టు ఆధారపడి ఉంది.

జిల్లాలో హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, ఆమదాలవలస, శ్రీకాకుళం రూరల్, గార మండలాలకు సాగునీరందించేందుకు రూ.123.236 కోట్లతో వంశధార కుడి ప్రధాన కాలువ పనులు చేశారు. దీని ద్వారా 60.280 ఏకరాలకు సాగునీరందించాలనే ఉద్దేశంతో 2001లో అప్పటి మంత్రి తమ్మినేని సీతారాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు పరిధిలో 22 పిల్లకాలువల నిర్మించేందుకు నిర్ణయించారు. మెట్ట ప్రాంత భూములకు కూడా సాగునీరందించాలనే ఉద్దేశంతో 10 ఎత్తిపోతల పథకాలు కూడా నిర్మించాలని ప్లాన్ రూపొందించారు. అయితే నిర్మాణ పనులు పూర్తి చేసి 2009లో అనధికారికంగా ప్రారంభించి 2012 నుంచి పూర్తిస్థాయి నీటిని విడదల చేశారు.


శ్రీకాకుళం మండలంలో బీడుగా మారిన పంట పొలాలు

● అధికారికి లెక్కలు..అన్నదాతకు చుక్కలు

వంశధార కాలువ ద్వారా 850 క్యూసెక్‌ల నీరు అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ కేవలం 730 క్యూసెక్‌ల నీరు మాత్రమే విడుదల చేస్తున్నారు. కాలువ లోతుగా ఉండడంతో పక్కనే ఉన్న భూములకు నీరందడం లేదు. దీంతో కొందరు రైతులు పురాతన కాలంలో వాడే గూడల ద్వారా నీటిని తోడుతున్నారు. మరికొందరు నీటి ఇంజిన్ ద్వారా కాలువల్లో నీటిని పంట పొలాలకు మళ్లిస్తున్నారు. ఆరు మండలాల పరిధిలో 60.280 ఏకరాలకు సాగునీరు అందిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ వంశధార కుడి ప్రధాన కాలువతో పాటు 22 పిల్ల కాలువల ద్వారా పక్కనే ఉన్న సుమారు 15 వేల ఏకరాలకు సాగునీరు అందే పరిస్థితి లేదు. ఏటా ఖరీఫ్‌లో వర్షాలు పడితేనే.. పంటలు. లేకుంటే కరువు తప్పడం లేదు.


● రైతులకు వరించని వయోడెక్టు

అధునాతన పద్ధతి ద్వారా సుమారు రూ. 16.5 కోట్ల వ్యయంతో నిర్మించిన వయోడెక్టు ఎత్తు ప్రాంతంలో ఉన్నందున ప్రాజెక్టుకు ఇరువైపులా ఉన్న వందల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. దిగువ ప్రాంతాలకే నీరంతా పోతుండడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంత రైతులు కోరుతున్నారు.

● బీడును తలపిస్తున్న భూములు

మెట్ట ప్రాంతాలకు నీరందించాలనే ఉద్దేశంతో వంశధార కుడి కాలువ పొడవునా 10 ఎత్తిపోతలు పథకాలు నిర్మించారు. సరుబుజ్జిలి మండలం దకరవలస, ఆమదాలవలస మండలం అక్కులుపేట, శ్రీకాకుళం మండలం చింతాడ, మన్నయ్యపేట, పాత్రునివలస, దండేవలస, గూడెం, సింగుపురం గార మండలంలో లింగాలవలస అంపోలులో నిర్మించిన ఎత్తిపోతల ద్వారా వేల ఎకరాలకు నీరందడం లేదు. వాస్తవంగా వాటి నిర్వహణ గతంలో సంబంధిత శాఖల అధికారులకే అప్పగించారు. అయితే వారు తగిన శ్రద్ధ చూపకపోవడంతో ఎప్పటికప్పుడు యంత్రాలు మొరాయించేవి. దీంతో అనేక ప్రాంతాలు బీడు భూములు గానే మిగిలిపోతున్నాయి. ఈ కాలువ ద్వారా ఖరీఫ్ సీజన్‌కే నీరందించడం వల్ల మిగిలిన కాలంలో యంత్రాలు తుప్పుపట్టి ఏటా మరమ్మతులకు గురవుతుండేవి. దీంతో ఇటీవల కాలంలో వీటి నిర్వహణ రైతులకు అప్పగించినప్పటికీ ఎప్పటికప్పుడే మోటార్లు మొరాయించడంతో సాగునీరందకుండా పోతోంది. ప్రధానంగా ఆమదాలవలప మండలం అక్కులుపేట, శ్రీనివాసచార్యులుపేట, వంజంగి శ్రీకాకుళం మండలం టి.మన్నయ్యపేట, కె.మన్నయ్యపేట నందగిరిపేట, నసపలవానిపేట, కంచరాపువానిపేట, వాకలవలస, రాగోలు తదితర ప్రాంతాల్లో నీరందకు పంట పొలాలు బీడుగా మారుతున్నాయి.


వయోడెక్టు


జొన్నవలస వద్ద కాలువ పక్క భూములు ఇలా..


జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

ఉమ్మడి సర్వీస్ రూల్స్‌తో... పదోన్నతులు కల్పించండి

● స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం రద్దుచేయాలి
● యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

(శ్రీకాకుళం సిటీ)

ఉమ్మడి సర్వీస్ రూల్స్‌లో జూనియర్, డైట్ లెక్చరర్లు, ఉప విద్యాశాఖాధికారులు తదితర పోస్టులకు పదోన్నతులు కల్పించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్లు తదితర పోస్టుకు నెల వారీ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో ఆదివారం యూటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు రెడ్డి మోహనరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌లో గిరిజన సంక్షేమ, మున్సిపల్ ఉపాధ్యాయులను చేర్చాలన్నారు. స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం-2017ను రాష్ట్రప్రభుత్వం రద్దుచేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ.. సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో బదిలీల కౌన్సెలింగ్‌లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి గానూ ఉపాధ్యాయులంతా కృషిచేయాలన్నారు. తాము పనిచేస్తున్న పాఠశాలలను దత్తతతీసుకొని అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యావికాస ఉద్యమాన్ని బలపరచాలన్నారు. సెప్టెంబర్ 2న శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటలకు నిర్వహించనున్న స్వయం పోషకస్వతంత్ర పాఠశాలల చట్టం సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖకు సంబంధం లేని వ్యక్తులు పాఠశాలల పర్యవేక్షణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సమావేశం తీర్మానించింది. జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో అన్ని మండల, పట్టణ శాఖల మహాసభలు నిర్వహించాలన్నారు. జిల్లా కోశాధికారి పొందూరు అప్పారావు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా గౌరవాధ్యక్షుడు కుప్పిలి కామేశ్వరరావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో అమరులైన వారికి కౌన్సిల్ నివాళి అర్పించింది. సమావేశంలో రాష్ట్ర ఆడిట్ సభ్యుడు ఎస్.కిషోర్‌కుమార్, రాష్ట్ర కమిటీసభ్యులు కె.రామలక్ష్మి, జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామ్మూర్తి, ఎం.వాగ్దేవి, జిల్లాకార్యదర్శులు ఆరిక భాస్కరరావు, పి.ధర్మారావు, బి.విజయకుమారి, కేవీ శ్రీరామ్మూర్తి, రాష్ట్ర కౌన్సిలర్లు టి.వైకుంఠరావు, గొంటి సురేష్, పి.మురళి, ఏపీ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు సురేష్, రాజు, యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.


జిల్లా నలుమూలల నుంచి హాజరైన యూటీఎఫ్ కార్యకర్తలు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

మరో ఇద్దరికి గాయాలు

జమ్ము (నరసన్నపేట): జమ్ము గ్రామ శివారుల్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. జలుమూరు మండలం టెక్కలిపాడు పంచాయతీ గొల్లవానిపేటకు చెందిన పాచి గణేష్(22) నరసన్నపేట నుంచి దిచక్రవాహనంపై వెళ్తుండగా, ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి వెళ్తున్న ఓ వ్యాన్ బలంగా ఢీకొంది. దీంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కూలి చేసుకున్న గణేష్ ఆదివారం రాత్రి ఇంటి కెళ్తున్నాడు. ఇదే సమయంలో అదే గ్రామానికి చెందిన తాన్ని గంగయ్య, తాన్ని అసిరయ్యలు.. కాలినడకన జమ్ము నుంచి వస్తుండగా మార్గమధ్యలో గణేష్‌కు ఎదురయ్యారు. ఓ వైపు కొద్దిపాటి చిరుజల్లులు కురుస్తుండటంతో గణేష్ వారిద్దరి ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని.. స్వగ్రామానికి వెళ్తుండగా జమ్ము సమీపంలో వెనుక నుంచి ఓ వ్యాన్ ఢీ కొట్టడంతో గణేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, గంగయ్య, అసిరయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చి.. క్షతగాత్రులను రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు వారి బంధువులు తెలిపారు. ఇదిలా ఉండగా గణేష్ మృతితో గొల్లవానిపేటలో విషాదం అలుముకుంది. సంఘటన ప్రాంతానికి గణేష్ తల్లి సరస్వతి, భార్య తులసమ్మ చేరుకొని బోరున విలపించారు. మరో 15 నిమిషాల్లో ఇంటికి చేరుకున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగింది. మృతునికి ఏడాది పాప ఉంది. నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.



గణేష్ మృతదేహం

బీమా మరింత ధీమా!

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిచేసేందుకు ప్రత్యేకంగా ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో గత ఏడాది చేపట్టిన సర్వే వివరాల ఆధారంగా ఎంతమంది అర్హులున్నారనేది తెలుస్తుంది. దీనిని పూర్తిచేసి సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ప్రస్తుతం అర్హుల సంఖ్య జిల్లాలో సుమారు 45వేల మంది ఉంటుందని అంచనా. పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి వారు ఎక్కువగా ఉన్నట్టుగా అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే గ్రామ స్థాయిలో అధికారులు సిబ్బందికి సూచనలు, సలహాలిస్తూ సమాయత్తం చేస్తున్నారు. వీరందరికీ అవకాశం కల్పించడానికి త్వరలో సర్వే మొదలవుతుందని డీఆర్‌డీఏ అధికారులు పేర్కొంటున్నారు. పథకంలో నమోదైనవారు ప్రమాదవశాత్తూ మరణించినా, శాశ్వతంగా దివ్యాంగులుగా మారినా రూ.5లక్షలు, పాక్షికంగా దివ్యాంగులైతే రూ.3.62లక్షలు, సాధారణ మరణానికి రూ.30 వేలు చెల్లిస్తున్నారు. ఆపదకు గురై బీమా పొందే అర్హత కలిగిన వారికి విషయం తెలిసిన వెంటనే ఒక ట్రెండు రోజుల్లోగా ప్రాథమిక సాయం కింద రూ.ఐదు వేలు ఇంటికి తీసుకెళ్లి ఇస్తున్నారు. ప్రమాద మరణం బీమా 18 నుంచి 69 ఏళ్ల లోపు ఉన్నవారికి, సాధారణ మరణం జరిగితే 18 నుంచి 58 ఏళ్ల లోపు ఉన్నవారికి వర్తిస్తుంది.

జిల్లాలో పరిస్థితి

బీమాలో ఉన్నవారు: 12,95,532
సాధారణ మరణాలు:3,703
ప్రమాద మరణాలు: 451
పూర్తి దివ్యాంగులు: 15
సాధారణ మరణాల్లో లబ్ధిపొందినవారు: 3,295
లబ్ధి పొందిన మొత్తం: రూ.9,88,50,000
ప్రమాద మరణాల్లో లబ్ధిపొందినవారు: 182
లబ్ధి పొందిన మొత్తం: 9,10,00,000

సాయం పెంచే యోచనలో ప్రభుత్వం...

'చంద్రన్నబీమా' అనేది పేదలకు వరం లాంటిది. గత ఏడాది ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు నమోదులో లేకపోయినా బీమా వర్తించేలా చేశారు. నమోదు పూర్తిచేశారు. తర్వాత కొత్తగా చేర్పులు లేవు. అర్హత ఉండి మిగిలిపోయిన అర్హులకు తాజాగా అవకాశం కల్పించనున్నారు. ప్రస్తుతం అందిస్తున్న పరిహారం స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సాధారణ మరణానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.30వేల సాయాన్ని రూ.2 లక్షలకు పెంచింది. ఈ పెంపుదల అక్టోబర్ రెండు నుంచి అమలుకానుంది. త్వరలోనే ఇందుకు సంబంధించి ఆదేశాలు వచ్చే అవకాశం ఉంది.

45 వేలమందికి అవకాశం

చంద్రన్నబీమాలో మరోసారి సర్వే ద్వారా చేర్పులకు అవకాశం కల్పిస్తున్నారు. ప్రధాన మండలాల్లో వేలాది మందికి అవకాశం కలుగుతుంది. జిల్లాలో సుమారు 45వేల మంది అర్హులు నమోదు కాకుండా ఉంటారని అంచనా వేస్తున్నాం. గడిచిన ఏడాది కాలంలో వేలాది మందికి బీమా పరిహారం దక్కింది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.

జి.సీతారామయ్య, డీపీఎం, వెలుగు (డీఆర్‌డీఏ)

అంతా... అడ్డగోలు!

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చులకు సరిపడా నగదును చేతిలో పెట్టేస్తే చాలు.. కోరుకున్న ప్రాంతానికి వెళ్లి ఎంచక్కా విధులు నిర్వహించుకోవచ్చు. ఇదీ జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏళ్ల తరబడి సాగుతున్న డిప్యూటేషన్ల పర్వం. 'ఈ శాఖలో డిప్యూటేషన్లు రద్దు చేస్తున్నాం. కేటాయించిన ప్రాంతాల్లోనే ఉద్యోగులు విధులు నిర్వహించాల'ని కొద్దినెలల కిందట వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పూనం మాలకొండయ్య ఆదేశాలు జారీచేశారు. అత్యవసర పరిస్థితిలో అదనంగా సేవలు అవసరమనుకుంటే ఉన్నత అధికారులకు సంబంధిత ఫైల్‌ను పంపి డిప్యూటేషన్ల కోసం అనుమతి పొందాలంటూ ఆదేశాల్లో పేర్కొన్నారు. కానీ ఈ నిబంధనలేవీ జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో వర్తించడంలేదు. డిప్యూటేషన్‌పై సుమారు 350 మంది ఉద్యోగులు ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్నారు. గత డీఎంహెచ్‌వోలు గీతాంజలి, శ్యామల హయాంలో వేసిన డిప్యూటేషన్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. పీహెచ్‌సీల్లో సేవలందించాల్సిన వారు రాజకీయ సిఫారసులతో జిల్లా కేంద్రంలో డిప్యూటేషన్ పొంది చక్రం తిప్పుతున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి సిఫార్సు లేఖను సంపాదించి ఆపై డీఎంహెచ్‌వో వెన్నంటే ఉండే వ్యక్తికి కొంతమొత్తం ముట్టజెబుతున్నారనే విమర్శలున్నాయి. నిబంధనల ప్రకారం అత్యవసర సమయంలో ఇతర పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించుకోవచ్చు. కానీ ఈ నిబంధనను సాకుగా చూపించి అవసరం లేకున్నా అడ్డగోలుగా డిప్యూటేషన్ల పర్వం సాగుతోంది. పీహెచ్‌సీల్లో సేవలను పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం జిల్లాకేంద్రంలో మకాం వేస్తున్నారు. దీంతో రోగులకు అరకొర సేవలందుతున్నాయి. రెండు నెలల కిందట వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులకు సాధారణ బదిలీలు అయ్యాయి. ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోయిన వారిని బదిలీ చేశారు. కానీ ఆ తర్వాత కొద్దిరోజులకే డిప్యూటేషన్‌పై కోరుకున్న ప్రాంతానికి కొంతమంది వెళ్లిపోయారు. మరికొంతమంది డిప్యూటేషన్‌పై ఆర్డరు పొందేందుకు రంగం సిద్ధమైనా కలెక్టర్ ధనంజయరెడ్డి ఆదేశాలతో ఆ ప్రక్రియకు బ్రేక్ పడింది.

డిప్యూటేషన్లు నిర్వహించడంలేదు

జిల్లా వైద్యఆరోగ్యశాఖలో గత డీఎంహెచ్ఓ హయాంలో జరిగిన డిప్యూటేషన్‌లే ఉన్నాయి. నిబంధనల ప్రకారం ముగ్గురి.. నలుగురికి డిప్యూటేషన్ల ఉత్తర్వులు ఇచ్చి ఉండొచ్చు. అయినా ప్రస్తుతం కలెక్టర్ డిప్యూటేషన్ ప్రక్రియను నిలిపివేశారు. గతంలో డిప్యూటేషన్ పొందినవారి ఉత్తర్వులు రద్దుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

డా. సనపల తిరుపతిరావు, డీఎంహెచ్ఓ

జిల్లాలో డిప్యూటేషన్లు ఇలా..

ప్రతి పీహెచ్‌సీ నుంచి కనీసం ముగ్గురు ఉద్యోగులు డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతాల్లో సేవలందిస్తున్నారు. జి.సిగడాం పీహెచ్‌సీలో కమ్యూనిటీ హెల్త్ అధికారి శివప్రసాద్ గత డీఎంహెచ్ఓ రెడ్డి శ్యామల హయాంలో డిప్యూటేషన్‌పై జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో సీసీగా చేరారు. ఇప్పటికీ ఆ స్థానంలో కొనసాగుతున్నారు. దీంతో జి.సిగడాంలో వ్యాక్సినేషన్, స్కూల్ హెల్త్, క్రిందిస్థాయి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా? లేదా అన్నది పరిశీలించేవారు లేరు. నిబంధనల ప్రకారం సీహెచ్ఓ ఇవన్నీ పర్యవేక్షించాలి. డీఎంహెచ్ఓ వద్ద సీసీగా ఓ గెజిటెడ్ అధికారి ఉండాల్సిన పనిలేదు. ఓ ఎల్‌డీసీ లేదా స్టెనో సీసీగా కొనసాగవచ్చు. కానీ ఈయన తన పలుకుబడితో ఎంచక్కా కొనసాగుతున్నారు.

● హిరమండలంలో హెల్త్‌ఎడ్యుకేటర్‌గా విధులు నిర్వహించాల్సిన ఓ మహిళా ఉద్యోగి డిప్యూటేషన్‌పై బాతువ పీహెచ్‌సీలో కొనసాగుతున్నారు. ● ఇచ్ఛాపురం పీహెచ్‌సీకి చెందిన ఓ మహిళా సీహెచ్ఓ.. తనకు అనుకూలంగా ఉండే ప్రాంతమైన బొద్దాం డిప్యూటేషన్‌పై వెళ్లిపోయారు. శ్రీకాకుళంలో విధులు నిర్వహించాల్సిన హెల్త్‌విజిటర్ పొగిరి పీహెచ్‌సీకి డిప్యూటేషన్‌పై వెళ్లారు. మరో హెచ్‌వీ వంగర నుంచి హిరమండలంలో తొర్లంగి ప్రాంతానికి డిప్యూటేషన్ చేయించుకున్నారను. నిబంధనల ప్రకారం ఆర్సీహెచ్-2లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను ఆ ప్రాంతం నుంచి కదలించకూడదు. కానీ వీరి నుంచి కొంత మొత్తం తీసుకుని కోరిన ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై పంపారని ఆరోపణలున్నాయి. ● ఆర్సీహెచ్-2లో బారువ పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఓ ఏఎన్ఎం శ్రీకాకుళం సమీపంలో ఉన్న సింగుపురం పీహెచ్‌సీకి డిప్యూటేషన్‌పై వచ్చేశారు. అక్కపల్లిలో విధులు నిర్వహించాల్సిన ఎమ్పీహెచ్‌ఈఓ తొగరాం ప్రాంతానికి వచ్చేశారు. లావేరు హెల్త్‌అసిస్టెంట్ వంజంగిలో విధులు నిర్వహిస్తున్నారు. సైరిగాంలో ఉద్యోగం చేయాల్సిన హెల్త్‌అసిస్టెంట్ బైదులాపురంలో విధులు చేపడుతున్నారు. దీంతో పీహెచ్‌సీల పరిధిలో ప్రజలకు సక్రమంగా సేవలు అందడంలేదు. దీనిపై కలెక్టర్ ధనంజయరెడ్డి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించాలని కొందరు అభిప్రాయపడుతున్నారు.

తప్పని.. తిప్పలు

(మొదటి పేజీ తరువాయి)

రేగుతోంది. 2015-16 ఏడాదికి సంబంధించి జిల్లాలో 11 కరువు మండలాలు గుర్తించారు. ఇందులో తొమ్మిది మండలాల రైతులకు ఇప్పటికే సాయం అందించారు. గార, ఆమదాలవలస మండలాలకు మాత్రం వివిధ కుంటిసాకులు చూపుతూ మొండిచేయి చూపారు. ఆమదాలవలస మండలంలో 670 మంది రైతులకుగాను రూ.30 లక్షలు, గార మండలానికి సంబంధించి రూ.25 లక్షల కరువు పరిహారం అందించాల్సి ఉంది. ఈ రెండు మండలాల రైతుల జాబితా సిద్ధం చేసిన వ్యవసాయశాఖ సబ్‌ట్రెజరీకి పంపింది. ఆన్‌లైన్ ద్వారా సకాలంలో రైతులు ఖాతాలో పరిహారం నగదు జమచేయకపోవటంతో టోకెన్ కాలపరిమితి ముగిసి సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దీనికి రైతుల ఖాతా నంబర్లు తప్పు పడడం వల్లే నిధులు జమకావడం లేదని సబ్‌ట్రెజరీ అధికారులు చెబుతున్నారు. కానీ అటువంటిదేమీ లేదని...సమగ్ర వివరాలు అందించామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ కొంతమంది సబ్‌ట్రెజరీ సిబ్బంది డబ్బులు అడిగారని.. ఇవ్వకపోవడంతోనే జాప్యం చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై రైతుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పరిహారాన్ని అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉత్తమ వినాయక ప్రతిమలకు పురస్కారాలు

ఇచ్ఛాపురం : పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలకు ఏటా అందించే ఉత్తమ వినాయక విగ్రహా పురష్కారం ఈ ఏడాది కూడా అందించనున్నామని మండల వినియోగదారుల సంఘ ప్రతినిధి జానికిరామయ్యపాత్రో, ప్రధానకార్యదర్శి దేవేంద్ర బెహరా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైవిధ్యమైన విగ్రహాలు, కళాత్మకమైన మండపాలను గుర్తించి ప్రజల అభిప్రాయం మేరకు ఎంపిక చేసి నవరాత్రుల చివరి రోజున పురస్కారాలు అందిస్తామని వారు తెలిపారు. మండపాల ఏర్పాటు, కూర్పు, పూజాది కార్యక్రమాలు, క్రమశిక్షణ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటామని వారు అన్నారు.

చెట్లతోనే మానవ మనుగడ


మొక్కలు నాటుతున్న మాజీ ఎంపీ కృపారాణి

బెజ్జిపుట్టుగ (కవిటి రూరల్) : చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మాజీ ఎంపీ కిల్లి కృపారాణి అన్నారు. మండలం బెజ్జిపుట్టుగలో ది ఫోరం ఫర్ బెటర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 1098 గ్రామ పంచాయతీల్లో ఈ సంస్థ ద్వారా లక్ష మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుండటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు సైన్యంలా కదలాలని ఆమె పిలుపునిచ్చారు. మొక్కలతోనే వాతావరణ సమతుల్యం సాధ్యమని ఆమె తెలిపారు. అనంతరం బార్లవీధిలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు దుర్గాప్రసాద్ కృపారాణి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎం.కృష్ణారావు, నాగభూషణ్, అబ్బాయి, రామ్మూర్తి, అప్పలరాజు, మోహనరావు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ


చంద్రన్న బీమా అందిస్తున్న ఎంపీపీ

ఇచ్ఛాపురం రూరల్ : చంద్రన్న బీమా పేదలకు వరమని ఎంపీపీ దక్కడ ఢిల్లీరావు అన్నారు. మండలం పాయితారిలో లోపింటి కామరాజు మృతి చెందడంతో అతని భార్య కళావతికి తక్షణ సాయం కింద రూ. 5వేలు గతంలో అందజేయగా, మిగతా రూ. 4.97 లక్షల చెక్కును ఆదివారం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏ.లింగరాజు, మండల జన్మభూమిక కమిటి సభ్యులు, ఏఎంసీ ఛైర్మన్ ఎస్.సహదేవు రెడ్డి, ఎల్.పద్మనాభం, ఎల్.దీనబంద్ తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక భవనానికి నిధులు మంజూరు చేయండి'

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధిలోని గుడియా కులస్థులు సమావేశాలు నిర్వహించేందుకు సామాజిక భవన నిర్మాణానికి స్థలంతో పాటు నిధులు కేటాయించాలని ఆ సంఘ సభ్యులు బెహరా కృష్ణసాహు కోరారు. స్థానిక రత్తకన్నలో గుడియా కులస్థుల సర్వసభ్య సమావేశంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సామాజికంగా, ఆర్థికంగా బాగా వెనుకబడి ఉన్న గుడియా కులస్తులకు ఉపాధి కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వీరి కులదైవమైన వినాయకునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు త్రినాధసాహు, పురుషోత్తం సాహు, అభిమన్యు, భగవాన్, మోహన్‌లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కులపెద్ద

ఘనంగా కుంకుమ పూజలు


జగతిలో కుంకుమపూజలు నిర్వమిస్తున్న దృశ్యం


దిగువవీధిలో పూజలు చేస్తున్న మహిళలు


దల్లివీధిలో పూజలు చేస్తున్న మహిళలు

ఇచ్ఛాపురం రూరల్ : మండలం ఈదుపురంలో దల్లివీధి, దిగువవీధిలో చవితి మూడు రోజైన ఆదివారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేవారు. ఆనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎన్.ప్రసాద్, కూర్మారావు, నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

కవిటి : మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జగతి పెద్దవీధిలో ప్రధాన అర్చకులు బి.రాజేష్ స్వామి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు ఆదివారం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. వినాయక లడ్డూ వేలం వేయగా లక్ష్మణమూర్తి రూ.13,100/-కు దక్కించుకున్నాడు.

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురంలోని ప్రభుత్వాసుపత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు ఆదివారం నిర్వహించారు. సూర్యా లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద కుంకుమార్చనలు చేశారు.

ఆకట్టుకుంటున్న ఇస్కాన్ టెంపుల్ సెట్


జింకిభద్రలో థర్మాకోల్‌తో ఏర్పాటుచేసిన ఇస్కాన్ టెంపుల్

సోంపేట/కవిటి : వాడవాడల్లో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. జింకిభద్రలో థర్మాకోల్‌తో చేసిన ఇస్కాన్ టెంపుల్ సెట్ ప్రజలను ఆకర్షిస్తోంది. వీటిని చూసేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. అలాగే స్థానిక గాంధీ మండపం వద్ద సింహాద్రి అప్పన్న ఆకారంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడుని చూసేందుకు భక్తులు క్యూ కడుతున్నారు. కవిటి మండలం బెహర వీధిలో నిలిపిన శిర్డీసాయిపై వినాయక విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటోంది. వినాయక మండపాలు విద్యుత్ అలంకరణలు, వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి


మదర్ థెరిస్సా విగ్రహానికి పూల మాలలు వేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో యువసూర్య చార్టిబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం.రాంబాబు ఆధ్యర్యంలో మదర్ థెరిస్సా వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మదర్‌థెరిస్సా అడుగుజాడల్లో నడవాలని, ఆమెను అదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రత్తకన్నలో పేదలకు బియ్యం, చీరలు అందజేసారు.

'థెరిస్సా' విగ్రహ ఆవిష్కరణ..

మండలం బుడ్డెపుపేట యువసూర్యా చార్టిబుల్ ట్రస్ట్ చైర్మన్ మదర్ థెర్సి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆమె జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం 40మంది పేదలకు బియ్యం, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తులసీరావు, ఎస్ ప్రేం, సోమేష్, నరేష్, తులసీ, నీలాపు శ్రీనువాసరెడ్డి, పద్మనాభం, రామారావు, గ్రామస్థులు భవానీ ప్రసాద్, వెంకటపతి, రామారావు, నూకయ్య, మోహన్, వాసు పాల్గొన్నారు.

బెంకిలి (సోంపేట) : మండలం బెంకిలిలో స్థానిక యువజన సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా సేవలను కొనియాడారు. పాఠశాలలో పనిచేసి బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లిన ఉపాధ్యాయురాలు లక్ష్మికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి.మోహనరావు, టి.షణ్ముఖరావు, పి.హరి, ప్రేమానంద్, హెచ్ఎం బి.బాబూరావులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయురాలు లక్ష్మికి సన్మానిస్తున్న యువజనసంఘం

నందిగాం పాత బ్యాంకువీధిలో అన్న సమారాధన

నందిగాం : నందిగాం పాతబ్యాంకు వీధిలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపం వద్ద ఆదివారం ఉత్సవ కమిటీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టింది. సుమారు 1500మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం మండపంలో గణనాథుడికి పురోహితుడు ఎం.రమేష్‌శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైద్య సమాచారం

కంచిలి: ఎంఎస్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలో సోమవారం ముండ్ల, జాడుపుడి, నారాయణపురం, జక్కర గ్రామాల్లో 104 సేవలు అందిస్తున్నట్టు వైద్య అధికారులు సమాచారం అదించారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 28న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 29న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 30న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీప్రతినిధులు తెలిపారు.

● సిద్దబైరవి గ్యాస్ ఏజన్సీ ద్వారా మండలంలో డొంకూరు, కేశుపురం, సన్యాసిపుట్టుగతో పాటు కవిటి మండలంలో కవిటి, బెలగాం, జాడుపూడి గ్రామాల్లో సోమవారం గ్యాస్ సరఫరా చే యనున్నట్టు ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. జయ జానకి నాయక
శివ...... విఐపీ-2

ఇచ్ఛాపురం
పూర్ణ ... దువ్వాడ జగన్నాథం
శ్రీమణికంఠ.. నిన్నుకోరి

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

గ్రంథాలయ మాజీ అధికారి వెంకటసుబ్బారావు మృతి

పాత శ్రీకాకుళం: గ్రంథాలయ మాజీ అధికారి నటుకుల వెంకట సుబ్బారావు (82) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. గ్రంథాలయ అధికారిగా జిల్లా ప్రజలకు ఆయన సుపరిచితులు. దివంగత ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డికి అత్యంత సన్నిహితులు. ఈయన కుమారుడు నటుకుల మోహన్ రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. వెంకట సుబ్బారావు మృతిపై నగర ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.





విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

సింగుపురం(శ్రీకాకుళం రూరల్): గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి కుంటిపడిందని....మూడేళ్లుగా ఎమ్మెల్యే లక్ష్మీదేవి గ్రామాలను అభివృ ద్ధి చేస్తుంటే సహకరించాల్సింది పోయి అడ్డుకోవడం తగదని తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు సింతు హిమగిరి విమర్శించారు. ఆదివారం మండలం టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మామిడివలస(బగ్గువానిపేట)కు రూ.90 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. సహకరించాల్సిన ప్రతిపక్ష పార్టీ నాయకులు అడ్డుతగిలే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని హితవు పలికారు. లేకుంటే ప్రజల్లో చులకనవుతారన్నారు. విలేఖర్ల సమావేశంలో కుంచాల ఆదినారాయణ, సాధు భాస్కరరావు, పంచిరెడ్డి రమణ, మెయిల కృష్ణ తదితరులున్నార

వాకలవలసలో భారీ అన్నసమారాధన

బెహర మనోవికాస కేంద్రానికి యువత చేయూత

వాకలవ లస(శ్రీకాకుళం రూరల్) : వాకలవలసలో సాయిగణేష యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం భారీ ఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు. సుమారు 3 వేల మంది భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. బెహర మనోవికాస్ కేంద్రానికి చెందిన సుమారు 40 మంది చిన్నారులకు అన్నదానంతో నూతన దుస్తులు అందించారు. మనోవికాస కేంద్రానికి బియ్యాన్ని అందజేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. యువకులు తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ అభినందిస్తున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భోజనం చేస్తున్న మనో వికాస కేంద్రం చిన్నారులు

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553



హోమం చేస్తున్న దృశ్యం

బైరినాగులపేటలో..

లక్ష్మీగణపతి హోమం

బైరినాగులపేట(శ్రీకాకుళం రూరల్) : సింగుపురం పంచాయతీ బైరినాగులపేటలో గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆదివారం లక్ష్మీగణపతి హోమాన్ని నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని కోరుతూ నాగభైరవస్వామి కమిటీ సభ్యులు భారీ క్రతువును చేపట్టారు. గ్రామ పురోహితులు పెంటా నారాయణమూర్తిశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా హోమాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు.



సామూహిక పూజల్లో దంపతులు

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆమదాలవలస: పురపాలక సంఘం పరిధి బీఆర్ నగర్‌లో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదివారం పేకాట ఆడుతున్న పదిమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వై.గోవింద రావు, జి.నాగా శ్రీనివాసరావు, పి.వెంకట రమణ, బి.రాజేష్, కె.బాల సుందర్‌రావు, ఎస్.ప్రసాద్, కె.రాజారమేష్, బి.నాగేశ్వరరావు, బి.శ్రీనివా సరావు, అల్లం శెట్టి మోహన్ నాగేశ్వరరావులను ఆదుపులోకి తీసుకు ని వారి వద్దనుంచి రూ.25,115 నగదుతో పాటు పది సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ వాసుదేవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నారాయణపురం ఆనకట్ట వద్ద నీటి ప్రవాహం

నారాయణపురం వద్ద పెరిగిన నీటి ప్రవాహం

బూర్జ: అడపా దడపా కురుస్తున్న వర్షాలతో నాగావళి నదిలో నీరు పుష్కలంగా ప్రవహిస్తోంది. దీంతో నారాయణపురం ఆనకట్ట వద్ద నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటు నాగావళి నదిలో నీటిమట్టం పెరగడంతో నాగావళి ఎడమ కాలువ ద్వారా నీటిని కిందకు విడిచిపెడుతున్నారు. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో తమ పంటపొలాలు ముంపునకు గురవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆర్టీసీకి పార్సిల్ సేవల నిర్వహణ

డిపో కార్యాలయంలో సేవలు ప్రారంభం

శివాజినగర్(పలాస): ఆర్టీసీ,ఏఎన్ఎల్ పార్సిల్ సర్వీసుతో ఉన్న ఒప్పందం ముగిసిందని, ఇక నుంచి పార్సిల్ సేవలన్నీ సంస్థే నిర్వహిస్తుందని ఆర్టీసీ పలాస డిపో మేనేజర్ పి.శివకుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక శివాజీనగర్ కాంప్లెక్స్ ఆవరణలో ఆర్టీసీ పార్సిల్ కార్యాలయాన్ని డీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మిగిలిన పార్సిల్ సర్వీసులు కన్నా ఆర్టీసీ పార్సిల్ తక్కువ ధరకే సరకులు రవాణా చేయనున్నట్లు తెలిపారు.వ్యాపారులకు పూర్తి భద్రతతో పాటు సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చనున్నట్లు చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి పార్సిల్ సర్వీసుతో భర్తీ చేయడానికి తాము తీవ్ర కృషి చేస్తామన్నారు. కార్యక్రమలో ఏడీఎం వి.రమేష్ పాల్గొన్నారు.

సముద్రంలో యువకుడి గల్లంతు

● విహార యాత్రలో విషాదం

● పెద్దగనగళ్లపేట వద్ద ఘటన

శ్రీకాకుళం రూరల్: లెప్రసీ కాలనీకి చెందిన దాసరి అప్పలరాజు (25) అనే యువకుడు ఆదివారం సాయంత్రం సముద్రంలో గల్లంతయ్యాడు. కాలనీలోని నాలుగు కుటుంబాలు కలిసి పెద్దగణగళ్లపేటలోని సముద్రతీరానికి విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం భోజనం అనంతరం ఆటపాటలతో గడిపారు. సాయంత్రం సముద్రంలో ఈతకు దిగగా...అప్పలరాజు అలలతో కొట్టుకుపోయాడు. అప్పలరాజుకు భార్య రాజోలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తీరంలో ఆయన ఆచూకీ కోసం గ్రామస్థులు, కుటుంబసభ్యులు గాలిస్తున్నారు. భార్య రాజోలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో నవరాత్రుల సందడి

అంపోలు(గార) : మండలంలో గణేష్ నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామాల్లో పోటాపోటీగా ఏర్పాటుచేసిన మండపాల వద్ద ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కె.మత్స్యలేశం(పోర్టు కళింగపట్నం)లో అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. కళింగపట్నం, వమరవెల్లి, గార, శాలిహుండం, అంబళ్లవలస, పూసర్లపాడు, బూరవెల్లి, ముద్దపువానిపేట, కుమ్మరిపేట, తూలుగు, శ్రీకూర్మం, అంపోలు, సతివాడ, దీపావళి, అంబటివానిపేట, వాడాడలో నవరాత్రుల సందడి నెలకొంది. గార మూడురోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన భారీ విగ్రహం వద్ద సర్పంచ్ బడగల వెంకటప్పారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పీస వెంకటరమణమూర్తి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కొంక్యాన రమణమూర్తి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోలీసుల అదుపులో నకిలి విలేఖరి

రణస్థలం: రణస్థలం మండల కేంద్రంలో షాపుల వద్ద బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేఖరిని జేఆర్‌పురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాను విలేఖరినని బెదిరిస్తూ షాపుల వద్ద వసూళ్లకు పాల్పడుతుండగా.. స్థానిక విలేఖర్లు పోలీసులకు సమాచారమందించారు. సదరు విలేఖరి వద్ద ఎటువంటి గుర్తింపుకార్డు లేదు. యాజమాన్య వివరాలు చెప్పకపోవడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నకిలి విలేఖరికి లావేరు మండలంలోని వేణుగోపాలపురంగా తెలుస్తోంది.

ఒకే కాన్పులో రెండు దూడలు జననం

సారవకోట: మండలంలోని కిన్నెరవాడ గ్రామంలో బైరి జోగులు కు చెందిన ఆవు ఆదివారం ఒకే కాన్పులో రెండు దూడలు ఈనింది. అందులో ఒక టి ఆడ, ఒకటి మగ దూడ కావడం విశేషం. వాటికి గోపాలమిత్ర పాల అచ్చయ్య సపర్యలు చేశారు. ప్రతి ఒక్కరూ ఈ రెండు దూడలను చూసి అబ్బురపడ్డారు.



ఒకే కాన్పులో జన్మించిన రెండు దూడలు

కూర్మనాథుడి సన్నిధిలో ఇస్కాన్ భక్తులు

గోత్రనామాలతో పూజలు నిర్వహించిన అర్చకులు

శ్రీకూర్మం(గార) : శ్రీకూర్మక్షేత్రాన్ని ఆదివారం ఉదయం సినీహాస్యనటులు కళ్లు చిదంబరం కుమారుడు సుబ్రహ్మణ్యం దంపతులు, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ అధికారి (ఇస్కాన్ భక్తులు) దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. లక్ష్మీతాయారు సన్నిధి, తాబేళ్లపార్కు, దశావతారాల పార్కును దర్శించుకున్నారు. ఆలయ చరిత్ర, విశిష్టత గురించి అర్చకులు దాసుబాబు వారికి వివరించారు. వీరితో పాటు శ్రీకూర్మం సర్పంచ్ బరాటం రామశేషు వారి వెంట ఉన్నారు



ఆలయ విశిష్టత గురించి వివరిస్తున్న అర్చకులు

తులసమ్మకు విశేష పూజలు

ఇచ్ఛాపురం రూరల్ : మండలం లొద్దపుట్టి కూడలిలో వెలసిన ధనరాజు తులసమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచే ప్రత్యేక పూజలు చేశారు. పరిసర ప్రాంతాల భక్తులతో పాటు ఒడిశా గ్రామాల ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి రూపమైన గజముద్దలతో గ్రామంలో ఊరేగించారు.


తులసమ్మకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


ప్రకాశ్ దంపతులను మెమొంటోను అందజేస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలపై అవగాహన

కవిటి రూరల్ : టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటికి టీడీపీ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని టీడీపీ సీనియర్ నేత, ఆంధ్రాబ్యాంక్ మాజీ డైరెక్టర్ బెందాళం ప్రకాశ్ అన్నారు. మండలం బెజ్జిపుట్టుగలో దేశంనాయకులతో సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అశోక్ సహాయంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచే కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. దీంతో కిడ్నీ బాధిత ప్రాంతాలకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మండల కమిటీల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టీడీపీ హయాంలోనే ఉద్దానంలో డయాలసిస్ కేంద్రాలు, పింఛన్లు, కుప్పం తరహాలో వాటర్ ప్రాజెక్టులు, కిడ్నీ వ్యాధిపై రీసెర్చ్‌సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం బార్లవీధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రకాశ్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బెందాళం రమేష్, ఏఎంసీ ఛైర్మన్ రమణ, ది ఫోరం ఫర్ బెటర్ శ్రీకాకుళం అధ్యక్షుడు అర్చన దుర్గాప్రసాద్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పొందల కృష్ణారావు, సర్పంచ్ ఎం.కృష్ణారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'మోడల్ స్కూల్' విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం


పార్శిల్ సర్వీస్ కౌంటర్ ప్రారంభిస్తున్న ఆర్టీసీ డీఎం

ఇచ్ఛాపురం : పురుషోత్తపురం పుష్పగిరి కొండ వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి రోజూ రెండుసార్లు ఆర్టీసీ బస్సును నడుపుతున్నట్టు పలాస డీఎం పి.శివకుమార్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్‌ను ఆయన ఆదివారం పరిశీలించారు. ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీస్‌ను రద్దు చేసిన నూతనంగా ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పార్శిల్ సర్వీస్ కార్యాలయం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తెలుపు కార్డు హోల్డర్స్‌కు వనతి కార్డ్ రూ.100లకే కల్పిస్తున్నామని, కుటుంబ సభ్యుల మొత్తానికి 10శాతం వరకు డిసౌంట్‌తో పాటు రూ. లక్ష ప్రమాద బీమా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ దివాకర్ పాల్గొన్నారు.

ఎత్తి పోతల ద్వారా సాగునీరు విడుదల


ఇచ్ఛాపురం రూరల్ : మండలం ఈదుపురం ఎత్తిపోతల పథకం ద్వారా ఏఎంసీ ఛైర్మన్ సాడి సహదేవురెడ్డి ఆధ్వర్యంలో సాగునీటిని ఆదివారం విడుదల చేశారు. దీని వల్ల కొఠారి, ఈదుపురం, పూర్ణాటకం, ధర్మపురం, పత్రిపుట్టుగ రైతులకు లాభం చేకూరనుందని ఆయన తెలిపారు. ఆయా గ్రామాలోని సుమారు ఎనిమిదివందల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.భీమారెడ్డి, డి.దేవరాజు, కె.యాదవరావు, జి.ఆది, కె.గోపాల్, ఏ.సింహాద్రి, ఈ.గంగయ్యలు పాల్గొన్నారు.


నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

నర(డ)కయాతన...

- అధ్వానంగా గ్రామీణ రహదారులు
- బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇక్కట్లు
- పట్టించుకోని పాలకులు, అధికారులు


కపాసుకుద్ది సమీపంలో గోతుల మయమైన రోడ్డు


బైరడ్లపుట్టుగ వద్ద పూర్తిగా పాడైన రోడ్డు

కవిటి రూరల్ : ఏ గ్రామం చూసినా ఏమున్నది గర్వకారణం... ఒకవైపు శిథిలావస్థకు చేరుకున్న రహదారులు.. మరోవైపు పారిశుధ్య లోపం... కనీస సౌకర్యాలు లేని మారుమూల గ్రామాల తప్పా. ఇందుకు నిదర్శనమే కవిటి రూరల్ మండలంలోని మూరుమూల గ్రామాల దుస్థితి. కనీస మౌలిక వసతులకు నోచుకోక... బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. దీనికి తోడు శిథిలావస్థకు చేరుకున్న రోడ్లతో వాహనచోదకులు నరకయాతన అనుభవిస్తున్నారు. మారుమూల గ్రామాలకు సైతం రహదారులు, బస్సు సౌకర్యం కల్పిస్తున్నామంటున్న పాలకుల హామీలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి తప్పా.. పనులు జరగడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మండలంలోని కపాసుకుద్ది, నెలవంక, సీమూరు, బైరెడ్లపుట్టుగ, కొత్తపాలెం, కర్రివానిపాలెం, బట్టివానిపాలెం, పీకెపాలెం, ఇద్దికర్రివానిపాలెం గ్రామాలకు వెళ్లే రహదారులు మరమ్మతులకు గురయ్యాయి. రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువును తలపిస్తున్నాయి. ఈ రహదారి గుండానే నిత్యం మండల కేంద్రానికి వందల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. చికటి పడితే చాలా ఈ రోడ్డుపై వెళ్లేందుకు పాదచారులు, వాహనచోదకులు భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయబ్రాంతులకు గురవుతున్నారు. దీనికి తోడు ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేటచేసిన చేపలను విక్రయించేందుకు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోందని, ఎప్పటికప్పుడు ప్రమాదాల బారిన పడుతున్నామని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్లు మరమ్మతులు చేయడంతో పాటు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్లు నిర్మించాలి...



మా గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. చిన్నపాటి వర్షానికే గోతుల్లో నీరు చేరి చెరువును తలపిస్తున్నాయి. చీకటిలో గోతులు కనిపించక వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

-సూర్ని కూర్మయ్య, చిన్నకర్రివానిపాలెం


పాలెం వద్ద శిథిలావస్థకు చేరుకున్న రోడ్డు

మేలు చేసిన వారవుతారు...



రోజు కళాశాలకు వెళ్లేందుకు బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇవి కూడా సాయంత్రం అయితే అందుబాటులో ఉండడం లేదు. కాలినడకన ఇంటికి వెళ్లాల్సి వస్తోంది. దీనికి తోడు రోడ్లన్నీ శిథిలాస్థకు చేరుకున్నాయి. అధికారులు మా సమస్య గుర్తించి పరిష్కరిస్తే ఎంతో మేలు చేసిన వారవుతారు.

- బడె సుధ, ఇంటర్ విద్యార్థిని, కపాసుకుద్ది

బస్సు సౌకర్యం కల్పిచండి..



మా గ్రామానికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మండల కేంద్రానికి వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించక తప్పదు. దీంతో ఎప్పటికప్పుడు ప్రమాదాల బారిన పడుతున్నాం. పలుమార్లు పాలకుల వద్ద విన్నవించుకున్నా ఫలితం లేకుండాపోయింది.

-పుణ్యావతి, కపాసుకుద్ది

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
డి.రామ్మోహన్ రావు 9492726038
ఎంపీడీవో
సీహెచ్ శ్రీనివాసరెడ్డి 8790007115
ఈవోపీఆర్‌డీ
పి.వసంతకుమారి 7382242950
ఎంఈవో(ఇంజినీరింగ్)
ప్రవీణ్ కుమార్ 9914334858
ఎంఈవో(ఎడ్యుకేషన్)
ఉదయభాస్కర్ 7680070739
ఏఈ (హౌసింగ్)
దుర్గాప్రసాద్ 7093930230
ఏఈ (విద్యుత్‌శాఖ)
పి.దుర్గాప్రసాద్ 9440812437
ఏఈ (ఇరిగేషన్)
పాణిగ్రాహీ 8985236846
ఏవో (వ్యవసాయం)
పి.కిరణ్‌వాణి 9908777355
ఏవో (ఉద్యానవనశాఖ)
లలితాకుమారి 9666241308
పశు వైద్యాధికారి
బి.శ్రీకాంత్ 7680815777
ఏఈ (తాగునీటిశాఖ)
మురళీ కిషోర్ 7702113335
ఏపీవో (ఎన్‌ఆర్‌జీఎస్)
వాసునాయుడు 7093875995
ఏపీఎం (వెలుగు)
పి.కూర్మారావు 8008803911
సబ్ ఇన్‌స్పెక్టర్
ఎం.వేణుగోపాలరావు 9440795840

- కంచిలి

ఘనంగా వినాయకుని నిమజ్జనం

సోంపేట : వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి మూడు రోజల సందర్భంగా అనేక వీధిల్లోని వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో నిమనం చేశారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు వేసుకొని నృత్యాలు చేశారు. మహిళలు కూడా ఈ నిమజ్జనంలో హుషారుగా పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణ పరిధిలోని వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. స్థానిక మేదర వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గల రెండు వినాయక విగ్రహాలను భారీ ఊరేగింపు మధ్య పురవీధుల్లో ఊరేగిస్తూ బాహుదానదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఉత్సాహంగా యువకులు పాల్గొన్నారు.


సోంపేటలో.. వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం


ఇచ్ఛాపురంలో.. వినాయక విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో
సాధించే
విజయం కంటే..
సత్యంతో సాధించే
పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావి కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :

1. [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. ఖాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



వ్యాస రచన పోటీల్లో సాయి ప్రియాంక ప్రతిభ


సాయి ప్రియాంక

ఆమదాలవలస: పురపాలక సంఘ పరిధి 17వవార్డు పూజారి పేట వినాయక చవితి ఉత్సవాల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో సువ్వారి సాయి ప్రియాంక ప్రథమ స్థానం సాధించింది. ప్రియాంకకు ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ర్యాంకర్ బెహర శ్రావణ్ చేతుల మీదుగా ఆదివారం బహుమతి అందించారు. ఈమె భవిత మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ప్రియాంకకు పాఠశాల యాజమాన్యం ఎస్.మురళీధర్, ఎస్.సునీతతో పాటు ప్రధానోపాధ్యాయురాలు బి.మీనాక్షి అభినందనలు తెలిపారు.

ఆర్వీఎం ఉద్యోగుల భవిష్యత్‌కు భరోసా

● జీతాలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం
● ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



పొందూరు మండల వనరుల కేంద్రం

పొందూరు: ఆర్వీఎం ఆధ్వర్యంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఊరట లభించింది. రాష్ట్ర ప్రభుత్వం వారి జీతాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆర్వీఎంలో భాగంగా కేజీబీవీలో ప్రత్యేకాధికారులు, సీఆర్టీలు, ఎంఆర్సీల్లో సీఆర్పీలు, ఐఈఆర్టీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, ప్రభుత్వ పాఠశాలల్లో పార్టుటైం ఇన్‌స్ట్రక్టర్లు, కేజీబీవీలో పనిచేస్తున్న వంట వారితోపాటు సుమారు వెయ్యిమంది వరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. ఇప్పటివరకు అరకొర జీతాలతో పనిచేస్తున్న వీరికి ఆగస్టు 1వతేదీనుంచి జీతాలు పెంచుతూ రాష్ట్రప్రభుత్వం జీవో జారీ చేసింది. పార్టుటైం ఇన్‌స్ట్రక్టర్లకు, అటెండర్లకు, కేజీబీవీలో వంట చేసేవారికి, ఇతర దిగువ ఉద్యోగులకు ఇంతవరకు రూ.6వేలు ఇవ్వగా ఆగస్టు నుంచి రూ.12వేలతో పాటు అదనంగా రూ.2,203 వరకు ఈపీఎఫ్, ఇతర అలవెన్సులకు కటింగ్‌లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. సీఆర్పీలకు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇంతవరకు రూ.8,500 చెల్లించగా ఇప్పుడు రూ.15,000 జీతంతో పాటు రూ.2,700 వరకు కటింగ్‌లను ప్రభుత్వం చెల్లిస్తుంది. కేజీబీవీల్లో ప్రత్యేక అధికారులకు ఇప్పుడు రూ.25వేల జీతంతో పాటు సుమారు రూ.4,500 వరకు అలవెన్స్‌లు కల్పించబోతున్నారు. సీఆర్టీలకు ప్రస్తుతం రూ.19వేలకు పైగా జీతంతో పాటు రూ.3,500 పైగా కటింగ్‌లు ఉంటాయి. అయితే ఉద్యోగ భద్రతతో పాటు కుటుంబ పోషణ మేరకు జీతాలను మరింత పెంచాల్సిన ఆవశ్యకత ఉందని వారు కోరుతున్నారు. 4ఏళ్లగా ఎటువంటి జీతం పెరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్వీఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తమ భద్రతపై ఆశలు కలుగుతున్నాయి. ఇంత తక్కువ జీతాలతో కొనసాగాలా.. వద్దా అనే మీమాంసలో ఉన్న ఉద్యోగులకు ప్రస్తుతం వారి భవిష్యత్తుకు భరోసా ఏర్పడింది.

ప్రభుత్వ నిర్ణయం ఆనందదాయకం



ఐదేళ్లగా ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నాం. ఈ పరిస్థితిలో ప్రభుత్వం జీతాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఆనందం కలిగించింది. అయితే కిందిస్థాయి ఉద్యోగుల మాదిరిగా కాకుండా గౌరవప్రమైన జీతాలు అందించాలి.

\- ఎస్.తులసీరావు, డ్రాయింగ్ టీచర్, లోలుగు

ఉద్యోగానికి భద్రత కలిగించాలి



ఇన్నేళ్లుగా సీఆర్టీగా పనిచేస్తున్నా ఉద్యోగానికి ఎటువంటి భద్రత లేదు. నాలుగేళ్ల తరువాత జీతాలు పెంచారు. ఉద్యోగానికి భద్రత కల్పిస్తే పూర్తి సంతృప్తిగా ఉద్యోగం చేయగలుగుతాం. జీతాలు పెంపు విషయంలో ప్రభుత్వం మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

\- అరుణకుమారి, సీఆర్టీ, తొలాపి క్లస్టర్

వెయిట్ లిఫ్టర్‌కు సన్మానం


రాజ్యలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

కొర్లకోట(ఆమదాలవలస రూరల్): కొర్లకోట గ్రామంలో వినాయక ఉత్సవాలు ఏర్పాటుచేసి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పాత కమిటీ సభ్యులను సన్మానించారు. అలాగే జర్మనీలో జరిగిన మహిళ సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన సీహెచ్ రాజ్యలక్ష్మికి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు వెయిట్ లిఫ్టింగ్‌పై సలహాలు సూచనలు ఇచ్చిన గురువు తిరుపతిరావుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యాక్షుడు అన్నెపు భాస్కరరావు, నీటి సంఘ అధ్యక్షుడు సనపల డిల్లేశ్వరరావు, అన్నెపు ప్రసాదరావు, సనపల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కాలువ నిర్మాణం వ్యర్థమే...!

● భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుతో కాలువ నిరుపయోగం


కాలువ నిర్మాణం జరుగుతున్న దృశ్యం

పొందూరు: మండల కేంద్రంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి ప్రభుత్వం జీవో జారీ చేసింది. రూ.7.39 కోట్ల ఉపాధి హామీ, పీఆర్ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులతో మేజర్ పంచాయతీలో త్వరలోనే భూగర్భ డ్రైనేజీని నిర్మించనున్నారు. అయితే ప్రస్తుతం రూ.45లక్షలతో మండల కేంద్రంలో పార్వతీనగర్ కాలనీ నుంచి పాతబస్టాండ్ వరకు కాలువను నిర్మిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మంజూరైన నేపథ్యంలో ప్రస్తుత నిర్మాణం అంతా వ్యర్థమే. ఈ నిర్మాణం కోసం వినియోగించిన నిధులు బూడిదలో పోసిన పన్నీరే. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం ప్రారంభమైతే ఈ కాలువను మూసివేయించాల్సి వస్తుంది. ఇప్పటివరకు జరిగిన నిర్మాణాన్ని అలా ఉంచి మిగిలిన నిర్మాణం నిలుపుదల చేస్తే కొంత వరకైనా నిధులు మిగులుతాయి. ఈమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నారాయణపురం వద్ద పెరిగిన నీటి ప్రవాహం


నారాయణపురం వద్ద నీటి ప్రవాహం

బూర్జ: అడపా దడపా కురుస్తున్న వర్షాలతో నాగావళి నదిలో నీరు పుష్కలంగా ప్రవహిస్తోంది. దీంతో నారాయణపురం ఆనకట్ట వద్ద నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటు నాగావళి నదిలో నీటిమట్టం పెరగడంతో నాగావళి ఎడమ కాలువ ద్వారా నీటిని కిందకు విడిచిపెడుతున్నారు. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో తమ పంటపొలాలు ముంపునకు గురవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆమదాలవలస: పురపాలక సంఘం పరిధి బీఆర్ నగర్‌లో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదివారం పేకాట ఆడుతున్న పదిమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వై.గోవిందరావు, జి.నాగా శ్రీనివాసరావు, పి.వెంకట రమణ, బి.రాజేష్, కె.బాలసుందర్‌రావు, ఎస్.ప్రసాద్, కె.రాజారమేష్, బి.నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, అల్లం శెట్టి మోహన్ నాగేశ్వరరావులను అదుపులోకి తీసుకుని వారి వద్దనుంచి రూ.25,115 నగదుతో పాటు పది సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వాసుదేవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు


అధ్వానంగా అనంతగిరిపేట రహదారి

ప్రస్తుతం వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు మరింత అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.

బూర్జ: అప్పలపేట పంచాయతీ అనంతగిరిపేట గిరిజన గ్రామానికి వెళ్లే రహదారి బురద గుంటలను తలపిస్తోంది. చినుకు పడితే చాలు రహదారి చిత్తడిగా మారుతుందని గిరిజనులు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు రాని పరిస్థితి కూడా నెలకొందని వారు పేర్కొంటున్నారు. రహదారిని మెరుగుపరచాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. దశాబ్దకాలంగా రహదారికి కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతోనే రహదారి ఈదుస్థితికి చేరిందని వారు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ పీవో అయినా స్పందించి రహదారిని మెరుగుపరచాలని గిరిజనులు కోరుతున్నారు.


గుంతలు పడిన పంతులపేట రహదారి

పంతులపేటకు రహదారేది..?

ఆమదాలవలస: పురపాలక సంఘ పరిధి 5వవార్డు పంతులపేట గ్రామానికి రహదారేది.. అంటూ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పురపాలక సంఘంలో ఈ గ్రామాలు విలీనమై మూడు దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం శోచనీయం. గడిచిన పాలకుల నుంచి నేటి పాలకుల వరకు రహదారి నిర్మాణంపై దృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం. ఈ వార్డు పరిధిలో అక్కివలస, పంతులపేట, సొట్టవానిపేట, రెడ్డిపేట గ్రామాలున్నాయి. అక్కివలస నుంచి పంతులపేట వెళ్లాలంటే చెరువు గట్టే రహదారి. చినుకుపడితే నీరు చేరి నడిచేందుకు వీలు లేనంతగా మారుతుంది. పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామం సరైన రహదారి నోచుకోకపోవడం ఆశ్చర్యకరం. అక్కివలస నుంచి పంతులపేట వరకు సుమారు 500 మీటర్లు ఉండే రహదారికి రూ.లక్షలు వెచ్చిస్తే రహదారి ఏర్పాటు చేయవచ్చు. పాలకులు ఇప్పటికైనా దృష్టి సారించి రహదారికి మోక్షం కలిగిస్తే మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

అమలు కాని ప్లాస్టిక్ నిషేధం

● చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం


రహదారి పక్కన పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

సరుబుజ్జిలి: ప్లాస్టిక్‌పై ప్రభుత్వం నిషేధం విధించినా.. అధికారుల చిత్తశుద్ధి లోపంతో నిషేధం కాస్త అటకెక్కింది. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలు ఆహ్లాదానికి మారు పేరుగా ఉండేవి. ప్రస్తుతం పల్లెలు పట్టణాలతో సమానంగా పోటీపడి పర్యావరణానికి ముప్పు తెచ్చుకుంటున్నాయి. పల్లెలు పట్టణ సంస్కృతికి అలవాటు పడుతున్నాయి. మట్టి కుండలో నీరు తాగడం మాని, వాటర్ పేకెట్లు వినియోగిస్తున్నారు. అవి తాగి పారబోసిన తరువాత జరిగే అనర్థాలపై ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒకానొకప్పుడు పెళ్లిళ్లు, శుభకార్యాల్లో భోజనాలకు సంప్రదాయ పద్ధతిలో విస్తరి, స్టీలు గ్లాసులు వాడేవారు. నేడు దానికి విరుద్ధంగా విషపూరిత ప్లాస్టిక్ వాడటం ఆనవాయితీ అయిపోయింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి సంబంధిత అధి కారులు అమ్మకందారులపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెదచలికాంలో అన్నసంతర్పణ

బూర్జ: కొాపర్తి పంచాయతీ పెద చలికాంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వెయ్యిమంది వరకు భక్తులు పాల్గొన్నారు. అప్పలపేట గ్రామంలో వినాయ కచవితి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పొగిరి వంశీప్రియ ప్రథమ బహుమతిని, సొసుబిల్లి ధనలక్ష్మి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. వీరికి సర్పంచ్ పైల రామ్మూర్తి బహుమతులు అందజేశారు.

అబ్బురపరుస్తున్న భారీ మండపాలు


లోలుగులో ఏర్పాటు చేసిన భారీ మండపం

పొందూరు: వినాయక నవరాత్రుల నిర్వహణలో భాగంగా మండలంలో భారీ మండపాలను ఏర్పాటుచేశారు. లోలుగులో రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన మండపం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. మండల కేంద్రంలో హాస్పిటల్ వీధి కూడలి, మార్కెట్‌లో కబడ్డీ యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన మండపం, బ్రాహ్మణ అగ్రహారం వీధిలో ఏర్పాటుచేసిన మండపాలు ఆకట్టుకుంటున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల జాతీయ రహదారిపై ఆదివారం చిలక పాలెం వైపు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి వస్తున్నకారు ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయప డ్డారు. జి.సిగడాం మండలం నక్కపేటకి చెందిన ఏడుగు రు వ్యక్తులు ఆటోపై అరసవల్లిలోని ఆదిత్యున్ని దర్శనం చేసి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పొగిరి ఎర్రన్నాయుడు, పాపారావు, అచ్చుతరావు గాయపడ్డారు. వీరిలో ఎర్రన్నాయుడును కేజీహెచ్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీసీ రజక కార్పొరేషన్ సభ్యుడిగా రాము

రణస్థలం : బీసీ రజక కార్పొరేషన్ సభ్యుడిగా జి.రాము నియమితుల య్యారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి ఉత్తర్వులు విడుదల చేసినట్లు ఆదివారం ఆయన తెలిపారు. రజకుల సమస్యలు పరిష్కరి స్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్



మిలియన్ మార్చ్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

పెంట(జి.సిగడాం): సీపీఎస్ విధానం రద్దుచేయాలని ఏపీటీఎఫ్ మండల శాఖాధ్యక్షుడు సీహెచ్ఆర్‌కే రంగారావు డిమాండ్‌చేశారు. ఆదివారం పెంట గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘ నాయకుల సమావే శంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ అమరావతిలో సెప్టెంబర్ ఒకటిన నిర్వహించనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని న కోరారు. సీపీఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ ఓపీఎస్ విధానం అమలు చేయాలన్నారు. డీఏ బకాయిలు విడుదల చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మిలియన్ మార్చ్ పోస్ట ర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ధర్మరాజు, మజ్జి మదన్‌మోహన్, యు రామారావు, మక్క సురేష్, శివ, తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న వ్యాన్



ఆటోను పరిశీలిస్తున్న తహసీల్దార్ రామ్మోహనరావు

సంతశీతారాంపురం(ఎచ్చెర్ల): సంతశీతారాంపురం గ్రామానికి సమీపంలో ఆదివారం ఆటోను వ్యాన్ ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ గాయపడ్డారు. ఇదే మండలం చిన అజ్జరాం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దువ్వ రమణ నీలగిరి కర్రల లోడుతో ఎచ్చెర్ల వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొంది. ఈ సంఘటనలో గాయపడిన ఆటో డ్రైవర్ రమణ శ్రీకాకుళంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎచ్చెర్ల పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన తీరును తహ సీల్దార్ కిమిడి రామ్మోహనరావు తదితరులు పరిశీలించారు.

ఆకట్టుకున్న చేనేత వినాయకుడు



చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన విగ్రహం

లావేరు : స్థానిక చిన్నవీధిలో ఏర్పాటు చేసిన చేనేత గణనాథుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. దీన్ని చూసేందుకు పరిసర ప్రాంతవాసులు ఆసక్తి చూపుతున్నారు. వినాయకుడి భార్యలైన సిద్ధి, బుద్ధి, మూషికాలు వస్త్రాలు నేస్తున్నట్లు రూపొందించిన ప్రతిమలు స్థానికుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చేనేత వృత్తి కనుమరుగవుతున్న తరుణంలో ప్రభుత్వం తమను ఆదుకోవా లని కోరుతూ... ఈ విగ్రహాలను రూపొందించినట్లు చేనేత సంఘం నాయకులు నల్ల అప్పారావు, నాగరాజు, చిన్న, ఎస్.జగదీష్ తెలిపారు.

ఇంకా వలస బాటలోనే..





విద్యార్థుల వలసల నివారణకు మత్స్యకారులతో మాట్లాడుతున్న రాజీవ్ విద్యామిషన్ అధికారులు, బడికి వెళ్లకుండా సముద్రంలోనే స్నానం చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

● చదువుకు దూరంగా తీరప్రాంత విద్యార్థులు
● తల్లిదండ్రులతో కలిసి ఇతర ప్రాంతాలకు తరలుతున్న వైనం
● మత్స్యకార గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వినతి

రణస్థలం : తీరప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగా కృషి చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు మాత్రం కానరావడం లేదు. ప్రధానంగా శతశాతం అక్షరాస్యతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. పరిస్థితిలో మార్పు రావడం లేదు. పేదరికం.. ఆర్థిక స్థితిగతుల వల్ల చాలామంది మత్స్యకారుల చిన్నారులు వలసబాట పడుతున్నారు. దీంతో చదువుకు దూరమై.. నిరక్షరాస్యులుగా మారుతున్నారు.

వాస్తవంగా నియోజకవర్గంలో రణస్థలం, ఎచ్చెర్ల మండలాల పరిధిలో తీరప్రాంత గ్రామాలు ఉన్నా యి. సరైన ఉపాధి లేక తల్లిదండ్రులతో కలిసి ఎంతోమంది చిన్నారులు ఏటా వలస పోతున్నారు. గతేడాది చేపట్టిన సాధికారత సర్వేల్లో రణస్థలం మండల పరిధిలో 1532 మంది బడిఈడు బాల, బాలికలను గుర్తించారు. వీరిలో 995 మంది విద్యార్థులను బడిలో చేర్పించేందుకు అధికారులు కృషి చేశారు. అయితే ఇంకా 537 మంది విద్యా ర్థులు బడిబయట ఉన్నట్లు గణంకాలు తెలుపు తున్నాయి. లావేరు మండలంలో 989 మంది విద్యార్థులను గుర్తించగా 943 మంది పాఠశాలల్లో చేరారు. ఎచ్చెర్ల మండల పరిధిలో 904 మంది విద్యార్థులను గుర్తించగా 602 మందిని బడిలో చేర్పించారు. జిసిగడాం మండల పరిధిలో 598 మంది విద్యార్థులను గుర్తించగా 359 మందిని పాఠశాలల్లో చేరినట్లు గణాంకాలు తెలియజేస్తు న్నాయి. అయితే ఇదే మండలంలో 239 మంది వి ద్యార్థులు వలసలు వెళ్లినట్లు గణాంకాలు తెలుపు తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిం చి మత్స్యకార గ్రామాల్లో విద్యార్థుల వలసల నివా రణకు ప్రత్యేక బ్రిడ్జి స్కూల్ ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతవాసులు కోరుతున్నారు.

విద్యార్థుల వలసల నివారణకు చర్యలు



మత్స్యకార గ్రామాల్లో చాలా మంది విద్యార్థులు వలసలు వెళ్లి పోతున్నారు. అయితే భవిష్యత్‌లో వాటిని నివారించేందుకు ప్రత్యేక బ్రిడ్జ్ స్కూల్ ఏర్పాటు చేయనున్నాం. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుంది.

- జి.యోగానందం, ఏఎంవో , రాజీవ్ విద్యామిషన్

బాలికలకు ప్రత్యేక వసతిగృహాలు



బాలికల విద్య కోసం ప్రత్యేక వసతి గృహాలు ఉన్నాయి. చదువుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థినులకు కేజీబీవీ సీట్లు కల్పిస్తాం. పిల్లలను చదివించేందుకు మత్స్యకారులు ముందుకు రావాలి.

- ఎ.త్రినాథరావు, ఎంఈవో, రణస్థలం

అరకొరగా అన్న అమృతహస్తం

● అంతంతమాత్రంగానే గుడ్ల సరఫరా
● పూర్తిస్థాయిలో పంపిణీ కాని వైనం
● బియ్యంపై పెదవి విరుస్తున్న గర్భిణులు, బాలింతలు

ఎచ్చెర్ల: మండలంలో అన్న అమృత హస్తం పథకం తీరు అంతంత మాత్రంగానే ఉంది. గత నెల ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమల్లో ఉండగా, అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి ఆహార పదార్థాలు తీసుకొనేందుకు గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడ్డారు. ప్రధానంగా 8,9 నెలల గర్భిణులు, ఒక నెల బాలింతలు రాలేని పరిస్థితి. అయితే దీన్ని గుర్తించిన అధికారులు వారి ఇళ్లకే ఆహార పదార్థాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే క్షేత్రస్థాయిలో పథకం అమలుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అరకొర సరఫరా

జూలైలో ప్రారంభమైన అన్న అమృత హస్తం ఆగస్టులో పూర్తి స్థాయిలో అమలుకాలేదు. ఈ పథకం ప్రకారం రోజూ గర్భిణులు, బాలింతలకు గుడ్డు, 200 మిల్లీ లీటర్ల పాలు ఇవ్వాల్సి ఉంది. పప్పు, ఆకు కూర, అన్నం అందించాలి. సోమ, గురువారాల్లో సాంబారు ఇవ్వాలి. అయితే మెనూ బాగానే ఉన్నా.. అమలు తీరే బాగోలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గుడ్ల సరఫరా సరిగా జరగడం లేదని, దీంతో అన్న అమృత హస్తం ఆశయం నెరవేరడంలేదని కొంతమంది బాహాటంగానే వి మర్శిస్తున్నారు.

బాలింతల ఇబ్బంది

రేషన్ డిపోల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అన్న అమృత హస్తంలో వినియోగిస్తున్నారు. అయితే ఈ బియ్యాన్ని తినేందుకు గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు. ఎచ్చెర్ల మండలంలో 102 అంగన్‌వాడీ కేంద్రాలు, 4 మినీ అంగన్‌వాడీకేంద్రాలు ఉన్నాయి. గత నెల గర్భిణులకు 70 శాతం, బాలింత లకు 72 శాతం అన్న అమృతహస్తం అందినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ నెలలో హాజరు శాతం మరీ ఘోరంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

పూర్తిస్థాయిలో సరుకులు అందడం లేదు

అన్న అమృతహస్తం పథకం సరుకులు పూర్తిస్థాయిలో సరఫరా కావడం లేదు. దీంతో శతశాతం ఫలితాలు సాధించలేకపోతున్నాం. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే గర్భిణులు, బాలింతలకు పూర్తిస్థాయిలో సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటాం.

- పి.సుగుణ, సూపర్‌వైజర్, ఐసీడీఎస్



బొంతలకోడూరులోని అంగన్‌వాడీ కేంద్రం



ముద్దాడలోని పశువైద్యశాల

శిథిలావస్థలో పశు వైద్యశాల

ముద్దాడ(ఎచ్చెర్ల) : ముద్దాడలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది. సుమారు రెండున్నర దశాబ్దాల కిందట నిర్మించిన ఈ భవనం పైకప్పు పెచ్చులూడుతోంది. గోడలు బీటలు వారాయి. ఫ్లోరింగ్ పూర్తిగా పాడైంది. వర్షాలు పడుతుండడంతో గోడలు తడిచి గదుల్లోకి నీరు చిమ్ముతోంది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని సిబ్బంది క్షణ క్షణం.. భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. కనీస వసతుల్లేని ఈ భవనంలో ఆసుపత్రి నిర్వహణ కష్ట సాధ్యమవుతోందని సిబ్బంది వాపోతు న్నారు. ముద్దాడ, రామజోగిపేట, చినకొం గరాం, అంబేద్కర్‌నగర్ తదితర గ్రామా లకు ఈ కేంద్రం ద్వారే వైద్య సేవలు అందిస్తున్నారు. కనీస సౌకర్యాలు లేకపో వడంతో పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారు. నూతన భవనంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ఉన్న తాధికారులు చర్యలు తీసుకోవాలని పాడిరైతులు కోరుతున్నారు.

బూత్ కమిటీ సభ్యులతోనే టీడీపీ అభివృద్ధి

పోలాకి: గ్రామాల్లో టీడీపీ ఏర్పాటు చేస్తున్న బూత్ కమిటీ సభ్యుల ద్వారానే పార్టీ మరింత అభివృద్ధి దిశలో పయనిస్తుందని పార్టీ మండల నాయకులు కిల్లి వేణు, మిరియప్పల్లి వెంకట అప్పలనాయుడు, లుకలాపు రాంబాబు అన్నారు. వారు ఆదివారం మాట్లాడుతూ ఇంత వరకూ 85 శాతం గ్రామాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేశామని, మిగతా 15శాతం ఈనెల చివరినాటికి పూరిస్తామని తెలిపారు. బూత్ కమిటీలు గ్రామాల్లో టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాల్సి ఉంటుందని చెప్పారు.

సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పక్కదారి..

- చిన్న పరికరంతో కమర్షియల్ సిలిండర్‌లోకి ఫిల్లింగ్
- హోటళ్లు, టీస్టాల్స్‌లో విచ్చలవిడిగా వాడకం

నరసన్నపేట: సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పక్కదారి పడుతోంది. వినియోగదారుల కనెక్షన్లకు ఆధార్, బ్యాంకు అకౌంట్ నెంబర్ల సీడింగ్ జరిగినప్పటికీ హోటళ్లకు, టీస్టాల్స్‌కు ఎప్పుడు కావాలంటే అప్పుడు గృహ అవసర సిలిండర్లను డెలివరీ బాయ్స్ తెచ్చి ఇస్తున్నారు. సిలెండర్‌కు రూ.700 వసూలు చేస్తున్నారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లోకి చిన్న పరికరం సహాయంతో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్‌ను ఫిల్లింగ్ చేస్తున్నారు. పట్టణంలో టీస్టాల్స్, హోటళ్లలో పదుల సంఖ్యలో గృహ అవసరాల సిలిండర్లు ఉంటున్నాయి. పౌర సరఫరాశాఖ అధికారులు దాడులు నిర్వహించకపోవడంతో విచ్చలవిడిగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల వినియోగం జరుగుతుంది. వంట గ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం రూ.150వరకు సబ్సిడీ భరిస్తుంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ (25కిలోలు) బండ రూ.1700లకు పైగా ఉంటుంది. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అయితే కేవలం రూ.530లకే దొరుకు తుంది. బ్లాక్ మార్కెట్‌లో కూడా వీటిని రూ. 800ల వరకు విక్రయాలు చేస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ బండ వినియోగిస్తే ఖర్చు ఎక్కువ అవుతుందని కొందరు హోటళ్ల యజమానులు సబ్సిడీ సిలిండర్లను కొనుగోలు చేసి ఎవ్వరికీ అనుమానం రాకుండా కమర్షియల్ గ్యాస్ బండలోకి రీఫిల్లింగ్ చేస్తూ వినియోగిస్తున్నారు. ఒక్క నరసన్నపేట పట్టణంలో ఇలా రోజుకు 200 వరకు సబ్సిడీ సిలండర్లను కమర్షియల్ సిలిండర్‌లోని రీఫిల్లింగ్ చేస్తున్నారు. మార్కెట్‌లో రీఫిల్లింగ్ చేసే షాపులు కూడా ఏర్పాటు చేశారు.

సిబ్బంది అండదండలతో

గ్యాస్ కంపెనీల్లో చేసే సిబ్బంది అండదండలతోనే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల నుంచి కమర్షియల్ సిలిండర్లలోకి గ్యాస్‌ను ఫిల్లింగ్ చేస్తున్నారు. దీనికి చిన్న పిన్ను సహాయంలో చిన్న సిలిండర్‌నుంచి పెద్ద సిలిండర్‌కు ఫిల్లింగ్ చేస్తున్నా రు. అలాగే గ్యాస్‌తో నడిచే వాహనాలకు కూడా ప్రత్యేక యంత్రం సహాయంతో ఇదే విధంగా గ్యాస్‌ను ఫిల్లింగ్ చేస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా గ్యాస్ ఏజెన్సీలను ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడంతో ఆయా గ్యాస్ కంపెనీల్లో పనిచేసే కొందరు డెలవరీ బాయ్స్ ఇలా హోటళ్లుకు, టీస్టాల్స్‌కు గ్యాస్‌ను పంపిణీ చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



సబ్సిడీ సిలిండర్ నుంచి కమర్షియల్ సిలిండర్‌లోనికి గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేస్తున్న దృశ్యం

వైభవంగా గణనాథుని ఉత్సవాలు

- ఉత్సాహంగా నిమజ్జనాలు
- ప్రత్యేక పూజలు






నరసన్నపేట, సారవకోటల్లో కొలువైన గణనాథులు, జలుమూరులో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు, పోలాకిలో పూజలు చేస్తున్న భక్తులు

నరసన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. గొట్టిపల్లి, శ్రీరాంపురం, కోమర్తి, ఉర్లాం, నడగాం, చెన్నాపురం, చోడవరం, సాలిపేట తదితర గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. దాసరివానిపేట, జమ్ము గ్రామాల్లో వినాయక నిమజ్జనం చేపట్టారు. దాసరివానిపేటలో అన్నసంతర్పణ నిర్వహించారు. మండల పరిషత్ సమీపంలో మెకానిక్‌లు ఏర్పాటు చేసిన మండపం వద్ద సామూహిక పూజలు చేపట్టారు. కొత్తవీధిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

సారవకోట: మండలంలోని బుడితి హైస్కూలు వీధిలో శ్రీవెంకటేశ్వరుని ఆకారంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. అవలంగిలో సరస్వతీ దేవి పక్కన కూర్చున్న గణనాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చీడిపూడి, అవలంగి కూడలిలో ఎలుకలు వాహనాన్ని నడుపుతున్న ఆకారంలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.

జలుమూరు: గణపతి ఉత్సవాలు పురస్కరించుకుని వాడ వాడలా కొలువుతీరిన గణనాథులు భక్తులనుంచి పూజలందుకుంటున్నాయి.

నిమజ్జన కార్యక్రమంలో బాలికలు..

స్థానిక ఎస్సీ బాలికల వసతిగృహం విద్యార్థులు ఆదివారం సాయంత్రం ఘనంగా గణేశునికి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులు పాటు స్వామివారికి పూజలు నిర్వహించి ఆదివారం సాయంత్రం వసతిగృహం నుంచి స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోగల తమ్మయ్య కోనేరులో నిమజ్జనం చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు.

దీర్ఘాశి(పోలాకి): దీర్ఘాశి మెండవీధి రాంమందిరం వద్ద రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండ కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో గణేష్ యువజన సంఘం సభ్యులు తమ కుటుంబసభ్యులతో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.

విషజ్వరాలు తగ్గుముఖం

గంగివలస (పోలాకి): మండలంలోని గంగివలస కేజీబీవీలో బాలికలకు సోకిన విషజ్వరాలు తగ్గుముఖం పట్టాయి. పోలాకి పీహెచ్‌సీ వైద్యాధికారి శిమ్మ ఇందుసింహ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది బాలికలందరికీ ఆరోగ్య తనిఖీలు చేశారు. అలాగే వైద్యసిబ్బంది సోమవారం ప్రత్యేక తనిఖీ శిబిరం నిర్వహించి, ఉచితంగా మందులు సరఫరా చేస్తారని ఎస్‌వో ఎం.సూర్యకళ చెప్పారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 25న బుక్‌చేసిన వారికి, ఈనెల 23న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు సోమవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి	-	ఆనందో బ్రహ్మ
రాజేశ్వరి	-	వివేకం
శ్రీవెంకటేశ్వర	-	జయ జానకి నాయక

ఎంకే రాము సేవలు శ్లాఘనీయం



సంతాపం తెలియజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నరసన్నపేట: లయన్స్ క్లబ్‌లో ప్రతినిధిగా ఉంటూ ఎంకే రాము అందించిన సేవలు శ్లాఘనీయమని లయన్స్ క్లబ్ నరసన్నపేట శాఖ అధ్యక్షుడు చీపురు కృష్ణమూర్తి అన్నారు. లయన్స్ సభ్యుడు ఎంకే రాము ఆకస్మికంగా మరణించడంతో ఆదివారం సంతాప సభను ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు బాలగంగాధర్, సదాశివుని కృష్ణ, సదాశివుని శ్రీనివాసరావు, డబ్బీరు రఘు, మెండ యాయతీ పాల్గొన్నారు.

26 నుంచి సంచల నివారణ వాక్సిన్ కార్యక్రమం

సారవకోట: ఈనెల 26వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వరకు పశువులకు సంచల నివారణ వ్యాక్సిన్ వేస్తున్నట్టు కొమ్ముసరియాపల్లి పశువైద్యాధికారి అనీల్‌కుమార్ తెలిపారు. మండలానికి 9,800 డోసులు వచ్చాయని అన్నారు.

జీసీ హోం అభివృద్ధికి చర్యలు



మాట్లాడుతున్న జీసీ హోం మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు సదాశివుని కృష్ణ

నరసన్నపేట: జీసీ హోం స్వతంత్రంగా నిధులు సమకూర్చుకునేందుకు తగిన చర్యలు చేపట్టేందుకు తీర్మానించారు. జీసీ హోం లోకల్ మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు సదాశివుని కృష్ణ నేతృత్వంలో కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. జీసీ హోం ప్రాంగణంలో గత కొన్నాళ్లుగా అద్దెకు ఉంటున్న ఫైలేరియా యూనిట్‌ను ఖాళీ చేసేందుకు తీర్మానించారు. కార్యక్రమంలో టంకాల గౌతమ్, డి.రఘు, పి.నీలం, రబీంద్రసాహా తదితరులు పాల్గొన్నారు.

దాసరివానిపేటలో పూర్తిస్థాయి నీటి సౌకర్యం

దాసరివానిపేట(నరసన్నపేట): దాసరివానిపేట గ్రామంలో రక్షిత మంచినీటి పథకంతో పాటు గ్రామంలో కుళాయిల ఏర్పాటుకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఎస్‌డీఎఫ్ నిధులను మంజూరు చేశారు. ఈమేరకు గ్రామంలో పూర్తిస్థాయిలో మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తున్నారు. రూ.2లక్షలతో మంచి నీటి పథకం, మరో రూ.3లక్షలతో పైపులైన్ల పనులు చేపట్టారు. గ్రామంలో పూర్తిస్థాయిలో మంచినీరు సౌకర్యం కల్పించినట్లు సర్పంచ్ ధర్మాన లక్ష్మి చెప్పారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో వినాయక నవ రాత్రులు సందర్భంగా ఈనెల 25నుంచి జరుగుతున్న వాలీబాల్ లీగ్ మ్యాచ్‌లు హోరా హోరీగా సాగుతున్నాయి. మొత్తం 20 గ్రామాలకు చెందిన జట్లు ఈ మ్యాచ్‌ల్లో పాల్గొన్నాయి. లీగ్ దశలో గెలుపొందిన జట్లకు స్థానిక హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ డైరెక్టర్ ధర్మాన రామదాసు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో పంచిరెడ్డి సింహాచలం, పంచిరెడ్డి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ కాలువలకు నిధులు విడుదల

సారవకోట: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి భూగర్భ కాలువల నిర్మాణం కోసం రూ.10లక్షలు మంజూరయ్యిందని మండల ఇంజనీరు జి.సత్యనారాయణ తెలిపారు. లక్ష్మీపురంలో కాలువల నిర్మాణం కోసం ఆయన ఆదివారం పరిశీలన చేశారు. అలాగే గోపాలపురం గ్రామానికి రూ.20లక్షలు మంజూరయ్యిందని చెప్పారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



ప్రవచిస్తున్న సదానంద సరస్వతి

సారవకోట: ఆధ్యాత్మిక చింతనతోనే మానవులకు మానసిక ప్రశాంతత లభిస్తుందని నెమలికొండ దత్తాత్రేయ పీఠాధిపతి సదానంద సరస్వతి అన్నారు. సారవకోట మండలం బుడితి బస్టాండ్ వద్ద ఆదివారం ఆధ్యాత్మిక విజ్ఞాన పీఠం, దివ్యజీవన సంఘం సంయుక్తంగా నిర్వహించిన సత్సంగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నప్పటి నుంచే దైవ చింతన అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయిదాం శివానంద ధర్మక్షేత్రం నుంచి ప్రకాశానంద, ఆనెం అప్పలస్వామి, అల్లు రామయ్య, కొల్ల సంగమయ్య, మెండ సన్యాశిరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో రెండు దూడలు జననం



ఒకే కాన్పులో జన్మించిన రెండు దూడలు

సారవకోట: మండలంలోని కిన్నెరవాడ గ్రామంలో బైరి జోగులుకు చెందిన ఆవు ఆదివారం ఒకే కాన్పులో రెండు దూడలు ఈనింది. అందులో ఒకటి ఆడ, ఒకటి మగ దూడ కావడం విశేషం. వాటికి గోపాలమిత్ర పాల అచ్చయ్య సపర్యలు చేశారు. ప్రతి ఒక్కరూ ఈ రెండు దూడలను చూసి అబ్బురపడ్డారు.

జింకు సల్ఫేటు పంపిణీకి సిద్ధం

జలుమూరు: మండలంలో 16 టన్నుల జింకు సల్ఫేటు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయాధికారి డి.విజయభాస్కరరావు తెలిపారు. మండల గొడౌనుకు ఆదివారం జింకుసల్ఫేటు పేకెట్లు వచ్చినట్టు చెప్పారు. జింకు కావల్సిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

క్విజ్ పోటీల్లో సత్తా చాటిన 'ప్రగతి'

పోలాకి: సంతబొమ్మాళి మండలంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్‌పోటీల్లో పోలాకి మండలం ప్రియాగ్రహారం గ్రామానికి చెందిన ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సొంతం చేసుకున్నారని పాఠశాల డైరెక్టర్ ఇలపండ గణపతిరావు చెప్పారు.

వీరఘట్టంలో భారీ వర్షం

వీరఘట్టం: మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు భానుడి తన ప్రతాపం చూపినప్పటికీ ఆరు గంటల సమయంలో ఆకాశం మేఘావృతమై సుమారు గంట కాలం పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. ఈవర్షం మెట్ట ప్రాంతంలో ఉన్న తమ భూములకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


వర్షం కురుస్తున్న దృశ్యం

పంటపొలాలు.. కష్టం నీటిపాలు

- భారీ వర్షానికి పోటెత్తిన గెడ్డలు
- నీటమునిగిన వందలాది ఎకరాలు
- ఆందోళనలో రైతులు


వీపీరాజుపేట సమీపంలో నీటమునిగిన పంటపొలాలు

పాలకొండ టౌన్: ఎంతో కష్టపడి రైతులు చేపట్టిన ఖరీఫ్ పనులు నీటిపాలయ్యే ప్రమాదం నెలకొంది. డివిజన్ కేంద్రమైన పాలకొండతోపాటు వీరఘట్టం, సీతంపేట, బూర్జ తదితర మండలాల్లో శనివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఏక. దాటిగా కురిసిన భారీ వర్షానికి గెడ్డలు పోటెత్తాయి. ఈ మండలాల పరిధిలో ఉన్న ఓనిగెడ్డ, రావాడగెడ్డ, తంపరగెడ్డ, ఒట్టిగెడ్డ, గజిలిగెడ్డల్లో వరద నీరు చేరడంతో అవి ఉప్పొంగాయి. దీంతో పంటపొలాలు నీట మునిగాయి. పాలకొండ మండలంలోని ఓనిగెడ్డ, రావాడగెడ్డ, తంపర గెడ్డలు భారీ నీటి ప్రవాహంతో ఓనిగెడ్డలో కలిసి నాగావళి నదిలో వరదనీరు చేరాల్సి ఉంది. గెడ్డలన్నింటికి ఒక్కసారిగా వరదనీరు చేరడంతో నాగావళినదిలో వరద నీరు కలిసే క్రమంలో నీరు పోటెత్తింది. దీంతో మండలంలోని తంపటాపల్లి, వీపీరాజుపేట, చినమంగళాపురం, గొట్టమంగళాపురం, యరకారాయపురం, గోపాలపురం, తుమరాడలతో పాటు పాలకొండకు చెందిన వందలాది ఎకరాల పంటపొలాలు నీటమునిగాయి. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ వరదనీరు పంటపొలాలను ముంచెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పదిరోజుల క్రితమే వరినాట్లు వేశామని, వరదనీరు పోటెత్తడంతో నాట్లు కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు దిగాలు చెందుతున్నారు. వరదనీరు తగ్గుముఖం పడితే గాని తమ పంటలను రక్షించుకోవడం సాధ్యం కాదని వారు చెబుతున్నారు. మరోవైపు వాతావరణశాఖ అల్పపీడనం, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతుండడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న రావాడగెడ్డ

మెట్టుగూడ జలపాతం సందర్శన


జలపాతం వద్ద సీతంపేట, పార్వతీపురం పీవోల దంపతులు

సీతంపేట: మెట్టుగూడ జలపాతాన్ని సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏ పీవోలు ఎల్.శివశంకర్, లక్ష్మీశ కుటుంబసభ్యులతో ఆదివారం సందర్శించారు. ఇటీవల మెట్టుగూడ జలపాతం వద్ద ఏర్పాటు చేసిన పర్యాటకాభివృద్ధి పనులను ఈప్రాంతంలో ఉన్న మన్యం సోయగాలను అందంగా తీర్చిదిద్దడంతో వాటిని పరిశీలించారు. అనంతరం రవికల బంద వద్ద జలవిహార్, చిల్డ్రన్ పార్క్ వద్ద కుటుంబసభ్యులతో సంతోషంగా గడిపారు. ఈసందర్భంగా ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో పర్యాటక ఉత్సవాలను ఐదురోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో పర్యాటక ఉత్సవాలను నిర్వహించడంతో జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతంలో పర్యాటక ప్రాంతాలపై ఇతరుల దృష్టి పడేలా చేసేందుకు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలకు జిల్లా మంత్రులతోపాటు కలెక్టర్, ఇతర శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారని తెలిపారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

పాలకొండ రూరల్: వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏల సంఘం చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం కూడా కొనసాగాయి. ఈసందర్భంగా వీఆర్ఏల సంఘ నాయకులు జామి దుర్గారావు, వై.ప్రసాద్‌లు మాట్లాడుతూ వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు పదోన్నతులు కల్పించాలన్నారు. అలాగే వీఆర్ఏలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ దీక్షల్లో ఎన్.లక్ష్మణరావు, అప్పలస్వామి, సీహెచ్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

వీరఘట్టం: స్థానిక పెట్రోల్‌బంకు సమీపంలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన ఆర్నిపల్లి బాజీరావు అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... తెల్లవారుజామున తన ద్విచక్రవాహనంపై బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో పెట్రోల్‌బంకు వద్ద పందిని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో బాజీరావు తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు హుటాహుటిన విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమాలు

పాలకొండ

శ్రీరామ-నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం

బీఎంఆర్- జయ జానకి నాయక

గారమ్మ కాలనీని ముంచెత్తిన వరద నీరు

పాలకొండ టౌన్: స్థానిక గారమ్మకాలనీని వరదనీరు ముంచెత్తింది. శనివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వరదనీరు కాలనీలోకి చేరింది. కాలనీలో సరైన డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతోపాటు పోతులగెడ్డ వరదనీరు కాలనీలోకి చేరడంతో ఈ పరిస్థితి దాపురించింది. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల వరకు వరదనీటిలోనే కాలనీ ఉండటంతో కాలనీవాసులు పలు ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కమిషనర్ పి.బాలాజీప్రసాద్, కౌన్సిలర్లు గుమ్మిడి సింహాద్రి, కడగల అనూరాధలు కాలనీకి చేరుకొని వరదనీటిని మళ్లించే చర్యలు చేపట్టారు. దీంతో కాలనీలో వరదనీరు కాస్త తగ్గుముఖం పట్టింది.


గారమ్మ కాలనీలో నిలిచిన వరదనీరు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయండి

పాలకొండ రూరల్: ఉపాధ్యాయులకు సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం)విధానాన్ని రద్దు చేసి పాత పెన్సన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్రోపాధ్యాయ సం ఘం జిల్లా అధ్యక్షుడు ఎం.మురళీబాబు తెలిపారు. ఈనెల 29న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న నిరసన దీక్ష కరపత్రాన్ని ఆదివారం విడుదల చేసి మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్సన్, పీఎఫ్ సౌకర్యంను ఒక్క వేటుతో రద్దు చేయడం అన్యాయమన్నారు. సామాజిక బాధ్యతగా పింఛన్ చెల్లించాల్సిన ప్రభుత్వాలు తమ బాధ్యత నుంచి తప్పుకున్నాయన్నారు. నూతన పెన్సన్ విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ఎ.కేశవరావు, కె.కూర్మినయుడు, పి.పురుషోత్తం, ఎన్.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పశువులశాలా.. అంగన్‌వాడీ కేంద్రమా..?

సీతంపేట రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శం గా తీర్చిదిద్ది చిన్నపిల్లలకు మెరుగైన విద్యతోపాటు ఆట, పాటలు నేర్పించాలనే ఉద్దేశ్యంతో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ వీటి నిర్వహణపై పూర్తిస్థాయిలో సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం కారణంగా ఏజెన్సీలో అనేక అంగన్‌వాడీ కేంద్రాలు పశువులశాలలను మారుతు న్నాయి. దీనిలో భాగంగా గుజ్జి అంగన్‌వాడీ కేంద్రం ఎదురుగా పశువులను కట్టివేయడంతో అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ అపరిశుభ్రత ఏర్పడింది. అంతేకాకుండా అనేక అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆటస్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు పలువురురికి ఆదర్శంగా నిలవాల్సి ఉంది. అయినప్పటికీ అపరిశుభ్రత మూలంగా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. గర్భిణులు, బాలింతలు సైతం అంగన్‌వాడీ కేంద్రాలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి. దీంతో వర్షం కురిస్తే పూర్తిగా కారిపోతుండడంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడం, నిర్వహణలో లోపభూయిష్టం స్పష్టంగా కనిపిస్తుంది.


కేంద్రం ఎదుట పశువులను కట్టి ఉంచిన దృశ్యం

ఆర్టీసీ సేవలను వినియోగించుకోండి

పాలకొండ టౌన్: ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రవేశపెట్టిన పార్శిల్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ ఎం.చంద్రమౌళి, ఆర్టీసీ డీఎం ఎంఎస్ ధీరజ్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ ను ప్రారంభించి మా ట్లాడారు. ఇప్పటి వరకు ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీస్ ద్వారా వివిధ ప్రాంతాలకు కొరియర్, పార్శిల్స్‌ను సరఫరా చేసేమని, అయితే ఆర్టీసీ యాజమాన్యమే స్వయంగా పార్శిల్ సర్వీస్‌ను నిర్వహించేందుకు ముందుకు వచ్చిందన్నారు. దీన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల మధ్య నడిచే ఏపీ బస్సుల ద్వారా కూడా ఈ సర్వీస్ లను అందించను న్నట్లు చెప్పారు. అదేవిధం గా ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ఆన్‌లైన్ విధానం కూడా అందుబాటులో ఉందని, ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.


ఆర్టీసీ పార్శిల్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

సామూహిక కుంకుమ పూజలు


సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్న దృశ్యం

అంపిలి (పాలకొండ రూరల్): మండలం అంపిలి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహిళలచే లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వేదపండి తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేపట్టారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

పొట్లి (పాలకొండ టౌన్): మండలం పొట్లి గ్రామానికి చెందిన కణపాక నరసింగరావు, గౌరీశ్వరి దంపతులు తమ కుమారుడు మహేంద్ర జ్ఞాపకార్థం 30 మంది నిరుపేదలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే మంగళాపురం గ్రామంలో 30 మంది పేదలకు జనసేన సేవాదళ్ పాలకొండ నియోజకవర్గ సమ న్వయకర్త గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేటలో కొట్టి వెలమల వెంకటరావు ఆదివారం విద్యుదాఘాతానికి గురై గాయపడ్డాడు. గాయాలైనాయి. యంబరాం గ్రామానికి వెంకటరావు ఎల్ఎన్‌పేటలో వీధిదీపాలు వేసేందుకు యత్నిస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా చెక్ చేస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. చేయికి స్వల్ప గాయాలయ్యాయి. వెంకటరావుకు ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేలు కలమట, కె.ఎ.నాయుడు

కాకినాడలో ఎమ్మెల్యే 'కలమట' ప్రచారం

మెళియాపుట్టి/ పాతపట్నం : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఆదివారం పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి పాల్గొన్నారు. టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం కాకినాడలోని 20, 21వ వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, మల్లవరం ఎమ్మెల్సీ లక్ష్మీకుమారి ఉన్నారు.

'వడ్డికులస్థులను ఎస్టీలో చేర్చడం తగదు'

పాతపట్నం: జిల్లాలోని వడ్డికులస్థులను బెంతువరియాల పేరిట ఎస్టీలో చేరిస్తే.. ఉద్యమిస్తామని ఆదివాసీ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వాబయోగి హెచ్చరించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ప్రాంగణంలో ఆదివారం ఆదివాసీ పరిషత్ సారథ్యంలో గిరిజన సంఘ నాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డికులస్థులను బెంతు ఒరియాల పేరిట ఎస్టీలో చేర్చే యత్నాలపై ఆందోళన వెలిబుచ్చారు. ఆయనతో పాటు సంఘ ఉపాధ్యక్షుడు ఎ.రామారావు, ఎం.భాగ్యలక్ష్మి, ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడాసక్తి పెంపొందించండి



సన్మాన గ్రహీతలతో నిర్వాహకులు, క్రీడాకారులు

బోరుభద్ర(పాతపట్నం): విద్యార్థుల్లో క్రీడాసక్తిని పెంపొందించాలని షేర్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు కలమట భుజంగరావు సూచించారు. బోరుభద్రలో వినాయక చవితి సందర్భంగా షేర్ సేవాసంస్థ సారథ్యంలో విద్యార్థులకు ఆటల పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రీడాసక్తిని పెంపొందిం చేందుకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈసందర్భంగా క్రీడా ప్రాంగణంలో జరిగిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ రామారావు, ఆర్ఎంపీ వైద్యుడు జిన్నాడ శిమ్మయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో కరణం ఢిల్లేశ్వరరావు, అంధవరపు కృష్ణారావు, గోపాలరావు, కలమట అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటల పునరుద్ధరణకు చర్యలు



పనుల పర్యవేక్షణలో అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పాతపట్నం: స్థానిక ఉపాధి హామీ కార్యాలయానికి చేరువలో నీటి కుంటల పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపట్టారు. రూ.45వేల వ్యయంతో ఏర్పాటు చేసిన నీటి కుంట నిర్మాణలోపంతో నిరుపయోగంగా ఉందంటూ.. గతనెల 31న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఆర్డీ కమిషనర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో బి.చిన్నమ్ముడు, ఏపీవో నాగరాజు పర్యవేక్షణలో నీటి కుంటల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఏడాదిన్నరకే..

అధ్వానంగా మెళియాపుట్టి-నౌపడా రోడ్డు



మర్రిపాడు సమీపంలో రహదారిపై గుంత



టెక్కలి-మెళియాపుట్టి రహదారిలో ఇలాంటి గోతులు ఎన్నో..

మెళియాపుట్టి: టెక్కలి-మెళియాపుట్టిల మధ్య ఏర్పాటు చేసిన రహదారి ఏడాదిన్నరకే అధ్వానంగా తయారైంది. నౌపడా-పర్లాఖిమిడికి అనుసంధానంగా ఉంటుందనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఈ రహదారి అభివృద్ధికి మారుమూల గ్రామాల అభివృద్ధి నిధుల నుంచి అధిక మొత్తం వెచ్చించింది. ఏడాదిన్నర క్రితం డమర నుంచి మెళియాపుట్టి వరకు 16కిలోమీటర్లకు రూ. 16కోట్ల మేర మంజూరు చేసింది. అయితే... రోడ్డు నిర్మాణం చేపట్టి ఏడాదిన్నర గడ వక మునుపే పోలూరు, జలగలింగుపురం, దీనబంధుపురం, మర్రిపాడు గ్రామాల వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మర్రిపాడు(సి)కు చేరువలో ఏర్పడ్డ పెద్దగుంత కారణంగా టెక్కలికి చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. కాగా.. నిత్యం ఇదే దారిలో ప్రమాదాలు జరుగుతు న్నా.. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. రహదారి నిర్మించేటప్పుడే వరద నీరు వెళ్లేవిధంగా కల్వర్టుల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. అటువంటి చర్యలేమీ చేపట్టక పోవడంతో వరద నీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. రహదారి నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ కొరవడటమే ప్రస్తుత దుస్థితికి కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.

ఇకనైనా రహదారి మరమ్మతు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు





మెళియాపుట్టి: రైతు కుటుంబం రూపంలో వినాయకుడు... ఎల్ఎన్‌పేట కూడలిలో ఏర్పాటైన విగ్రహం

ఎల్.ఎన్.పేట: గణపతి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఏర్పాటైన పూజా మండపాల్లో ఆదివారం స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరుతున్నారు.

మెళియాపుట్టి : స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వీధిలో రైతు వినాయకుడి విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. రైతులు పంట పండించే విధంగా వినాయక విగ్రహాలతో పాటు పలు విగ్రహాలను ఏర్పాటు చేయడంతో భక్తులు చూడడానికి వస్తున్నారు.

పాతపట్నం: వినాయక చవితి సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయక విగ్రహాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దు

వ్వార వీధిలో ఏర్పాటు చేసిన భారీ సెట్ భక్తుల దృష్టిని ఆకర్షిస్తోంది. కోటగుడ్డి కాలనీలో గ్రామీణ యాత్ర భారీసెట్, నాగవంశపువీధిలో ఏనుగులపై సవారీ చేస్తున్న భారీ విగ్రహాలు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి.



పాతపట్నం: దువ్వారవీధిలో వినాయక మండపం

ఘనంగా దీపారాధన

బోరుభద్ర(సంతబొమ్మాళి): బోరుభద్ర వైశ్యవీధి మెయిన్‌రోడ్డులో ఏర్పాటైన వినాయక మండపంలో దీపారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా పదివేల దీపాలను భక్తులు వెలిగించారు. మహిళలు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని దీపారాధన చేశారు. కార్యక్రమంలో వేదపండితుడు బూరాడ శ్రీనివాసశర్మ పాల్గొని భక్తులతో దీపారాధన చేయించారు. కార్యక్రమం వైశ్య యూత్ ఆధ్వర్యంలో జరిగింది.



దీపారాధన చేస్తున్న మహిళలు

ఆర్ఎంపీల గుర్తింపుపై హర్షం

హిరమండలం: రాష్ట్రంలో ఆర్ఎంపీలకు చట్టపరమైన గుర్తింపు ఇవ్వడంతో పాటు.. శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సంఘ అధ్యక్షుడు విష్ణుప్రసాద్ పండా హర్షం వెలిబుచ్చారు. మెడికల్ కళాశాలలో ఆర్ఎంపి వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి చంద్రన్న సంచార వైద్య సేవ వాహనాలు, 108 వాహనాలు, పీహెచ్‌సీల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు ఆర్ఎంపీ ఫెడరేషన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులైన జి.భాస్కరరావు, సత్తారు రాజశేఖర్ పాల్గొన్నారు.

హిరమండలంలో కబడ్డీ పోటీలు

హిరమండలం: వినాయక ఉత్సవాలు సందర్భంగా హిరమండలంలోని ఎ.వి.యూత్ ఆధ్వర్యంలో ఆదివారం కబడ్డీ పోటీలను నిర్వాహించారు. పోటీల్లో హిరమండలం, కొత్తూరు మండలాల నుంచి యువకులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందని వారికి వినాయక నిమజ్జనం రోజు బహుమతులు అందజేస్తామని నిర్వాహుకులు తెలిపారు. ఈ పోటీలు చూసేందుకు వివిద ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: వివేకం

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: అర్జున్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల జాతీయ రహదారిపై ఆదివారం చిలక పాలెం వైపు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి వస్తున్నకారు ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయప డ్డారు. జి.సిగడాం మండలం నక్కపేటకి చెందిన ఏడుగు రు వ్యక్తులు ఆటోపై అరసవల్లిలోని ఆదిత్యున్ని దర్శనం చేసి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పొగిరి ఎర్రన్నాయుడు, పాపారావు, అచ్చుతరావు గాయపడ్డారు. వీరిలో ఎర్రన్నాయుడును కేజీహెచ్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికుల కల నెరవేరేనా..?

● ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరైనా ఏర్పాటుకు నోచుకోని వైనం ● పట్టించుకోని అధికారులు


ప్యానెల్ ఆసుపత్రి

రాజాంరూరల్: వైద్య, విద్య, వ్యాపార, పారిశ్రా మిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న రాజాం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ఎన్నో ఏళ్ల కార్మికుల కల నెరవేరనుందని ఆశించినప్పటికీ ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మిక సంఘాల నాయకుల పోరాట ఫలితంగా ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరు చేసి ఆరు నెలలు కావస్తున్నా నేటికీ ఏర్పాటు చేయకపోవ డంతో కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు వైద్య సేవలందించేందుకు ఈఎస్ఐ ప్యానెల్ ఆసుపత్రిని 2000లో మంజూరుచేసింది. అప్పటినుంచి ప్యానెల్ ఆసుపత్రి ద్వారా కార్మికులకు అరకొరగానే వైద్యసేవ లందుతున్నాయి. సుమారు పది వేల మంది కార్మికులు జ్యూట్ పరి శ్రమలు, రైస్ మిల్లులు, తవుడు పరిశ్రమ, కిరణా, తాపీ, వండ్రంగి, పెయింటర్, విద్యుత్, హమాలీ, ట్రాలీ, రిక్షా, హోటళ్ల తది తర రంగాలలో పనిచేస్తున్నారు. అయితే ప్యానెల్ ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో కొంతమంది మాత్రమే వైద్యసేవలు చేయించుకుంటున్నారు. ప్రభుత్వం ఈఎస్ఐ ద్వారా కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ప్రకటనలు గుప్పిం చడమే తప్ప దానికి అనుగుణంగా ప్యానెల్ ఆసుప త్రి వైద్యాధికారి అనుగుణంగా పనిచేయడంలేదనే విమర్శలు కూడా ఉన్నాయి. కార్మికులు ఈఎస్ఐ సెలవు కోసం, సెలవు అనంతరం ఫిట్‌మెంట్, అత్య వసర సమయంలో గాయాలపాలైన వారు ఆసుప త్రికి వస్తే కార్మికులను అడ్డగోలుగా దోచుకోవడమే తప్ప ప్యానెల్ ఆసుపత్రి వైద్యాధికారి మాత్రం చేసిన సేవలు మాత్రం శూన్యమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్యానెల్ ఆసుపత్రి ఎప్పుడూ చూసినా ఖాళీగానే దర్శనమిస్తుంది. వైద్యాధికారి ఏ సమయంలో వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. దీంతో కార్మికులు నానా అవస్థలు పడే వారు. అత్యవసర సమయంలో గరివిడి డిస్పెన్సరీ కి వెళ్లి వైద్యసేవలతో పాటు ఈఎస్ఐ సెలవు దినా లలో ప్రభుత్వపరంగా రావాల్సిన వేతనాలు తీసుకో వడానికి కార్మికులు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడేది. మే జర్ శస్త్రచికిత్సలకోసం విశాఖ మల్కాపురం ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లి వైద్యసేవలు చేయించుకునేవారు. పేద కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన ఈఎస్ఐ ఆసుప్రతి ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో వైద్యసేవలు అందని దుస్థితి నెలకొంది. ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరైనప్పటికీ దాని ఏర్పాటులో అధికారులు జాప్యం చేయడం వలన కార్మికులకు తీరని శాపంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి డిస్పెన్సరీ ఆసుపత్రి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుని కార్మికులకు, వారి కుటుం బాలకు న్యాయం జరిగేలా చూడాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు

● కల నెరవేరిందని ఆశించాం



ఎన్నో ఏళ్ల నుంచి ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు కోసం చేసిన పోరాటం ఎట్టకేలకు నెరవేరిందని ఆ శించాం. అయినా ఏర్పాటు విష యంలో అధికారులు జాప్యం చేయడం వలన కార్మికులకు ఇబ్బం దులు తప్పడం లేదు. అత్యవసర పరిస్థితులలో ప్రైవే టు ఆసుపత్రులను ఆశ్రయించి పెద్ద మొత్తంలో చేతి డబ్బులు ఖర్చుచేసే పరిస్థితి ఏర్పడుతుంది.

- గార భూషణరావు, ఐఎన్‌టీయూసీ యూనియన్ కార్యదర్శి

● డిస్పెన్సరీ ఏర్పాటుకు చర్యలేవీ..?



డిస్పెన్సరీ ఏర్పాటు చేయడం వలన కార్మికులకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ ఫలితం కనిపించలేదు. కేంద్ర కార్మిక శాఖా మంత్రి బండారు దత్తాత్రేయ కార్మికులు అధికంగా ఉన్న ప్రాంతాలలో డిస్పెన్సరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందులో రాజాం కూడా ఉంది. డిస్పెన్సరీ మంజూరుచేసి ఆరు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు కనిపించలేదు.

- సీహెచ్ రామ్మూర్తినాయుడు, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి

● ప్యానెల్ ఆసుపత్రి వలన ఇబ్బందులే



ప్యానెల్ ఆసుపత్రి ఏర్పాటు చేసినప్పటికీ ఇబ్బందులు ఏర్పడే వి. వైద్యాధికారి ఆసుపత్రికి వెళ్లి నా అందుబాటులో లేకపోవ డంతో ఆయన రాకకోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. మం జూరైన డిస్పెన్సరీ తక్షణమే ఏర్పాటుకు అధికా రులు అవసరమైన చర్యలు తీసుకుంటే కార్మికుల కుటుంబాలకు అన్ని విధాలా న్యాయం జరిగే అవకాశం ఉంది.

- వి.వాసుదేవరావు, కార్మికుడు

ప్రమాదమని తెలిసినా..?


సంతకవిటి నుంచి హొంజరాం వైపు వెళ్తున్న ఆటోపై ప్రయాణికులు

సంతకవిటి: మండల కేంద్రం నుంచి గ్రామాలకు, రాజాం నుంచి సంతకవిటి, హొంజరాం, మందరాడ, పొందూరు నుంచి సంతకవిటి మండల కేంద్రానికి సరిపడ ఆర్టీసీ సర్వీసులు లేకపోవడంతో ఎలాగోలా గమ్యం చేరుకోవాలని ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తు న్నారు. దీనిని ఆసరాగా తీసుకుని ఆటోవాలాలు సొమ్ము చేసుకుంటు న్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ మండల పరిధిలో జరిగే ప్రమాదాలలో సగానికి పైగా ఆటో ప్రమాదాలే అధికం. అయినా వెనుకకు తగ్గని ఆటో వాలాలు ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయన్న రీతిలో ప్రయాణికులను తరలిస్తున్న దృశ్యాలు కోకొల్లలు. డ్రైవర్‌కు ఇరువై పులా బేబీ సీట్లను తొలగించాలని, వెనుక డోరును పూర్తిగా మూసే యాలన్న అధికారుల నిబంధనలను, పోలీసుల హెచ్చరికలను పట్టిం చుకోవడం లేదు. ప్రయాణికులు కూడా ఏదోలా తాము అనుకున్న గమ్యాలకు చేరుకోవాలన్న ఆశతో ఆటోలను ఆశ్రయిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీఏ అధికారులు స్పందించి పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించిన ఆటోలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా సరస్వతి దేవి ప్రథమ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న విద్యార్థినులు

అంతకాపల్లి(రాజాం అర్బన్): మండలం అంత కాపల్లి ప్రాథమికోన్నత పా ఠశాల ఆవరణలో ఏర్పా టు చేసిన సరస్వతి విగ్ర హం ప్రథమ వార్షికోత్సవా న్ని పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం ఘ నంగా నిర్వహించారు. పా ఠశాలకు సెలవు అయినప్ప టికి విద్యార్థినులు సరస్వతి విగ్రహం వద్దకువెళ్లి పూలమాలలు వేసి పూజలు చేశారు. విద్యాబు ద్ధులు ఇచ్చి మంచి ఫలితాలు సాధించేలా ఆశీర్వదించాలని కోరారు.

సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్

పెంట(జి.సిగడాం): సీపీఎస్ విధానం రద్దుచేయాలని ఏపీటీ ఎఫ్ మండల శాఖాధ్యక్షుడు సీహెచ్‌ఆర్‌కే రంగారావు డిమాండ్‌చే శారు. ఆదివారం పెంట గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘ నాయ కుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం రద్దుచే యాలని కోరుతూ అమరావతిలో సెప్టెంబర్ ఒకటిన నిర్వహించ నున్న మిలియన్ మార్చ్ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని న కోరారు. సీపీఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ ఓపీఎస్ విధా నం అమలు చేయాలన్నారు. డీఏ బకాయిలు విడుదల చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మిలియన్ మార్చ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ధర్మరాజు, మజ్జి మదన్‌మోహన్, యు రామారావు, మక్క సురేష్, శివ, తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.


మిలియన్ మార్చ్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

బీసీ రజక కార్పొరేషన్ సభ్యుడిగా రాము

రణస్థలం : బీసీ రజక కార్పొరేషన్ సభ్యుడిగా జి.రాము నియమితుల య్యారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి ఉత్తర్వులు విడుదల చేసినట్టు ఆదివారం ఆయన తెలిపారు. రజకుల సమస్యలు పరి ష్కరి స్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

అర్థమయ్యే భాషలోనే రచనలు చేయండి

● ప్రముఖ భాషా వేత్త అల్లంశెట్టి చంద్రశేఖరరావు


చంద్రశేఖరరావును సత్కరిస్తున్న వేదిక సభ్యులు

రాజాంఅర్బన్: ప్రజలకు అర్థమయ్యే భాషలో రచన లు చేయాలని ప్రముఖ భాషా వేత్త, విశ్రాంత రీడర్ అల్లంశెట్టి చంద్రశేఖరరావు రచయితలను కోరారు. ఆదివారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో రాజాం రచ యితల వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న చంద్రశేఖరరావు భావం- భాష- సంస్కృతి అనే అంశంపై మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఇతివృ త్తంగా తీసుకొని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారు మాట్లాడే పదాలతోనే రచనలు చేస్తే అవి ప్రజల మనస్సు ల్లోకి చొచ్చుకుపోతాయని అన్నారు. యాంత్రికరణ వలన వ్యవసాయ పనిముట్లు, పాతగృహపరికరాలు కనుమరుగ వుతున్నాయని, వాటికి సంబంధించిన వాడుక పదాలు కూడా కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అందుచేత బొమ్మలతో కూడిన తెలుగు నిఘంటువును ప్రభుత్వం ముద్రించాలని ఆయన కోరారు. సంస్కృతి, సంప్రదాయాల మా ర్పులకు అనుగు ణంగా భాష మారుతుందని ఆయన వివ రించారు. ఇంటిలో పెద్దలు తెలుగు భాషా భివృద్ధికి తమవంతు సహకరించాలని ఆయన కోరారు. ప్రస్తుత సమాజంలో మాతృభాషకు మరింత ప్రా ముఖ్యత పెరి గేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ వక్త రౌతు గణపతిరావునాయుడు మాట్లాడుతూ ఉద్యోగ ఇత రత్రా అవసరాల దృష్ట్యా ఆంగ్ల మాధ్య మం పై ప్రస్తుత విద్యార్థులు దృష్టిసారిస్తుండ డంతో తెలుగు అభివృద్ధికి కొంతమేర ఆటంకం కలుగు తుందని అన్నారు. వేదిక నిర్వాహకులు గార రంగనాథం ఆధ్వర్యంలో చంద్రశేఖరరావును సభ్యులు ఘనంగా సత్క రించారు. వేదికకు హాజరైన ఉరిటి గున్నేశ్వరరావు, నేతేటి జగదీశ్వరరావు, గులివిందల షణ్ముఖరావు, జోల వాసుదేవ రావు, గార రంగనాథం, కుదమ తిరుమలరావు, పెంకి చైతన్యకుమార్, ఒమ్మిరమణమూర్తి, ఆల్తి మోహనరావు, అజ్జాడ త్రినాథరావు, పెంకి గౌరీశ్వరరావు తదితరులు స్వీయ రచనలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి రాజాపు శాంతారావు, అమనాన నాగేశ్వరరావు, గ్రంధి సాయి తదితరులు హాజరయ్యారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న విని యోగదారులు ఈనెల 27 వరకు ఆన్‌లైన్ లో బుక్ చేసుకున్న వారికి సోమవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్ర దించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఏ.సి)- ఆనందోబ్రహ్మ

సీతారామా (ఏ.సి)- వివిపి -2

సీతారామా (మినీ)- వివేకం

నేడు ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

రాజాంరూరల్: స్థానిక జీఎంఆర్ఐటీలో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి బి.శోభా కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు జీఎంఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొంటారన్నారు. సదస్సులో చట్టాలపై వివరించడం జరుగుతుందన్నారు.

1న లక్ష్మీపేట కోర్టులో విచారణ

వంగర: మండలంలోని లక్ష్మీపేట పాస్ట్‌ట్రాక్‌కోర్టులో వచ్చేనెల 1 న విచారణ జరగనున్నట్లు ఎస్.ఐ. వెంకటేష్ తెలిపారు. జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి వి.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరగనున్న విచారణకు ఇప్పటికే గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

వంగర: ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మొక్కలు నాటిన నాడే గ్రామాలు శతశాతం అభివృద్ధి సాధించగలవని సామాజిక వేత్త చిందిరాల విశ్వనాథం మాస్టార్ అన్నారు. ఆదివారం నీలయ్యవలస ప్రధాన రహదారిలో శివాలయం నుంచి గ్రామం వరకు సొంత నిధులతో 300 బాదం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి స్ఫూర్తితో గ్రామంలో మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు ప్రతి మొక్కను తన కుటుంబ సభ్యులతో పాటు కొంతమంది గ్రామస్థులకు దత్తత కల్పించి వాటి సంరక్షణకు బాధ్యతలను చూసుకోవాలన్నారు. అలాగే శివాలయ నిర్మాణానికి రూ. 2 లక్షలు నిధులు విరాళం ఇవ్వడంతోపాటు సొంత నిధులతో గ్రామంలో అంతర్గత రహదారిని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో సొంత నిధులతో ఒక భవనం నిర్మించి గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు తెలిపారు. ఈయన వెంట సీనియర్ న్యాయవాదులు రెడ్డి రామ్మూర్తినాయుడు, రెడ్డి విజయ్‌కుమార్‌లతో పాటు గ్రామస్థులు శ్రీనివాసరావు, రామారావు, ఆదినారాయణలతో పాటు పలువురు ఉన్నారు.

పీఈటీల నియామకంలో రాజకీయమా?

వంగర: మండలంలోని మూడు పాఠశాలల్లో పీఈటీల నియామకం కోసం గత నెలలో నోటిఫికేషన్ జారీచేసి యుద్ధ ప్రాతిపదికన ఎంపికలు చేపట్టారు. దరఖాస్తు చేసుకోవడానికి గడువు విధించిన నుంచి అభ్యర్థులు వ్యయ, ప్రయాసలకోర్చి ధ్రువపత్రాలు సమర్పించడంతో పాటు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అదే విధంగా పాఠశాల సముదాయంలోనే విద్యాకమిటీల ద్వారా నియామకంలో అభ్యంతరం లేదంటూ పత్రాలను కూడా సేకరించి కార్యాలయానికి అందజేశారు. అంతలోనే మండల విద్యాశాఖాధికారికి నాయకుల నుంచి ఒత్తిళ్లు ప్రారంభమయ్యాయి. బాగెంపేట యూపీ పాఠశాల, వీవీఆర్‌పేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కోణంగిపాడు జిల్లాపరిషత్ పాఠశాల నుంచి ముగ్గురి నియామకం కోసం అన్ని అర్హతలు ఉన్నప్పటికి ఎంఈవో వారిని విధులలో నియామకానికి చర్యలు తీసుకోలేకపోతున్నారు. అన్ని అర్హతలు ఉన్న తమను ఎందుకు విధులలోకి తీసుకోలేదని అభ్యర్థులతోపాటు గ్రామస్థులు ప్రశ్నించినప్పటికీ ఎంఈవో నీళ్లు నములుతున్నారు. నాయకుల నుంచి ఒత్తిళ్లు అని, మా పాలన ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్నచందంగా మారిందని జాబితాల ఎంపిక కోసం జిల్లా అధికారులకు పంపిస్తామని చేతులు దులుపుకొంటున్నారు. ప్రక్రియ ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా తతంగం ఇలాగే జరగడంతోపాటు, జిల్లా అధికారులు కూడా క్షేత్రస్థాయిలోనే పరిశీలన జరిపి నియామకాలు చేపట్టాలి తప్ప మా ప్రమేయం ఉండదని స్పష్టంగా చెప్పడంతో ఎంఈవో సందిగ్ధంలో పడ్డారు. అన్ని అర్హతలు ఉన్నా నిరుద్యోగ అభ్యర్థులు స్వయం ఉపాధికి దూరమవుతున్నారు.

ఆకట్టుకున్న చేనేత వినాయకుడు



చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన విగ్రహం

లావేరు : స్థానిక చిన్నవీధిలో ఏర్పాటు చేసిన చేనేత గణనాథుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. దీన్ని చూసేందుకు పరిసర ప్రాంతవాసులు ఆసక్తి చూపుతున్నారు. వినాయకుడి భార్య లైన సిద్ధి, బుద్ధి, మూషికాలు వస్త్రాలు నేస్తున్నట్లు రూపొందించిన ప్రతిమలు స్థానికుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చేనేత వృత్తి కనుమరుగవుతున్న తరుణంలో ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతూ... ఈ విగ్రహాలను రూపొందించినట్లు చేనేత సంఘం నాయకులు తెలిపారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు



బొబ్బిలి రోడ్డులో పూజలు చేస్తున్న దృశ్యం



గజనాదుడి కింద భాగంలో ఉన్న శివుని విగ్రహం



విద్యాలక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రాజాంరూరల్: రాజాం పట్టణంతోపాటు పరిసర ప్రాంతాలలో కొలువుదీరిన వినాయకునికి మూడో రోజైన ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొబ్బిలి రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గజనాధుని విగ్రహం ఏర్పాటు చేసి కిందభాగంలో ఈశ్వరుని విగ్రహం ఉంచి గజనాధుని నుంచి నీరు పడే విధంగా ఏర్పాట్లు చేసిన విగ్రహం అందర్నీ కట్టిపడేసింది. అలాగే రాణా వీధిలో ఎంఆర్‌కే సంఘం ఏర్పాటు చేసిన 50 అడుగుల విగ్రహాన్ని దర్శించుకునేందుకు పట్టణ ప్రాంతంలోనే ప్రజలు తరలివస్తున్నారు. అలాగే పాలకొండ రోడ్డు, బొబ్బిలి రోడ్డు, మారుతీనగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను నవరాత్రులు ఉంచేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టారు.

● ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమం

మూడోరోజు గణపతి నిమజ్జన కార్యక్ర మాన్ని పలువురు చేపట్టారు. ఉత్సాహంగా, ఉల్లాసంగా నృత్య ప్రదర్శనలు చేసి గణనాదుని తిరువీధులలో, మేళతాళాలు, మందుగుండు సామాగ్రితో ఊరేగించారు. శ్రీకాకుళం రోడ్డులో అమృతఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గార రవిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. బొబ్బిలి రోడ్డులోని టీచర్స్ కాలనీలో నిమజ్జనం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం గణనాదుడిని ఊరేగించారు. పలు గ్రామాల్లోను, పలు వార్డుల్లోను, చిన్నా, పెద్దా తేడా లేకుండా గణేష్ నిమజ్జనంలో పాల్గొన్నారు.

● ధన్వంతరీ విద్యాలక్ష్మీ గణపతి ఆలయంలో..

రాజాంఅర్బన్: స్థానిక శ్రీ ధన్వంతరి విద్యాలక్ష్మీ గణపతి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బనిశెట్టి మోహనరావు, ప్రధాన అర్చకుడు జాడ మహేశ్వరరావు, అర్చకులు బూరవిల్లి అనంతరామలింగశర్మ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని గణపతితో పాటు ఆలయంలో ఉన్న దేవాతామూర్తులను సందర్శించారు. దీపారాధన చేశారు. ఈ సందర్భంగా సుమారు ఐదువేల మంది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.



గణనాదుడిని ఊరేగిస్తున్న దృశ్యం

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేద్దాం

● పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిశ్చంద్రుడు



మాట్లాడుతున్న హరిశ్చంద్రుడు

రాజాంఅర్బన్: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు, సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హరిశ్చంద్రుడు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ విధానం వలన ఉద్యోగులు అన్ని విధాలా నష్టపోతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గత కొన్ని నెలలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నా స్పందించకపోవడంతో కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడుతో పనిచేస్తున్నామని, దీంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఆయన గుర్తుచేశారు. సీపీఎస్ రద్దుకు అందరూ సంఘటితంగా పోరాడితేనే ఫలితం ఉంటుందని స్పష్టం చేశారు. పీఆర్టీయూ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు పప్పల రాజశేఖరం, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవికుమార్‌లు మాట్లాడుతూ అతిత్వరలో రూ.398తో జాయిన్ అయిన నోషనల్ ఇంక్రిమెంట్లు హామీపత్రాలు పొందిన ఉపాధ్యాయులకు వేతన వ్యత్యాసంను సరిచేసేందుకు కృషిచేస్తామని చెప్పారు. రాష్ట్ర నాయకులు ఆర్.అప్పలనర్సయ్య, రాజాం మండల శాఖాధ్యక్షుడు ఎస్.పైడిరాజు, కుదమ తిరుమలరావు, సంతకవిటి మండల అధ్యక్షుడు వి.సన్యాసినాయుడు, రేగిడి మండల నాయకులు టి.శ్రీనివాసరావు, ఎం.ఉదయ్‌కుమార్, ఎంసీహెచ్ అప్పలనాయుడు, సీనియర్ నాయకుడు కొండవీటి బసవరాజు, వంగర ఎంఈవో దుర్గారావు, ఎం.సత్యం నాయుడు, వి.దాలినాయుడు, తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు పీఆర్టీయూ ఎప్పుడూ ముందుంటుందని గుర్తుచేశారు. ఈసందర్భంగా రాజాం మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి జి.సిగడాం మండలం బదిలీపై వెళ్లిన ఎస్.కొండలరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి, రాజాం, జి.సిగడాం, రేగిడి, వంగర మండలాలకు చెందిన పీఆర్టీయూ నాయకులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

ముద్దాడ(ఎచ్చెర్ల) :ముద్దాడలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది. సుమారు రెండున్నర దశాబ్దాల కిందట నిర్మించిన ఈ భవనం పైకప్పు పెచ్చులూడుతోంది. గోడలు బీటలు వారాయి. ఫ్లోరింగ్ పూర్తిగా పాడైంది. వర్షాలు పడుతుండడంతో గోడలు తడిచి గదుల్లోకి నీరు చిమ్ముతోంది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని సిబ్బంది క్షణ క్షణం.. భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. కనీస వసతుల్లేని ఈ భవనంలో ఆసుపత్రి నిర్వహణ కష్టసాధ్యమవుతోందని సిబ్బంది వాపోతున్నారు. ముదాడ్డ, రామజోగిపేట, చినకొం గరాం, అంబేద్క ర్‌నగర్ తదితర గ్రామా లకు ఈ కేంద్రం ద్వారే వైద్య సేవలు అందిస్తున్నారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారు. నూతన భవనంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ముద్దాడలోని పశువైద్యశాల

ఆటోను ఢీకొన్న వ్యాన్

సంతశీతారాంపురం(ఎచ్చెర్ల): సంతశీతా రాంపురం గ్రామానికి సమీపంలో ఆదివారం ఆటోను వ్యాన్ ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ గాయపడ్డారు. ఇదే మండలంచిన అజ్జరాం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దువ్వ రమణ నీలగిరి కర్రల లోడుతో ఎచ్చెర్ల వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొంది. ఈఘటనలో గాయపడిన ఆటో డ్రైవర్ రమణ శ్రీకాకుళంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన తీరును తహసీల్దార్ రామ్మోహనరావు తదితరులు పరిశీలించారు.

జీవితం ధర్మమయంగా గడపండి

పాతశ్రీకాకుళం: మహాభారతంలో పంచమవేదాన్ని పరిశీలిస్తే జీవితం భోగమయంగా గడపడానికి కాదని... ధర్మమయంగా గడిపి తత్వజ్ఞానం పొందవచ్చని వివరించబడిందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి అన్నారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో ఆదివారం గణపతి ఆధ్యాత్మిక, సాహిత్య ప్రవచనాల్లో భాగంగా సుబ్రహ్మణ్యశాస్త్రి మహాభారతంలో పరమార్థం అనే అంశంపై మాట్లాడారు. కార్యక్రమంలో భారతీయ విజ్ఞాన సర్వస్వానికి వేదాలు మూలమని, ఎలా జీవించాలో వేదాలు నిర్దేశించాయని తెలిపారు.గుమ్మా నగేష్, డాక్టర్ సంపత్ కుమార్, పి.సుగుణాకరరావు, చాగంటి బాపయ్య, శ్రీరామ్మూర్తి, పి.సీతారాం, కామేశ్వరరావు పాల్గొన్నారు.

విజయగణపతికి..
పుష్పాభిషేకం

నగరంలో గణేష్ నవరాత్రి వేడుకలు


పుష్పాలంకరణలో స్వామివారు

పాతశ్రీకాకుళం: నగరంలోని విజయగణపతి ఆలయంలో నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అర్చకులు తెన్నేటి విక్రమ్‌శర్మ, పెంట శ్రీధర్ శర్మ, సూర్యనగేష్‌కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, గణపతి హోమం, సహస్ర నామార్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం కనకాంబరాలు, మూడురకాల గులాబీలు, కాగడా మల్లెలు, లిల్లీపూలు, మూడురకాల చామంతులు, కలువ పూలు, మల్లెపూలు తదితర సుమారు 12 రకాలకు చెందిన 1008 పూలతో పుష్పాభిషేక పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేపట్టారు. 108 మంది వినాయక దీక్ష కంకణదారులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారంతా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బలగ పొందర వీధిలోని వినాయక మండపం వద్ద పి.తిరుపతిరావు ఆధ్వర్యంలో భారీగా హోమం నిర్వహించారు. ఇలిసిపురం, బొందిలీపురం, రైతుబజార్ వద్ద ఉన్న వినాయక మండపం, సూర్యమహల్, జిల్లా పరిషత్ వద్ద ఉన్న వినాయక మండపాల్లో ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం నగరవాసులు అధికసంఖ్యలో మండపాలను దర్శించడంతో ప్రధాన రహదారులు కిటకిటలాడాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దీక్షాపరులు

గౌడ సంఘం అధ్యక్షుడిగా మార్గాన సోమశేఖర్



శ్రీకాకుళం సిటీ:జిల్లా గౌడసంఘం అధ్యక్షుడిగా మార్గాన సోమశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా గౌడసంఘ సర్వసభ్యసమావే శం ఆదివారం శ్రీకాకుళం సమీపంలోని చింతాడలో నిర్వహించారు. కార్యదర్శిగా జి.నరసన్నమ్మ, కోశాధికారిగా బి.జగన్నాథంలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం.రామారావు గౌడ్ తెలిపారు. జిల్లాలో గౌడసంఘం అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని సోమశేఖర్ చెప్పారు.

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీవీ శోభ ఐఏఎస్ - కమిషనర్	9849905787
సూకేశ్వరరావు - సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వెంకటేశ్వరరావు - ఇంజనీర్	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966



ఆంధ్రజ్యోతి ఫోకస్

యధేచ్ఛగా శునకాల స్వైరవిహారం
కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు లేక
పెరుగుతున్న సంతతి
భయాందోళనలో నగరవాసులు

కోడి రామ్మూర్తి స్టేడియంలో ఉదయం పూట గుంపుగా...

నగరంలో...
కుక్కల అలజడి..!

నగరానికి చెందిన ఓ కుటుంబం సుదూర ప్రాంతంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో భాగంగా అర్ధరాత్రి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్సులో దిగింది. పిల్లలతో కలిసి ఇంటికి వెళ్తుండగా..కుక్కలు వెంటబడ్డాయి. భయంతో పరుగులుతీస్తున్న వారిని సమీపంలోని ఆటోడ్రైవర్లు కాపాడారు. అర్ధరాత్రి విధులు ముగించుకొని బైక్‌పై వస్తున్న వ్యక్తిని కుక్కల గుంపు వెంబడించింది. ఏమిచేయాలో తెలియక ఆ వ్యక్తి భయంతో ద్విచక్ర వాహనాన్ని వేగంగా నడపడంతో ప్రమాదానికి గురయ్యాడు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో శునకాల అలజడి అంతాఇంతా కాదు.

(కలెక్టరేట్)

శ్రీకాకుళం నగరంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోడ్డుకు అడ్డంగా గుంపులుగా చేరి భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రధాన కూడళ్లు, ప్రాంతాలు, వీధులు, శివారు ప్రాంతాలు ఇలా అన్ని దగ్గర్ల ప్రతాపాన్ని చూపుతున్నాయి. దీంతో నగరవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే ఇళ్లలోకి ప్రవేశించి భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి.

● భయాందోళనలో చిన్నారులు

కుక్కల స్వైరవిహారం చూసి బయటకు పిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఉదయం పాఠశాలకు వెళ్లేటప్పుడు..సాయంత్రం తిరిగి వచ్చేటప్పుడు తోడుగా తల్లిదండ్రులు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గతంలో నగరంలోని పలు ప్రాంతాల్లో చిన్నారులే టార్గెట్‌గా కుక్కలు రెచ్చిపోయాయి. కుక్కకాటుకు పలువురు చిన్నారులు గాయపడ్డారు కూడా. రోజురోజుకు కుక్కల సంఖ్య పెరిగిపోతున్నా నియంత్రణ ఎందుకు చేయడం లేదో అర్థం కావడం లేదని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కానరాని కు.ని

నగరంలో కుక్కల నియంత్రణ కానరావటం లేదు. ఏడాది కిందట నగరంలో కుక్కల నియంత్రణకు గాను ఆపరేషన్లు చేసే బాధ్యతను నగరపాలక సంస్థ బ్లూక్రాస్ సంస్థకు అప్పగించింది. సుమారు 450 కుక్కలకు అప్పట్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. కుక్కల సంఖ్య తగ్గుతుందనుకున్న నేపథ్యంలో ఇటీవల వాటి సంఖ్య గణనీయంగా పెరిగింది. దీంతో ఏ సెంటర్ చూసినా అవే దర్శనమిస్తున్నాయి. ఆపరేషన్ చేసిన తరువాత కుక్కలు ఆరోగ్య సంరక్షణకుగాను మూడు రోజులు పాటు దగ్గర్లో ఉండే పశు ఆరోగ్య కేంద్రాల్లో వాటిని ఉంచాల్సి ఉంది. మందులు, ఆహారం వంటి వాటి కోసం ఒక్కో కుక్కకు నగరపాలక సంస్థ సంబంధిత సంస్థకు రూ.1000 చెల్లించేది. కానీ ఖర్చు అధికంగా ఉండ టం..ఆర్థికంగా పెనుభారంగా మారడంతో నగరపాలక సంస్థ చేతులెత్తేసినట్టు తెలుస్తోంది.

● బయట నుంచి వచ్చేవే అధికం

నగరపాలక సంస్థ కుక్కల అడ్డాగా మారిపోవడానికి మరో కారణం ఉంది. నగరానికి ఆనుకొని పదుల సంఖ్యలో గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల్లో కుక్కల నియంత్రణ లేకపోవడంతో అక్కడ నుంచి నగరానికి స్థానికులు తరలిస్తున్నారు. నగరంలో ఉండే కుక్కలకు ఆపరేషన్లు చేసి నియంత్రణ చేశామని ఉద్దేశంతో అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కుక్కల సంతతి పెరుగుతూ వస్తోంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి కుక్కల నియంత్రణపై దృష్టిసారించాలని నగరవాసులు కోరుతున్నారు.



జడ్పీ రోడ్డులో శునకాల విహారం

ప్రేమతత్వమే..మెహర్‌బాబా సందేశం


హాజరైన భక్తులు

పాతశ్రీకాకుళం: ప్రతిఒక్కరూ ప్రేమతత్వం కలిగి ఉండాలని రాష్ట్ర మెహర్‌బాబా సమితి కన్వీనర్ టి.సీ తారామ్మూర్తి అన్నారు. నగరంలోని కత్తెరవీధిలో మోహర్‌నగర్‌లో ఆదివారం మెహర్‌బాబా శ్రీకాకుళం కేంద్రం 56వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీతారామ్మూర్తి మాట్లాడుతూ ప్రజలకు ప్రేమ పంచడానికి...ఆధ్యాత్మికభావాలను అలవరచడానికి మెహర్‌బాబా అవతరించారని చెప్పారు. మరో వక్త డి.రమణయ్యరాజు మాట్లాడుతూ మెహర్ బాబా బోధనలతో మనస్సుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఉదయం 6 గంటలకు మెహర్‌బాబా కీర్తనలతో నగరసంకీర్తనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం విజయనగరానికి చెందిన సీహెచ్ చింతామణి సప్తవర్ణ పతాకావిష్కరణ చేయగా... మధ్యాహ్నం మహిళలచే సాంస్కృతిక కార్యక్రమాలు, పేదలకు అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మెహర్‌బాబా సమితి అధ్యక్షులు గుడ్ల సత్యనారాయణ, పొట్నూరు భాస్కరరావు, ఆర్ఎం రాజు, ఆదినారాయణ, ఉషశ్రీ, టి.ప్రకాషరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీతారామ్మూర్తి

భాషా పండిత వ్యవస్థను రద్దు చేయండి

డేఅండ్‌నైట్ జంక్షన్: భాషా పండిత వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ప్రతినిధులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉమ్మడి సర్వీస్ నిబంధనలు రూపొందుతున్న తరుణంలో భాషా పండిత వ్యవస్థను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. ఆదివారం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమాన పనికి సమానవేతనం అన్న రాజ్యాంగ నిబంధనలను కాలరాస్తూ... భాషోపాధ్యాయులచే ఏళ్ల తరబడి వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిసిని వసంతరావు, రఘుపాత్రుని శ్రీనివాసరావు, శివరామకృష్ణ, నర్శింహమూర్తి, జి.మీనాకుమారి, లాబాల రామారావు, మురపాక సన్యాసిరావు పాల్గొన్నారు.


సూర్యమహాల్ జంక్షన్‌లో..


బొందిలీపురంలో..

నగర రహదారుల సొగసు ఇది..!

నగరంలోని రహదారులు దారుణంగా తయారయ్యాయి. గోతులమయంగా మారడంతో కొద్దిపాటి వర్షానికే వాటిలో నీరుచేరి రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయి. నగరంలోని ఇలిసిపురం, బొందిలీపురం, న్యూకాలనీ జంక్షన్, శ్రీచైతన్య జూనియర్ కళాశాల వద్ద, సూర్యమహాల్ జంక్షన్, రామలక్ష్మణ కూడలి తదితర ప్రాంతాల్లో రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. నగర శివారు ప్రాంతాల్లో అయితే పరిస్థితి మరింత అధ్వానం. గోతుల్లో రోజుల తరబడి నీరు నిల్వ ఉండిపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ద్విచక్ర వాహనాలు గోతులమీదుగా వెళ్తుండడంతో...పక్కన నడిచి వెళ్తున్న వారిపై నీరు పడుతోంది. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బొందిలీపురంలో అయితే పరిస్థితి మరింత దారుణం. జలదిగ్బంధంలో కొన్ని వీధులు చిక్కుకొని ఉంటాయి. కాలువల్లో నీరు వెళ్లక వర్షపు నీరు రోడ్డుపై రోజుల తరబడి నిలిచిపోతుంటుంది. దీంతో స్థానికులు పడే బాధలు అన్నీఇన్నీకావు. నగరపాలక సంస్థ అధికారుల స్పందన అంతంతమాత్రమే. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని నగరవాసులు కోరుతున్నారు. **-పాత శ్రీకాకుళం**


ఇలిసిపురంలో..


ఎంపీని కలిసిన బత్తుల శ్రీనివాస్..చిత్రంలో అప్పలనాయుడు

ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ చారిత్రాత్మకం

పాతశ్రీకాకుళం: ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయడం ఆనందంగా ఉందని... ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటామని ఆర్యవైశ్యహక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ అన్నారు. నగరంలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో ఆదివారం అభినందన సభ ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య సాధన సమితి ఆదేశాల మేరకు అభినందన సభ ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ఎంపీ టీజీ వెంకటేష్, మంత్రి శిద్దా రాఘవరావు కృషితో ఇది సాధ్యమైందన్నారు. ఆర్యవైశ్య హక్కుల సాధన సమితిని స్థాపించిన టీజీ భరత్ అనతికాలంలో కార్పొరేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారని గుర్తుచేశారు. జిల్లా నుంచి సహకరించిన మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకటరావు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, అప్పలసూర్యనారాయణ దంపతులు, ప్రభుత్వవిప్ కూన రవికుమార్‌లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విజయోత్సవ కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి.వెంకటేష్, కోశాధికారి బి.సత్యమూర్తి, రాష్ట్రకార్యవర్గసభ్యుడు ఏవీ రామకృష్ణారావు, కె.సాయిప్రశాంత్‌కుమార్, ఎన్.మోహన్, కె.సాయిరాం, జిల్లా కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

బత్తులను అభినందించిన ఎంపీ

శ్రీకాకుళం సిటీ: ఆర్యవైశ్యహక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌ను శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అభినందించారు. ప్రజాసదన్‌లో శ్రీనివాస్‌తో పాటు ఉత్తరాంధ్ర టీడీపీ శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు ఎంపీని కలిశారు. ఆర్యవైశ్యుల హక్కులసాధనకు కృషిచేయాలని.. అవసరమైతే తమ సాయం తీసుకోవాలని ఎంపీ సూచించారు. తెలుగుదేశం శిక్షణ శిబిరాన్ని సందర్శించాలని ఎంపీని కలిశెట్టి ఆహ్వానించారు.

విశ్వబ్రాహ్మణ ఉద్యోగ సంఘం నూతన కార్యవర్గం

డేఅండ్‌నైట్ జంక్షన్: విశ్వబ్రాహ్మణ ఉద్యోగ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఇలీసిపురం విశ్రాంత ఉద్యోగుల భవనంలో అధ్యక్షులు వై.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు గౌరవ అధ్యక్షులుగా వై.మల్లేశ్వరరావు, అధ్యక్షుడిగా దాకోజు వెంకటరావు, ప్రధాన కార్యదర్శిగా అనుమంచిపల్లి వేణుగోపాలరావు, కోశాధికారిగా కుప్పిలి బ్రహ్మాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అనుపోజు కోందరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా టేకి వీరభద్రాచారి, కొత్తపల్లి దయానంద్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

అందుబాటులోకి ఆర్టీసీ పార్శిల్, కొరియర్ సేవలు

శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో కార్యాలయం ప్రారంభం


పార్శిల్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న వ్యాపారవేత్త ప్రకాష్‌బాబు

శ్రీకాకుళం సిటీ:ఇకపై నేరుగా ఆర్టీసీద్వారా పార్శిల్, కొరియర్ సర్వీసులు ప్రయాణీకులకు, ప్రజలకు అందివ్వనున్నామని ఏపీఎస్ ఆర్టీసీ శ్రీకాకుళం డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కుప్పిలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో సరుకు రవాణా కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ప్రముఖ వ్యాపారవేత్త ప్రకాష్‌బాబు చేతులమీదుగా ఈ కేంద్రం ప్రారంభమైంది. ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో సరుకు రవాణా నిర్వహణను ఆదివారం నుంచి స్వయంగా ప్రారంభించింది. ఇప్పటివరకూ సంస్థలో సహభాగస్వామిగా సరుకు రవాణా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏఎన్‌ఎల్ పార్శిల్ కార్యకలాపాలు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సరుకు రవాణా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీటీఎం మాట్లాడుతూ శ్రీకాకుళం బస్‌స్టేషన్‌లో ఈ కార్యాలయం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని... ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని బస్‌స్టేషన్లలోనూ అందుబాటులోనికి తీసుకువచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో-1, 2 మేనేజర్లు డి.ఢిల్లీశ్వరరావు, ఎన్.అరుణకుమారి, సహాయ ట్రాఫిక్‌మేనేజర్ (కమర్షియల్) ఎం.సన్యాసిరావుతో పాటు పలువురు సూపర్‌వైజర్లు, రెండుడిపోలకు చెందిన కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

● జిల్లాలో అన్ని ప్రాంతాల్లో...

శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళంతోపాటు ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, టెక్కలి, నరసన్నపేట, పాలకొండ, ఉంగరాడమెట్ట, కొత్తూరు, బత్తిలి, పాతపట్నం, రాజాంలలో కూడా ఏపీఎస్ ఆర్టీసీ స్వయంగా ఆదివారం నుంచి పార్శిల్ నిర్వహణ కార్యకలాపాలు ప్రారంభించింది. ఆర్టీసీద్వారా బుక్‌చేసిన లగేజీ, కొరియర్‌లు అత్యంత భద్రంగా, వేగవంతంగా చేర్చుతామని ఆర్టీసీ అధికారులు చెప్పారు. అలాగే వాటి చేరికను లైవ్ యాప్‌ద్వారా ట్రాక్‌చేసి సరైన సమాచారం తెలుసుకోవచ్చునని వివరించారు.


ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

వయోధికుల సంఘం నూతన కార్యవర్గం


ప్రతినిధులను అభినందిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: జిల్లా వయోధికుల సంఘం- ప్రశాంతి వృద్ధ జనాశ్రమం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం శ్రీకాకుళంలో జరిగింది. ఆర్.రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో అధ్యక్షుడిగా డాక్టర్ కె.సోమేశ్వరరావు, ముఖ్యసమన్వయకర్తగా ఎంవీ రమణ, ఉపాధ్యక్షులుగా వడ్డి శ్రీరామ్మూర్తి, నారం వెంకటరావు, పైడిశెట్టి కృష్ణారావు, డీ.ఆట్ల శంకరరావు, ఆర్థిక కార్యదర్శిగా బీఏఎల్ ప్రసాద్, పరిపాలన కార్యదర్శి, కోశాధికారిగా జీవీ అప్పారావు, ఆరోగ్య కార్యదర్శిగా ఎస్‌పీ సన్యాసిలింగం, సంయుక్త కార్యదర్శిగా పీడీపీ లాల్ ఎన్నికయ్యారు.

ఓటమి భయంతోనే జగన్ వ్యాఖ్యలు

శ్రీకాకుళం సిటీ:నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతామన్న భయంతోనే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి పిచ్చి పేలాపనలకు దిగుతున్నారని టీడీపీ ఉత్తరాంధ్ర కార్యకర్తల శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. ఆయన ఆదివారం శ్రీకాకుళంలో విలేఖర్లతో మాట్లాడారు. కాకినాడలో పర్యటించిన జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాజకీయాల స్థాయిని దిగజార్చేలా ఉన్నాయన్నారు. మొన్నటికి నంద్యాలలో ముఖ్యమంత్రిని నడిరోడ్డుపైన కాల్చిచంపాలని వ్యాఖ్యానించిన జగన్ తాజాగా కాకినాడలో కుక్కలు వస్తున్నాయి జాగ్రత్త అని వ్యాఖ్యానించడం దారుణమన్నారు. అయితే జగన్ వ్యాఖ్యలే తమకు శ్రీరామరక్ష అని, ఆయన తిట్లే తమ పార్టీ గెలుపునకు నాంది అన్నారు. టీడీపీ పై ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారని...ఆ విశ్వాసాన్ని జగన్‌గానీ, ఆయన అనుచరులు దెబ్బతీయలేరని చెప్పారు.

కాకినాడ కార్పొరేషన్ టీడీపీదే..!

ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

కాకినాడ కార్పొరేషన్ టీడీపీ కైవసం చేసుకుంటుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తెలిపారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. చివరి రోజు ఆదివారం డివిజన్లలో పర్యటించి ప్రచారం చేశారు. తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించి కాకినాడ అభివృద్ధికి నాంది పలకాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆమెతోపాటు పాతపట్నం, ఇచ్ఛాపురం ఎమ్మెల్యేలు కలమట వెంకటరమణ, డాక్టర్ బెందాళం అశోక్ ప్రచారంలో పాల్గొన్నారు. **-శ్రీకాకుళం సిటీ**

ఉల్లాసంగా..ఉత్సాహంగా..

- సిక్కోలులో జాతీయ క్రీడా దినోత్సవాలు
- స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం
- క్రీడలు మానసిక ఒత్తిడిని నియంత్రిస్తాయి
- ఏఎస్పీ షేక్ షరీనాబేగం



హాజరైన ప్రముఖులు, చిన్నారుల తల్లిదండ్రులు

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళంలో జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శాంతినగర్ కాలనీ స్విమ్మింగ్‌పూల్ వేదికగా రాష్ట్ర క్రీడా ప్రాధికారిత సంస్థ ఆధ్వర్యంలో స్విమ్మింగ్, బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా ఏఎస్పీ షేక్ షరీనాబేగం జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్, జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఎన్ఎస్‌వీ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని నియంత్రిస్తాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ప్రత్యేకాధికారి లోపింటి దేవానందం మాట్లాడుతూ ఈ క్రీడలను మూడురోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 29న ఉదయం 7 గంటల నుంచి పొట్టి శ్రీరాములు జంక్షన్ నుంచి కోడిరామ్మూర్తి స్టేడియం వరకు క్రీడా ర్యాలీ జరుపుతామన్నారు. డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ క్రీడల్లో దాదాపు 200మంది పాల్గొంటారని చెప్పారు. 28న కబడ్డీ, వాలీబాల్, 29న హాకీ పోటీలు జరుగుతాయన్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు కోడిరామ్మూర్తి స్టేడియంలో బహుమతి ప్రదానం చేస్తామన్నారు.

కార్యక్రమంలో జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హారికాప్రసాద్, కాంతారావు, స్విమ్మింగ్‌కోచ్ అప్పలనాయుడు, బాక్సింగ్ కోచ్ ఉమామహేశ్వరరావు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ



స్విమ్మింగ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

ప్రతిభ వెలికితీతకు క్రీడలు దోహదం

- సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏ పీవోలు శివశంకర్, లక్ష్మీశ
- ముగిసిన గిరి ఒలింపిక్ క్రీడలు

సీతంపేట: యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏ పీవోలు ఎల్.శివశంకర్, లక్ష్మీశ అన్నారు. 'నెలనెలా వెన్నెల'లో భాగంగా యువతీ, యువకులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న గిరి ఒలింపిక్ క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమం శనివారం సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలోని గిరిజన గ్రామాల్లో ఎంతోమంది యువతీ, యువకులు అనేక క్రీడల్లో నైపుణ్యం కలిగి ఉన్నారని, వీరిలో క్రీడా స్ఫూర్తి కలిగించేందుకు ఈ పోటీలు నిర్వహించామన్నారు. విజేతలకు వచ్చేనెల 3న అవార్డులు అందజేయడంతో పాటు ఉన్నతాధికారుల సమక్షంలో వారిని సత్కరిస్తామని చెప్పారు. విద్యార్థులతో పాటు గిరిజన యువతకు ఏడాదిలో ఒకటి, రెండుసార్లు ఈ పోటీలు నిర్వహించడంతో వారిలోని క్రీడా ప్రతిభ గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు.



క్రీడాకారులతో పీవోలు శివశంకర్, లక్ష్మీశ

- ఆదివారం వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించగా వాలీబాల్ విభాగంలో దోను బాయి - శ్రీకాకుళం జట్ల మధ్య ఫైనల్స్ జరగ్గా, దోనుబాయి జట్టు విజయం సాధించి కప్‌ను కైవసం చేసుకుంది.
- కబడ్డీ పోటీ కుంటిభద్ర- కంగరు పుట్టి మధ్య జరగ్గా, కుంటిభద్ర జట్టు విజయం సాధించింది.
- మహిళల వాలీబాల్ పోటీల్లో గడబపేట ప్రథమస్థానం, పాంద్ర ద్వితీయస్థానం, సీతంపేట డిగ్రీ కళాశాల జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి.
- వీరికి నగదు అవార్డులను సెప్టెంబరు 3న జలవిహార్ వద్ద నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు.
- సెప్టెంబరు 5న నిర్వహించాల్సిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని సైతం 3నే నిర్వహించి ఉపాధ్యాయులను సత్కరించనున్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో జి.రామ్మోహన్‌రావు, ఏటీడబ్ల్యూవో మల్లిఖార్జునరావు, బాలికల ఆశ్రమపాఠశాల హెచ్ఎం కె.సుబ్బారావు, పీడీలు విక్రమ్ అరుణ్‌భాస్కర్‌రావు, ఆర్‌సీ రెడ్డి, జె.జె.రెడ్డి, వెంకటరావు, మల్లిక, రాజ్యలక్ష్మి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా కోటి శివలింగ క్షేత్ర

పతాక పండగ

దోమాం(ఎచ్చెర్ల:) కుంచాల కురమయ్యపేటలోని 1001 శ్రీచక్రపీఠం వద్ద నూతనంగా నిర్మించనున్న కోటి శివ లింగ క్షేత్రానికి సంబంధించి పతాక పండుగ ఆదివారం సందడిగా సాగింది. పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ క్షేత్రం ఏర్పాటు, విశిష్టత, ప్రాశస్త్యాన్ని వివరించారు.

ధార్మిక, సంస్కృతిలో భాగస్వాములు కండి ..

ధార్మిక కార్యక్రమాల నిర్వహణ, భారతీయ సంస్కృతిని కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా జడ్జి వీబీ నిర్మలాగీతాంబ అన్నారు. ఆదివారం ఆమె కోటి శివలింగ క్షేత్రం పతాక పండుగకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నిర్మాణాన్ని తలపెట్టడం మహాదానందంగా ఉందన్నారు. దైవ సంకల్పం ఉంటే ఎలాంటి కార్యక్రమమైనా సకాలంలో పూర్తి చేయగలమని తెలిపారు. ఎవరికి వారు తోచిన సాయం చేయాలని కోరారు. డబ్బు సంపాదన గొప్ప కాదని, మానవ సేవే మాధవ సేవ అని గుర్తించాలన్నారు. శివానీ యాజమాన్య ప్రతినిధి దుప్పల వెంకటరావు, సర్వశిక్షా అభియాన్ ఈఈ పొగిరి సుగుణాకరరావు తదితరులు మాట్లాడుతూ శివకోటి క్షేత్ర నిర్మాణానికి ముందుంటామన్నారు.

కార్యక్రమంలో విశ్రాంత జిల్లా జడ్జి పప్పల జగన్నాథరావు, ఎంపీపీ బీవీ రమణారెడ్డి, నీటి పారుదల అభివృద్ధి మండలి డైరెక్టర్ మొదలవలస రమేష్, కమిటీ కోశాధికారి పప్పల రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు పప్పల రమేష్, పైడి చంద్రరావు, సర్పంచ్ బచ్చు కోటిరెడ్డి, కేశవరావుపేట మాజీ సర్పంచ్ పైడి భాస్కరరావు, బచ్చు ఆనందరెడ్డి, జీరు రామారావు, సీపాన వెంకటప్పారావు, గుమ్మా నగేష్, పీవీ రమణ, హనుమంతు కృష్ణారావు, మండవిల్లి రవి, గరుగుబెల్లి లోకనాథం, కుశాలపురం సర్పంచ్ బాడాన జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.



పతాక పండుగలో పాల్గొన్న జిల్లా జడ్జి నిర్మలా గీతాంబ తదితరులు

ఆదిత్యుని సన్నిధిలో విజయనగరం కలెక్టర్



వివేక్‌యాదవ్‌కు చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో

అరసవల్లి: ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత శ్రీసూర్యనారాయణ స్వామి వారిని విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనివెట్టి మండపంలో సహాయ కమిషనర్, ఇన్‌చార్జ్ ఈవో వి.శ్యామలాదేవి ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ త్రివిక్రమవర్మ కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించారు. విశేష పూజలు జరిపారు. వీరికి ఆలయ అనివెట్టి మండపంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకర శర్మ వారికి స్వామివారి ఆశీర్వచనాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. వీరి వెంట రెవెన్యూ, పోలీసు అధికారులు ఉన్నారు.

వ్యక్తిపై దాడి: కేసు నమోదు

కోటబొమ్మాళి: ఊడికిలపాడుకు చెందిన బమ్మిడి సన్యాసి రావుపై అదే గ్రామానికి చెందిన బమ్మిడి రామా రావు దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ నీలయ్య తెలిపారు. ఈ ఘట నకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రామారావు పొలం కౌలుకు చేస్తున్న చిట్టోడుతో ఊడికిలపాడు విశ్రాంతి భవనంలో కూర్చొని మాట్లాడుతుం డగా సన్యాసిరావు అక్కడకు వచ్చాడు. నీకు అప్పు ఇచ్చినం దుకు విభేదాలు సృష్టించడం రామారావుతో సన్యాసిరావు అన్నాడు. దాంతో సన్యాసిరావుపై రామారావు దాడిచేశాడు. గాయపడిన సన్యాసిరావును రిమ్స్‌కు తరలించారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతు




రోటరీనగర్-3లో పైపులైన్ లీకేజీ.. మరమ్మత్తులు జరిపిస్తున్న దృశ్యం

టెక్కలి: రోటరీనగర్-3లోని తాగునీటి పైపులైన్‌కు ఆదివారం పంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఇక్కడ తాగునీటి పైప్‌లైన్ లీక్ విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సభ్యుడు దుక్క కుమారిరెడ్డి, వార్డుమెంబర్లు దల్లి ప్రసాద్‌రెడ్డి, గూన సింహాచలం తదితరులు సర్పంచ్ కృష్ణవేణి బెహరా దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె పైప్‌లైన్ మరమ్మతులకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో కాళీ బెహరా, దుక్క రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల బైక్ ర్యాలీ



ఆర్డీవో వెంకటేశ్వరరావుకు సీపీఎస్ ఉద్యోగుల వినతిపత్రం

టెక్కలి: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగులు ఆదివారం మిలియన్ మార్చ్ కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహన ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు, వివిధ శా ఖల ఉద్యోగులు పాల్గొని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఆర్డీ వో వెంకటేశ్వరరావులకు వినతిపత్రాలను అందజేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు దశల వారీ పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘ నాయకులు బోకర బాలకృష్ణ, రామారావు, శరత్, హరికృష్ణ, కోటేశ్వరరావు, డీఏ స్టాలిన్, సోమేశ్వరరావు, శేఖర్, చిలుకు కృష్ణారావు, బాడాన నారాయణరావు, యుగంధర్, ధనుంజయ, రామకృష్ణ, ధర్మాన అప్పన్న తదితరులు ఉన్నారు.

కూలితే ప్రమాదమే..

టెక్కలి : టెక్కలి మండలం సరిహద్దు గడిమెట్ట జగన్నాథపురానికి చేరువలో నౌపడా-మెళియాపుట్టి రోడ్డులో ఎండిపోయిన చెట్టు ప్రమాదాన్ని ఆహ్వానిస్తోంది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై చెట్టు కూలితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో తరచూ వర్షాలు, గాలులు వీస్తుండటంతో ఈ క్షణాన్నైనా చెట్టు కూలే పరిస్థితిలో ఉంది. ఈ చెట్టు రోడ్డుమీద పడితే మరోవైపు కాలువ ఉండడం వల్ల నౌపడా-మెళియాపుట్టి రోడ్డులో రాకపోకలు నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ చెట్టును తొలగించే ఏర్పాటు చేయాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



నౌపడా-మెళియాపుట్టి రోడ్డులో ఎండిన చెట్టు ఇదే..

మండాపాలం కాలనీవాసులకు.. తప్పని వరద నీటికష్టాలు




మండాపాలం కాలనీలో నిలిచిన వరదనీరు.. ఇంట్లోకి చేరిన వర్షపునీటిని తోడుతున్న మహిళ

టెక్కలి: చినుకుపడితే మేజర్‌పంచాయతీ పరిధిలోని మండాపాలం కాలనీవాసుల్లో వణుకు మొదలవుతుంది. రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంవల్ల కొద్దిపాటి వర్షానికే ఈ కాలనీ జలమయమవుతుంది. దీంతో స్థానికుల అవస్థలు వర్ణనాతీతం. వర్షం పడిందంటే వరదనీరు ఇళ్లల్లోకి చొరబడుతుంది. ఇళ్లల్లోకి చేరిన వరదనీటికి బయటకు తోడేందుకు వారు అవస్థలు పడాల్సి వస్తోంది. వీధుల్లో రోజుల తరబడి నీరు నిలచి పోవడంతో రాకపోకలకు సైతం అంతరాయం కలుగుతోంది. ఇక్కడి సమస్య పరిష్కరించాలని పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా చర్యలు శూన్యమని స్థానికులు అంటున్నారు. తాజాగా మంత్రి అచ్చెన్నాయుడు మండాపాలం కాలనీ ప్రాంతాన్ని పర్యటించి కాలనీకి రహదారులు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినా.. కనీస చర్యలు చేపట్టని తీరు పలు విమర్శలకు తావిస్తోంది.

గౌతమ్‌కు ఘన సన్మానం

జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని వక్తల ఆకాంక్ష

కోటబొమ్మాళి: కలకత్తాలో ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన సామ గౌతమ్‌కు శనివారం రాత్రి ఘన సన్మానం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ మండల అధ్యక్షుడు, మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోయిన రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. గౌతమ్ విజేతగా నిలవడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు. మరింత ఉత్సాహంతో ప్రతిభను చాటాలని సూచించారు. గౌతమ్‌కు తన తండ్రి సంజీవరావు ఇచ్చిన తర్ఫీదు, ప్రోత్సాహం ప్రశంసనీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కల్లి లక్ష్మణరెడ్డి, ఏపీటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి లఖినేని కరుణాకర్, విశ్రాంత ఉద్యోగులు చింతాడ బలరాం, గోవిందరావు, టెలికం జేటీవో టి.హేమచంద్రకుమార్, పలువురు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గౌతమ్‌ని సన్మానిస్తున్న రమేష్

నందిగాం పాత బ్యాంకువీధిలో అన్న సమారాధన


నందిగాం : నందిగాం పాతబ్యాంకు వీధిలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపం వద్ద ఆదివారం ఉత్సవ కమిటీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టింది. సుమారు 1500మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం మండపంలో గణనాథుడికి పురోహితుడు ఎం.రమేష్‌శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



అన్న సమారాధనలో భక్తులు

రోటరీనగర్‌లో ఘనంగా వినాయక ఉత్సవాలు

టెక్కలి: టెక్కలి రోటరీనగర్-3లో సాయిఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రాహ్మణతర్లాకు చెందిన అప్పారావు నిర్వహణలో వినాయక మండపాన్ని అందంగా తీర్చిదిద్దారు. భారీ విద్యుత్ అలంకరణలతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో కలిపిన పదడుగుల వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రోటరీనగర్-3లో ఏర్పాటు చేసిన ఈ వినాయక విగ్రహాన్ని రాజు మేస్త్రి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వితరణగా అందజేశారు. ఇక్కడ భారీ విగ్రహాన్ని చూసేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

రోటరీనగర్-3లో పది అడుగుల వినాయక విగ్రహం...విద్యుద్దీపాలంకరణలు

ఎన్టీఆర్ కాలనీలో అన్నదానం నేడు

వినాయక ఉత్సవాల్లో భాగంగా పాలకేంద్రం ఎదురుగా తొలుసూరుపల్లి రోడ్డులో వాటర్‌ట్యాంక్ సమీపం ఎన్టీఆర్ కాలనీలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని వారు కోరారు.

బోరుభద్రలో ఘనంగా అన్నదానం

బోరుభద్ర (సంతబొమ్మాళి) : బోరుభద్ర కాళింగవీధిలో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు రెండువేల మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. వజ్జ ప్రభాకరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.



దస్త్రాల నవీకరణకు చురుగ్గా ఏర్పాట్లు

● త్వరలో పర్యటించనున్న కేంద్ర బృందం ●ఉపాధి పనుల పరిశీలన



దస్త్రాలు సిద్ధం చేస్తున్న ఉపాధి సిబ్బంది

నందిగాం : ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన దస్త్రాల నవీకరణలో అధికారులు తలమునకలై ఉన్నాయి. మండలంలో జరిగిన ఉపాధి పనుల తీరు పరిశీలనకు త్వరలో కేంద్ర బృందం రానున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అందుకు సంబంధించిన దస్త్రాలు సిద్ధం చేస్తున్నారు. 2014 నుంచి ఇప్పటివరకు ఉపాధి పనులకు సంబంధించిన నిధుల కేటాయింపులు, పనులు, మెటీరియల్ తదితర అంశాలను వారు తనిఖీ చేయనున్నారు. దీంతో స్థానిక సమావేశ మందిరం వేదికగా ఉపాధి హామీ మండల ప్రత్యేకాధికారి వసంత్‌కుమార్ నేతృత్వంలో ఎంపీడీవో పి.రాం బాబు, ఏపీవో బి.ధనుంజయరావు తదితరుల పర్య వేక్షణలో మండలంలోని 37 పంచాయతీలకు సంబం ధించిన దస్త్రాలను పరిశీలిస్తున్నారు. తనిఖీలకు వాటిని సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రక్రియ సోమవారం సాయంత్రానికి పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే 80శాతం మేర దస్త్రాలను క్షేత్రసహాయకుల వారీగా పరిశీలించడం జరిగిందని, మిగతా 20శాతం కూడా పరిశీలించి సిద్ధం చేస్తా మని వారంటున్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు సౌదామణి, హరనాథ్, మన్మథరావు, నట్రాజ్, ఫీల్డ్అసిస్టెంట్లు ఉన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్లకు తప్పని ఇబ్బందులు..

ఉపాధి పనులకు సంబంధించి అవసరమయ్యే దస్త్రాలను కంప్యూటర్ ద్వారా తీసేందుకు ఆపరేటర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉపాధి కార్యాలయంలోని ప్రింటర్లు పనిచేయకపోవడంతో ఆపరేటర్లు స్థానికంగా నెట్‌సెంటర్లకు, జిరాక్స్ సెంటర్లకు వెళ్లి సంబంధించిన దస్త్రాలను తీయాల్సిన పరిస్థితి నెలకొంది.

218 పశువులకు సంచ వ్యాక్సిన్లు

గోవిందపురం (సంతబొమ్మాళి): గోవిందపురంలో ఆదివారం నిర్వహిం చిన ఉచిత పశువైద్య శిబిరంలో 218 పశువులకు ఉచితంగా సంచ వ్యాక్సిన్లు వేశారు. ముందు జాగ్రత్త చర్యగా వ్యాక్సిన్లు వేస్తున్నట్లు పశువైద్యసిబ్బంది తెలిపారు. ప్రతి రైతు పశువులకు సంచ వ్యాక్సిన్ వేయించాలని వారు సూచించారు. ఇప్పటికే ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించామనీ.. అన్ని పంచాయతీల్లో పశువులకు వ్యాక్సిన్లు వేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోవిందపురం సర్పంచ్ రెడ్డి అప్పన్న ఉన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్య సిబ్బంది

విద్యార్థులకు భోజనం ప్లేట్ల సరఫరా

టెక్కలి టౌన్ : టెక్కలి కరువు ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకంలో భాగంగా ప్రభుత్వం భోజన ప్లేట్లు సరఫరా చేసింది. మండలంలోని 10 ఉన్నత పాఠశాలలు, ఏడు ప్రాథమికోన్నత పాఠశాలలు, 69 ప్రాథమిక పాఠశాలలకు చెందిన 5,303మంది విద్యార్థులకు ప్లేట్లు సరఫరా చేసినట్లు మండల విద్యాశాఖాధికారి బసవల అప్పలస్వామి తెలిపారు. గతేడాది విద్యార్థుల హాజరు ప్రకారం ప్లేట్లు సరఫరా చేయగా, ఈ ఏడాది నూతనంగా చేరిన 396మంది విద్యార్థులకు రెండో విడత పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

రోడ్డు పనులకు భూమిపూజ

టెక్కలి టౌన్: టెక్కలి మేజర్‌పంచాయతీ పరిధి వంశధార కాలనీ రోడ్డుకు ఆదివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు సర్పంచ్ కృష్ణవేణి బెహరా పూజా కార్యక్రమాలు చేపట్టారు. రూ.16లక్షల వ్యయంతో ఉపాధి హామీ పథకం, పంచాయతీ నిధుల నుంచి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీలోని ప్రతీ ప్రాంతానికి రోడ్డు సదుపాయం కల్పించనున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి, ఎంపీటీసీ సభ్యుడు దుక్క కుమారిరెడ్డి, నాయకులు కాళీ బెహరా, దుక్క రమేష్‌రెడ్డి, దల్లి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నంబూరు' కుటుంబానికి నేతల పరామర్శ



షన్ముఖరావును పరామర్శిస్తున్న వైసీపీ నాయకులు

బన్నువాడ (టెక్కలిటౌన్) : సీపీఎం నాయకులు నంబూరు షన్ముఖరావు తల్లి వరలక్ష్మి మృతిచెందిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని వైసీపీ నా యకులు ఆదివారం పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో వైసీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ తిలక్, తమ్మన్నగారి కిరణ్, బెండి గౌరీపతి, తిర్లంగి జానకిరామయ్య, సత్తారు సత్యం తదితరులు ఉన్నారు.

సండెమ్మగెడ్డ ఉధృతితో రాకపోకలకు ఇబ్బంది

బెజ్జిపల్లి(నందిగాం) : నందిగాం నుంచి బెజ్జిపల్లి వెళ్లే మార్గంలో సండెమ్మగెడ్డ ఉధృతితో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. శనివారం సాయంత్రం నుంచి గెడ్డలో నీటిమట్టం పెరగడంతో బెజ్జిపల్లి, నందిగాం వాసులు అవస్థలు పడ్డారు. పోతులూరు మీదుగా పెద్దతామరాపల్లి, నందిగాం చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అధ్వానంగా నేరడి రహదారి

కొత్తూరు: నేరడి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. దీంతో ప్రజలు రాకపోకలకు కష్టతరంగా మారింది. మారుమూల ఉండే నేరడి వద్ద కాలువపై నుంచి వెళ్లేందుకు వంతెన నిర్మాణం చేపట్టినప్పటికి గట్టు కంటే ఐదు మీటర్లు లోతులో వంతెన నిర్మాణం చేపట్టడంతో ప్రధాన కాలువకు తీసిన మట్టి వంతెనపై చేరి రహదారి బురదమయంగా మారింది. అంతేకాకుండా వర్షపు నీరు వంతెనపై నుంచి ప్రవహిస్తుండటంతో ద్విచ్రవకాహనదారులు, పాదచారులు అవస్థలకు గురవుతున్నారు. రాకపోకలకు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించిన వంతెనపై పేరుకుపోయిన బురదను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'రాయితీల కోతకే ఆధార్ లింకేజీ'

నందిగాం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీల కోతకే ఆధార్ లింకేజీ అమలు చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.నారాయణరావు ఆరోపించారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు చేపడుతున్న ప్రచారంలో భాగంగా ఆదివారం నందిగాంలో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడేళ్ల ప్రభుత్వాల పాలనలో హామీలు నెరవేరకపోగా కనీస సదు పాయాల కల్పనను గాలికొదిలేశారని విమర్శించారు. దీంతో రైతులు, కార్మికులు, నిరుద్యోగులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగకపోగా... జాబ్‌లు కల్పించలేని పరిస్థితి ఉందన్నారు. ఉపాధి హామీ పథకం వేతన దారులకు బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పోలాకి ప్రసాదరావు, పి.సాంబమూర్తి, ఎం.దాలయ్య తదితరులున్నారు.



మాట్లాడుతున్న నారాయణరావు

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: వివేకం
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: వివేకం

'టెక్కలిలో మహిళా కళాశాల ఏదీ..?'



మాట్లాడుతున్న వైసీపీ నాయకుడు కిరణ్

టెక్కలి టౌన్ : డివిజన్ కేంద్రమైన టెక్కలిలో మహిళా జూనియర్ కళాశాల ప్రజల చిరకాల వాంఛ. అయితే.. ఇక్కడి ప్రజల ఆకాంక్షను తీర్చే నా యకులేరీ అని వైసీపీ నాయకుడు తమ్మన్నగారి కిరణ్ ప్రశ్నించారు. ఈమేరకు ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మిడిల్ ఆఫ్ ది ఇయర్‌లో నందిగాంకు జూనియర్ కళాశాల మంజూరైందని ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది కలగా మిగులుతుందేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు. టెక్కలిలో నిర్వహించాల్సిన పాలిటెక్నికల్ కళాశాల నందిగాం మండలం తురకలకోటలో పెట్టడం ఎవరి స్వలాభం కోసమని నిలదీశారు. టెక్కలిలో లేదా శ్రీకాకుళంలో నిర్వహిస్తే విద్యార్థులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఇళ్లులేక పేద ప్రజలు గుడిసెల్లో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారనీ.. హుద్‌హుద్ ఇళ్లు పూర్తయితే ఆశ నెరవేరుతుందని అంతా ఆశిస్తున్నారన్నారు. అయితే.. అవి పునాదుల స్థాయిలోనే ఉండటం పేదలపై ప్రభుత్వానికి గల చిత్తశుద్ధి వెల్లడవుతోందన్నారు.

ఆయనతో పాటు తిర్లంగి జానకిరామయ్య, బగాది హరి, దివ్వల కామన్న, బడే ఢిల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మురుగునీటితో కాలనీవాసుల ఇక్కట్లు

కొత్తూరు: కర్లెమ్మ పంచాయతీ అఫీషియల్ కాలనీలో మురుగునీరు నిల్వ ఉంటోంది. దీంతో స్థానికులు ఇక్కట్లకు గురవుతున్నారు. మురుగునీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీలు లేకపోవడం కారణంగానే నీరు రహదారులపై నిల్వ ఉండిపోతోందని స్థానికులు అంటున్నారు. దుర్గంధం భరించలేకపోతున్నామన్నారు. దోమలు విజృంభిస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీల ఏర్పాటు చేయాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన

టెక్కలి టౌన్ : టెక్కలి చేరివీధిలో వినాయక ఉత్సవాలు సందర్భంగా ఆదివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. కోళ్ల లవకుమార్, ఇతర సభ్యుల నేతృత్వంలో వినాయక మండపం ఆవరణలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సుమారు 40మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభ చాటారు. పోటీల్లో మామిడి మీనాకుమారి ప్రథమ, ముంజేటి నీలమ్మ ద్వితీ య బహుమతులు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా శంకర్ జెన్నా, బొంతల రాము, సుభాష్ ప్రధానో, కోళ్ల శాంతారావు వ్యవహరించారు.



ముగ్గుల పోటీలో మహిళలు